27-04Pg1exHMNWJQEBPR:Layout 1 4/27/23 12:28 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

సుముద్ర గర్భంలో 900 అడుగుల లోతున భారీ బిలం 13లో

పాడేరు ఘాట్‌లో దుర్ఘటన.. ముగ్గురు మృతి

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 86, పేజీలు : 10+6 వెల : 6.50

## ఇంటర్ ఫలితాల్లో బాలికల హవా



### కృష్ణాజిల్లాలో అత్యధిక ఉత్తీర్ణత
### విజయనగరంలో అతితక్కువ
### ఫలితాలు విడుదల చేసిన మంత్రి బొత్స

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలు బుధవారం సాయంత్రం విడుదలయ్యాయి.విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఈ ఫలితాలను విడుదల చేసారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 61శాతం ఉత్తీర్ణత,రెండవ సంవత్సరంలో 72శాతం ఉత్తీర్ణత లభించింది. గతనెలలో ఇంటర్ పరీక్షలు జరిగాయి. కేవలం 22 రోజుల్లోనే ఇంటర్మీడియెట్ బోర్డు ఈ ఫలితాలను విడుదల చేయడం గమనార్హం.మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 4.33లక్షల మంది హాజరయ్యారు.ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 3.79మంది హాజరయ్యారు.వృత్తి విద్యా కోర్సులకు 83,749 మంది హాజరయ్యారు.ఈ ఏడాది పరీక్షా సమయానికి నిమిషం ఆలస్యమైన అనుమతించని పరిస్థితులున్నాయి,ఇంటర్ మొదటి సంవత్సరంలో 2.66 లక్షల మంది, సెకండ్ ఇయర్‌లో 2.72లక్షల మంది ఉత్తీర్ణత సాధించారు. లభించిన సమాచారాన్ని అనుసరించి ఫలితాల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ ఫలితాల్లో విద్యార్థినిలే అత్యధికంగా ఉత్తీర్ణత ≫2

# పిల్లలందరూ లీడర్లు కావాలి

### ప్రతి విద్యార్థి సత్యనాదెళ్ల అవ్వాలి
### మంచి జరిగితే మీరే నా వెంట రండి
### నార్పల సభలో సిఎం జగన్
### వసతి దీవెన కింద బటన్ నొక్కి నిధులు మంజూరు చేసిన సిఎం



బుధవారం నార్పలలో జరిగిన విద్యార్థి వసతి దీవెన కార్యక్రమంలో నిధులు విడుదలచేస్తున్న సిఎం జగన్

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో :** నా ధైర్యంమీరే.. నా ఆత్మ విశ్వాసంమీరే..నా నమ్మకం మీరే.. మీ అందరి తోడు జగనన్నే కావాలి, మీ ఇంట్లో జగనన్న వల్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలో మేలు జరిగిందో లేదా చూడండి. మంచి జరిగిందని నమ్మితే.. మీరే సైనికులుగా నా వెంట రండి. మీ జగనన్న ఎవరినీ నమ్ముకోలేదు. ఆ దేవుడిని నమ్ము కున్నాడు. ప్రజలైన మిమ్మల్ని నమ్ముకున్నాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అబద్దాలను, మోసాలను నమ్మకండి రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారని మోసపూరిత మాటలతో మీ ముందుకు వస్తాడని ఆయన ప్రజలకు హెచ్చరించారు.

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో విద్యార్థి వసతి దీవెన కార్యక్రమం కింద రాష్ట్రంలోని విద్యార్థులకు బటన్ నొక్కి నిధులు మంజూరు చేసే కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడారు. శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర మంత్రులు బొత్స సత్య నారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ≫2

# పేలిన పాతర

### ● చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం ● 10 మంది జవాన్లు, డ్రైవర్ హతం
### ● దురదృష్టకర చర్య: సిఎం భూపేష్ బఘేల్ ● కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరా



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**భద్రాచలం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు మరోసారి పంజా విసిరారు. అదును చూసి భద్రత బలగాలపై దాడులకు దిగిన మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. దంతేవాడు జిల్లాలోని అరస్‌పూర్ ప్రాంతంలో బుధవారం జవాన్లు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఐఈడీ మందు పాతర పెట్టి పేల్చేశారు. ఈఘటనలో 11మంది జవాన్లు అక్కడిక్కడే మృతి చెందారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. మరణించిన జవాన్లను డిఫెన్స్ రీసెర్చ్ టీంకుచెందిన వారుగా గుర్తించినట్లు ఆర్మీ అధికారులు,బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.మృతులలో 10 మంది డీఆర్జీ జవాన్లు, 1 డ్రైవర్ ఉన్నట్లు అధికారికంగా వెల్లడించారు. వీరిలో హెడ్ కానిస్టేబుల్‌లు జోగా సోధి, మున్నా రామ్‌కడ్తి, సంతోష్‌తమో, కానిస్టేబుల్‌లు దుల్గో మాండవి, లక్ష్మ మార్కం, జోగా కవాసి, హరిరామ్ మాండవి, రాజురామ్ కర్తమ్, జైరా పొడియం, డ్రైవర్ ధనిరామ్ యాదవ్‌లుగా గుర్తించినట్లు వివరించారు. కాగా మృతదేహాలను, క్షతగాత్రులను రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే ≫2

## యర్రగొండపాలెం ఘటనపై గవర్నర్‌కు టిడిపి ఫిర్యాదు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ అరాచకాలు హద్దులు దాటుతున్నాయని టిడిపి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ఫిర్యాదు చేసారు. ప్రకాశం జిల్లా యర్రగొండ పాలెంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణించిన టిడిపి నేతలు స్వయంగా విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ఫిర్యాదు పత్రాన్ని అందజేసారు. అనంతరం ఆ పార్టీ నాయకులు వర్లరామయ్య, బొండా ఉమా, పీతల సుజాత రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్ ఉద్దేశపూర్వకంగా పోలీసుల సహకారంతో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. యర్రగొండవాని పాలెంలో మంత్రి సురేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు కాన్వాయ్‌పై దాడులు నిర్వహించారన్నారు. ఇదే అంశాన్ని గవర్నర్‌కు వివరించామన్నారు.ఆయన సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి తమ పార్టీ కార్యకర్తలపైన, ప్రశ్నించిన వారిపైన జరుగుతున్న దుర్మార్గపు దాడుల గురించి వివరించామన్నారు. గవర్నర్ తమ మాటలు సానుకూలరీతిలో విన్నారన్నారు. యర్రగొండపాలెం ఘటనను తీవ్రంగా తీసుకుంటున్నామన్నారు.





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.

27-04Pg2exHMNWJQE:Layout 1 4/27/23 12:24 AM Page 1





బుధవారం బాదల్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# బాదల్‌కు ప్రధాని మోడీ నివాళి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పంజాబ్ సిక్కు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్ భౌతిక కాయాన్ని ప్రధాని మోడీ బుధవారం సందర్శించి నివాళులర్పించారు. మొహాలిలోని ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన మహానేతకు ఆయన ఘననివాళి అర్పించారు. బాదల్‌మృతికి సంతాప సూచకంగా పంజాబ్‌ప్రభుత్వం బుధవారం సెలవు ప్రకటించింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు రాష్ట్రంలో ఒక్కరోజు బాదల్‌కు గౌరవ సూచకంగా మూసివేసారు. చండీఘర్‌పోలీసులు కూడా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు పలు మార్గదర్శకాలు జారీచేసారు. అకాలిధల్‌పార్టీ కేంద్ర కార్యాలయం సెక్టార్ 28 నుంచి ఈ ట్రాఫిక్ సూచనలు అమలుకువస్తాయి. బాదల్ భౌతిక కాయాన్ని కేంద్ర పార్టీకార్యాలయానికి సందర్శకుల వీక్షణార్థం తీసుకువస్తున్నారు. గురువారం ఆయన స్వగ్రామం ముక్త్‌సర్ జిల్లాలోని బాల్‌గ్రామంలో అంత్యక్రియలునిర్వహిస్తారు. బాదల్ పంజాబ్‌కు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసారు. 1970ల్లో కేంద్ర మంత్రిగాకూడా పనిచేసారు. పార్టీరహితంగా ఆయన మృతికి వివిధ ప్రముఖులు,నాయకులు సంతాపాలుప్రకటించారు. ప్రధానిమోడీతోపాటు పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్‌మాన్ ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. రాష్ట్రంలో దిగ్గజ నేతగా వెలుగొందన ప్రముఖ నేత తమకు లేకుండా పోయారని పంజాబ్‌సిఎం నివాళి అర్పించారు.

# మే 1 నుంచి వేసవి సెలవులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు వేసవి శెలవులను ప్రకటించింది. మే1వ తేదినుంచి జూన్11వ తేది వరకు ఈ సెలవులు కొనసాగుతాయి.ఆ మేరకు ప్రభుత్వం పాఠవాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.తిరిగి పాఠశాలలు జూన్ 12వ తేది సోమవారం నుంచి ప్రారంభమవుతాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ పేరిట విడుదల చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించింది.రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. ఉత్తర్వులకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ హెచ్చరించింది. ప్రస్తుత విద్యాశాఖకు సంబంధించిన తుది పరీక్షలు ఈ నెల 29న ముగుస్తాయి.వేసవి శెలువులు అనంతరం పాఠశాలలు ప్రారంభమైన వెంటనే నూతన విద్యాసంవత్సరానికి సంబంధించి జగనన్న విద్యాకానుకను అందించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది.ఇప్పటికే పాఠశాల విద్యార్థులకు అందించే స్కూల్‌బ్యాగులు,షూలు,ఏకరీతి దుస్తులు,స్టేషనరీ తదితరంశాలపై సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది.వేసవిలో విద్యార్థులు బయటకు రాకుండా వారిలో సృజనాత్మకతను పెంచే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# పిల్లలందరూ లీడర్లు కావాలి

>>మేరుగ నాగార్జున, రాష్ట్ర విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర నాయకులు పాల్గొన్న సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీరుపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పంచతంత్రంలో పులి, బంగారు కడియం కథ చెప్పి, ఆ కథలో ముసలి పులి తరహాలోనే చంద్రబాబుతీరు ఉందని ఆయన వివరించారు. క్రమం తప్పకుండా నరమాంసం తినే పులి ముసలిది అయిపోయింది. వేటాడే శక్తి, పరిగెత్తే ఓపిక పులికి పోయింది. ఉన్నచోటనే కూర్చుని నాలుగు నక్కలను పులి తోడేసుకుంది. మనుషులను ఎలా తినాలని ప్లాన్ చేసింది. బంగారు కడియం ఆశ చూపి మడుగులోకి మనుషులను దింపి చంపితినేది. దీంతో ఆ పులిని నమ్మేవారు కాదు. అయినా సరే ఆగక నేను సీనియర్ మోస్టు పులిని ఈ అడవిలో 40 ఏళ్ల ఇండస్ట్రీ అనే మాటలు చెప్పేది. నేను గతంలో నరమాంసం తినేవాన్ని ఇప్పుడు మంచోన్ని అయిపోయాను, ఇప్పుడు తినదలచుకోలేదని చెప్పేది. ఆ విధంగా ఆ పులి నమ్మించి కాస్తో కూస్తో నమ్మేవాళ్లు బంగారు కడియాల కోసం మడుగులోకి దిగితే.. మళ్లీ పులి చంపుకుని తినేది ఈకథ ద్వారా ఆ ముసలిపులి ఎవరంటే.. టిడిపి నేత చంద్రబాబుఅని కథ చెప్పి సీఎం జగన్‌మోహన్ రెడ్డి వివరించారు. అపద్దాలు ఆడే వారిని వంచకులను వెన్నుపోటు పొడిచే వారిని మాయమాటలు చెప్పే వారిని ఎలాంటి పరిస్థితుల్లో నమ్మవద్దని, ఆ ముసలాయన ఎవరో కాదు నారా చంద్రబాబునాయుడు అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సబికులకు వివరించారు. జాబు రావాలంటే బాబు రావాలని, చంద్రబాబు మళ్లీ చెబుతున్నాడు. ఆ మనిషికి ఇంకా బుద్దే రాదని గతాన్ని గుర్తుకు తెచ్చుకోమని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బ్యాంకుల్లో ఉన్న బంగారు తిరిగి రావాలంటే.. బాబురావాలి, పిల్లలకు ఉద్యోగాలురావాలంటే బాబురావాలని టిడిపి అధికారంలోకి రాక ముందు ప్రకటనలు ఇచ్చారని టిడిపి అధికారంలోకి వచ్చాక ఏమి చేయలేదన్నారు. నెలనెలా నిరుద్యోగ భృతి ఇస్తానని చంద్రబాబు నిరుద్యోగులను మోసం చేశారు. ఎన్నికలకు ముందు పింఛన్లు ఇస్తానని, పొదుపు సంఘాలకు ఏదో చేస్తానని హామీలు ఇచ్చి చేతులు ఎత్తేశారన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత పొదుపు సంఘాలకు 14,200 కోట్లు మాఫీ చేయలేదని, సున్నా వడ్డీ పథకాన్ని కూడా రద్దు చేశాడని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గత చంద్రబాబునాయుడు పాలనపై విరుచుకు పడ్డారు. ఇదే పెద్ద మనిషి మళ్లీ టేపరికార్డు ఆన్ చేశారని, అవే డైలాగులు చెబుతున్నాడని ఆయన మాయ మాటలు, మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

**మన పిల్లలంతా సత్యనాదెండ్లలా తయారు కావాలి :**

మన పిల్లలు అత్యుత్తమంగా తీర్చి దిద్దేలా వైఎస్సార్సీ ప్రభుత్వం విద్యా సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ ప్రయ త్నాలు కేవలం ఉద్యోగాల కోసం కాదు, లీడర్లుగా వారిని తీర్చి దిద్దాలని తపన పడుతున్నానని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. మన పిల్లల్ని లీడర్లుగా చేసేందుకే జగనన్న ఆలోచిస్తున్నాడు. మన పిల్లలంతా మైక్రో సాఫ్ట్ సత్యనాదెండ్లలా తయారు కావాలి. ఒక్క సత్యనాదెండ్ల నాదెండ్ల కాదు, ప్రతి ఒక్కరూ సత్యనాదేండ్ల కావాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల హర్ష ధ్వనుల మధ్య వెల్లడించారు. స్కూళ్లల్లో ఐఎఫ్‌పి ప్యానల్స్ పెడుతున్నాం, డిజిటల్ క్లాసురూముల ద్వారా పాఠాలు చెప్పబోతున్నాం, రాబోయే రోజుల్లో ప్రభుత్వ స్కూళ్లతో ప్రైవేట్ స్కూల్స్ పోటీ పడాల్సి వస్తుందని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయ పడ్డారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు కూడా ఇస్తున్నాం. వచ్చే జూన్ నెల నుంచి నాడు-నేడు మొదటి దఫా పూర్తి చేసుకున్న 15,750 స్కూళ్లలో 6వ తరగతి ఆపై చదువులకు సంబంధించి దాదాపు 30,230 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ లాక్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నాం. డిజిటల్ బోధన వైపు ప్రభుత్వ స్కూళ్లు అన్ని అడుగులు వేస్తున్నాయి. ప్రభుత్వ స్కూళ్లల్లో మొదటి సారి సబ్జెక్టు టీచర్స్‌ను తీసుకొచ్చిన ఘనత ఈ నాలుగేళ్ల పాలనలో కనిపిస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో రోజుకో మేనూతో గోరు ముద్ద కనిపిస్తోంది. ప్రభుత్వ బడులన్నీ నాడు-నేడుతో రూపురేఖలు మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ స్కూళ్లు కూడా పిల్లలకు ట్యాబులు ఇవ్వక తప్పదు. వారు కూడా 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆయనవెల్లడించారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులు కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన వివరించారు. ప్రపంచంలో లీడర్లుగా చేసేందుకే నేను కృషి చేస్తున్నా, మీ అందరికీ ఒక్కటే చెబుతున్నా నాలెడ్జ్ ఈజ్ ఏ పవర్ అంటారు. ఎడ్యుకేషన్ ఈజ్ ఏ నాలెడ్జ్ అన్నది గుర్తు పెట్టుకోవాలి, మీరు ఎదగాలి. మీ జగనన్న మీ గురించి ఆలోచన చేస్తోంది ప్రపంచంలో బ్రతకడానికి మాత్రమే కాదు ప్రపంచంలో మిమ్మల్ని లీడర్లుగా చేసేందుకు మీఅన్న ఆలోచన చేస్తున్నాడని ప్రతి విద్యార్థి తనకు తాను నిరూపించుకోవా లన్న నిశ్చయం ఉండాలన్నారు. మంచి డిగ్రీలు కూడా మీ చేతిలోకి అందుబాటులోకి వస్తే.. ఆ తర్వాత ప్రపంచం మీ చుట్టూ తిరుగుతుందని ఆ విషయాలు గుర్తించుకుని బాగా చదవాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈసభలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కాపు రామ చంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, శివరామిరెడ్డి, పోతుల సునీత, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




బుధవారం నార్పలలో సిఎం జగన్‌కు ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

# సిఎం హెలీ కాప్టర్‌కు సాంకేతిక లోపం

## రోడ్డు మార్గాన నార్పల నుంచి పుట్టపర్తికి వెళ్లిన సిఎం జగన్

**అనంతపురం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనలో హెలీక్యాప్టర్‌కు సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో నార్పల నుంచి పుట్టపర్తికి రోడ్డు మార్గాన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు మార్గాన వెళ్లిన సమయంలో ధర్మవరం మండలం పోతుల నాగేపల్లి వద్ద రైతులు తమకు నష్ట పరిహారం ఇవ్వాలని సిఎం కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదల ఇళ్ల స్థలాల కోసం 210 ఎకరాలు ఇచ్చామని, దానికి పరిహారం ఇవ్వలేదని రైతులు నిరసన వ్యక్తం చేశారు. సిఎం కాన్వాయ్‌ను రైతులు అడ్డుకునే ప్రయత్నం చేయగా సిఎం జగన్ భద్రతా సిబ్బంది వారిని పక్కకు లాగి పడేశారు. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అనంతపురం జిల్లాపర్యటనకు వచ్చారు. శింగనమల నియోజకవర్గం నార్పలలో జగనన్న వసతి దీవెన కార్యక్రమం కింద విద్యార్థులకు బటన్ నొక్కి నిధులు మంజూరు చేశారు. బహిరంగ సభ ముగిసిన తర్వాత బుధవారం నార్పలలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్‌కు మధ్యాహ్నం 1:10కి చేరుకున్నారు. అక్కడ హెలీప్యాడ్ వద్ద 1:10 నుంచి 3:20 వరకు దాదాపు రెండు గంటల 10 నిమిషాలు సమయం వెచ్చించి వైఎస్సార్సీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడివిడిగా మాట్లాడి యోగ క్షేమాలను తెలుసుకోవడం విశేషం. ఆ తర్వాత నార్పల హెలీప్యాడ్ నుంచి హెలీ కాప్టర్‌లో పుట్టపర్తికి వెళ్లాలనుకుంటే హెలీ క్యాప్టర్‌కు సాంకేతిక సమస్య వచ్చింది. దీంతో బుధవారం మధ్యాహ్నం 3:20 గంటలకు నార్పల హెలీ ప్యాడ్ నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి రోడ్డు మార్గాన బయల్దేరి వెళ్లారు.

# కొలిక్కిరాని ఎపి భవన విభజన సమస్య

## వారం తరువాత మరో సారి తెలుగురాష్ట్రాల అధికారుల సమావేశం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన సమస్య ఒక కొలిక్కి రాలేదు.బుధవారం ఎపి భవన్ విభజనపై కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ సంజీవ్‌కుమార్ జిందాల్ అధ్యక్షతన జరిగిన తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమావేశం ఎటువంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది.మరో వారం తరువాత తిరిగి సమావేశం కావాలని నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం తరపున ఉన్నతాధికారులు ఆదిత్య నాథ్‌దాస్, ప్రేమచంద్రారెడ్డి, రావత్, హిమాన్షు కౌశిక్, తెలంగాణా ప్రభుత్వం తరపున రామకృష్ణా రావు, గౌరవ్ ఉప్పల్ ఈ సమావేశానికి హాజరయ్యారు. తొమ్మిదేళ్లుగా ఒకే ప్రాంగణంలో ఏపీ, తెలంగాణా భవనాలు కొనసాగుతున్నాయి. తాత్కాలికంగా 58:42 నిష్పత్తి పద్ధతిలో గదుల విభజన, నిర్వహణ జరుగుతుంది. ఎపి విభజన తరువాత, విభజన చట్టం అమలుపై కేంద్ర హోంశాఖ ప్రత్యేక దృష్టిని పెట్టింది.దేశరాజధానిలోని ఏపీ భవన్ విభజనపై తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారులతో కేంద్రం సమావేశాలను నిర్వహిస్తూ వస్తుంది.ఈ అంశంపై ఇప్పటి వరకు ఏ సమావేశంలోను ఇరు రాష్ట్రాలు ఒక అభిప్రాయానికి రాలేదు.ఈ క్రమంలో నేటి సమావేశంలో పలు కొత్త ప్రతిపాదనలు తెర పైకి వచ్చినట్లు సమాచారం.ఢిల్లీలోని సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఏపీ భవన్ స్థలాన్ని జనభా నిష్పతిన పంచాల్సి ఉంటుంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 734896
2nd Prize Rs.7000/- 05281
3rd Prize Rs.3500/-
00796 24143 31860 36373 39504
57136 64163 81032 92761 98927
4th Prize Rs.200/-
1935 1945 3912 4062 4340 4854 5607
5628 5813 7858
5th Prize Rs.100/-
0417 1980 3245 3779 4064 4694 5512
7033 8289 9044
6th Prize Rs.50/-
0080 1508 3022 3802 5744 7672 8972
0142 1517 3160 3980 5909 7886 9154
0292 1654 3279 4413 5915 7920 9351
0476 1801 3284 4445 6053 7926 9369
0538 1897 3348 4465 6182 7949 9580
0717 1974 3364 4787 6206 8023 9728
0719 2195 3408 5148 6245 8094 9791
0810 2201 3433 5202 6280 8142 9799
0838 2465 3463 5245 6536 8436 9809
0864 2629 3673 5262 6801 8478 9918
0890 2656 3685 5484 6983 8628
0944 2730 3716 5505 7001 8640
1021 2907 3725 5613 7011 8852
1245 2952 3781 5668 7068 8884
1289 2967 3796 5736 7141 8934

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 229753
2nd Prize Rs.7000/- 81905
3rd Prize Rs.3500/-
08084 28344 32940 37095 43585
49393 52161 83712 83911 87464
4th Prize Rs.200/-
0141 0749 0934 2188 2250 3580 4614
6367 7234 8438
5th Prize Rs.100/-
0611 0922 2319 4513 5377 5422 6109
6916 7074 9251
6th Prize Rs.50/-
0102 1978 3844 5269 6948 8369 9338
0225 2022 3857 5303 6968 8398 9345
0374 2136 3975 5341 6990 8475 9361
0559 2148 4015 5369 7109 8544 9394
0743 2175 4030 5512 7119 8545 9722
0938 2318 4289 5579 7378 8724 9724
1005 2418 4344 5584 7446 8826 9743
1035 2539 4499 5909 7505 8831 9889
1291 2706 4508 6235 7535 8862 9944
1353 2900 4610 6249 7691 8864 9979
1357 3032 4689 6415 7720 8939
1526 3104 4795 6420 7831 9024
1683 3110 4907 6532 8181 9186
1906 3134 5160 6810 8293 9213
1950 3464 5206 6938 8296 9249

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 513864
2nd Prize Rs.7000/- 92600
3rd Prize Rs.3500/-
03577 08277 28559 48015 49657
54012 55561 57109 62595 78907
4th Prize Rs.200/-
0708 1916 2320 2778 4219 6876 7065
7245 7448 7955
5th Prize Rs.100/-
0043 0729 0921 1375 3597 4807 6439
6550 8475 8691
6th Prize Rs.50/-
0291 2133 3321 4851 6011 7120 8717
0417 2237 3366 4862 6153 7195 8892
0435 2268 3453 4967 6178 7196 8979
0489 2461 3538 5015 6302 7215 9237
0569 2491 3743 5055 6313 7365 9274
0584 2592 3813 5060 6453 7486 9630
0839 2647 3965 5177 6511 7659 9699
0906 2671 4023 5191 6542 7730 9711
1051 2686 4040 5291 6588 7748 9781
1078 2771 4178 5294 6926 7792 9852
1091 2846 4191 5335 6952 7984
1172 2929 4349 5400 7007 8163
1380 3043 4400 5437 7022 8438
1715 3095 4401 5584 7079 8521
1883 3143 4809 5672 7082 8658

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 342414
2nd Prize Rs.7000/- 95518
3rd Prize Rs.3500/-
29002 41488 46111 48451 59037
60661 82202 87248 87655 92854
4th Prize Rs.200/-
0322 0540 2032 2197 2684 3381 4547
5822 7905 8415
5th Prize Rs.100/-
0234 0244 0333 0656 1258 2733 3037
4687 5567 7568
6th Prize Rs.50/-
0003 1554 2579 3863 5404 7594 9275
0183 1611 2658 3923 5572 7671 9355
0260 1684 2890 4001 6010 7891 9433
0290 1819 2929 4105 6340 7917 9488
0317 1884 3114 4246 6386 7988 9552
0342 1947 3157 4291 6388 8091 9575
0475 1983 3230 4341 6401 8195 9712
0553 1998 3327 4415 6498 8444 9750
0722 2189 3388 4529 6534 8472 9790
0787 2219 3425 4675 6603 8536 9854
1087 2257 3550 4783 6726 8566
1162 2267 3637 5147 7280 8838
1497 2322 3669 5155 7440 9041
1515 2328 3718 5198 7515 9042
1534 2389 3787 5397 7570 9141

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 654489
2nd Prize Rs.7000/- 52993
3rd Prize Rs.3500/-
00050 09381 15926 23788 30980
31193 46113 57256 68822 88720
4th Prize Rs.200/-
0826 1904 2131 2787 3022 5541 8371
9202 9310 9840
5th Prize Rs.100/-
0027 1896 2537 3266 4445 5163 6348
7365 8724 9388
6th Prize Rs.50/-
0127 1833 2828 4307 6425 7466 8760
0272 1836 2896 4528 6632 7469 8778
0401 1909 2958 4949 6676 7495 8974
0514 2086 3156 5030 6781 7516 9184
0516 2237 3187 5085 6830 7537 9242
0716 2328 3323 5218 6840 7550 9371
0762 2382 3326 5279 6898 7681 9389
1085 2436 3709 5286 6947 7722 9489
1142 2464 3765 5362 6998 7740 9572
1224 2524 3849 5581 7015 7879 9755
1277 2541 3868 5651 7019 7919
1287 2586 3940 5657 7143 7921
1477 2598 4031 5869 7215 8009
1609 2620 4080 6123 7336 8380
1798 2650 4299 6352 7338 8578

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 158247
2nd Prize Rs.7000/- 65171
3rd Prize Rs.3500/-
13034 14808 17147 34695 37915
63660 68712 69411 70417 94048
4th Prize Rs.200/-
0588 5296 5449 5588 6167 6648 6738
7820 8192 8893
5th Prize Rs.100/-
0624 1713 3367 4123 4717 7738 8199
8424 9178 9952
6th Prize Rs.50/-
0064 1440 2416 3276 5113 6382 8875
0250 1575 2490 3310 5150 6683 8920
0341 1582 2523 3373 5214 6973 9156
0403 1595 2575 3467 5243 7415 9282
0471 1615 2638 3676 5410 7502 9395
0545 1675 2775 3799 5492 7512 9652
0578 1778 2827 3800 5590 7694 9745
0609 2045 2921 4031 5954 8061 9886
0803 2064 2932 4298 6000 8105 9908
0904 2107 3003 4327 6107 8207 9933
1032 2143 3036 4476 6116 8230
1172 2244 3081 4561 6211 8252
1189 2386 3102 4594 6264 8502
1244 2387 3150 4655 6334 8671
1391 2408 3172 5072 6370 8771

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 194267
2nd Prize Rs.7000/- 55412
3rd Prize Rs.3500/-
09847 25770 35679 37418 38792
49015 54127 68535 84158 88334
4th Prize Rs.200/-
0072 2991 3980 4486 4556 5558 6359
7544 7719 7924
5th Prize Rs.100/-
0605 1141 2031 3527 4132 4865 6498
7958 8356 8804
6th Prize Rs.50/-
0099 1498 3640 4480 5781 7058 8951
0282 1727 3713 4517 5865 7097 8998
0297 1739 3714 4594 6097 7143 9349
0459 1751 3717 4694 6106 7181 9451
0487 1813 3738 4832 6258 7182 9547
0798 1818 3876 4935 6350 7230 9563
0805 2077 3879 5074 6400 7338 9638
0845 2144 3940 5119 6408 7800 9737
0903 2220 3983 5163 6472 8074 9902
0936 2443 4090 5323 6544 8096 9910
1133 2712 4128 5500 6645 8323
1136 2726 4136 5564 6914 8413
1205 2940 4147 5640 6971 8439
1260 3147 4350 5645 7014 8463
1486 3263 4389 5732 7021 8656

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 583143
2nd Prize Rs.7000/- 28123
3rd Prize Rs.3500/-
00700 01557 04706 30042 41435
50218 54195 60816 85403 96508
4th Prize Rs.200/-
0273 0844 0945 1399 1950 5909 7915
8757 9327 9762
5th Prize Rs.100/-
0185 0312 0569 1100 4928 4965 6820
8340 9688 9995
6th Prize Rs.50/-
0025 1556 3650 5345 6448 7647 9164
0174 1576 3667 5415 6469 7797 9189
0231 1797 3702 5549 6686 7961 9190
0325 2043 3931 5589 6698 8041 9274
0775 2084 4112 5590 6907 8064 9319
0808 2359 4183 5771 7045 8085 9466
0862 2366 4413 5772 7052 8140 9511
0911 2377 4422 5866 7083 8554 9567
0923 2462 4676 6011 7112 8705 9701
1010 2747 4689 6118 7216 8743 9986
1200 2823 4806 6134 7227 8926
1261 3199 4889 6146 7293 8960
1274 3257 4978 6154 7294 9104
1288 3538 4988 6189 7457 9143
1475 3562 5045 6437 7474 9152

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 663435
2nd Prize Rs.7000/- 42302
3rd Prize Rs.3500/-
11565 15202 22445 44312 54880
69449 73003 85398 87980 91558
4th Prize Rs.200/-
2569 4659 5790 7506 7886 8072 8126
8433 8681 8688
5th Prize Rs.100/-
0052 0886 2636 2697 2941 3787 4366
6547 9063 9609
6th Prize Rs.50/-
0048 1049 2782 4346 6128 8160 9576
0054 1191 2996 4475 6221 8233 9591
0064 1256 3015 4626 6389 8254 9636
0165 1385 3391 4708 6456 8637 9701
0190 1507 3651 4791 6650 8698 9794
0235 2092 3652 4925 6799 8852 9804
0239 2141 3658 5112 6915 8903 9846
0360 2162 3676 5156 6978 8939 9894
0487 2201 3805 5561 7069 8973 9921
0502 2242 3894 5590 7088 9110 9980
0558 2312 4010 5662 7250 9253
0564 2443 4051 5863 7422 9267
0662 2544 4110 5939 7468 9364
0909 2549 4201 6010 7639 9392
0952 2567 4242 6104 7769 9454

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 742224
2nd Prize Rs.7000/- 53477
3rd Prize Rs.3500/-
15400 39856 48057 52368 66269
70376 79003 80138 86316 96987
4th Prize Rs.200/-
1286 1445 1651 3438 3922 6131 8167
8925 9074 9275
5th Prize Rs.100/-
0341 3781 3886 4314 4668 4760 5249
6087 9324 9664
6th Prize Rs.50/-
0003 1172 2714 4758 6126 7688 9186
0239 1179 2823 4994 6305 7751 9332
0255 1475 3075 5009 6319 7793 9355
0275 1681 3275 5067 6384 7802 9388
0350 1748 3312 5167 6736 8063 9434
0411 1785 3412 5244 6950 8106 9599
0462 1849 3482 5248 7110 8160 9700
0481 1871 3571 5313 7283 8355 9761
0492 1972 3699 5426 7295 8423 9872
0567 2047 3841 5502 7342 8432 9984
0695 2153 4048 5543 7563 8553
0889 2175 4211 5733 7580 8751
0907 2336 4409 5746 7597 8826
0948 2463 4448 5894 7645 8865
0984 2513 4551 5954 7650 9020

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 965621
2nd Prize Rs.7000/- 76634
3rd Prize Rs.3500/-
19600 21239 32411 32717 43536
54380 65114 76245 87802 98988
4th Prize Rs.200/-
0975 1886 2203 4721 5263 5310 5455
6921 7565 9759
5th Prize Rs.100/-
1388 2543 7268 8163 8403 8496 8597
8738 8959 9433
6th Prize Rs.50/-
0078 1032 2864 4179 5410 7110 9223
0173 1112 3109 4230 5461 7181 9262
0177 1211 3169 4263 5480 7407 9385
0227 1387 3172 4278 5622 7556 9490
0446 1492 3366 4281 5912 7844 9639
0450 1642 3403 4284 6026 8124 9668
0511 1729 3408 4337 6159 8375 9702
0568 1753 3547 4351 6294 8379 9729
0651 1968 3551 4432 6383 8545 9874
0732 2124 3566 4468 6430 8795 9955
0825 2412 3571 4697 6569 8823
0862 2578 3593 4795 6640 8843
0917 2600 3604 4938 6685 8856
0967 2682 3674 4986 6744 8984
1005 2713 4042 5324 6909 9175

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 831730
2nd Prize Rs.7000/- 42791
3rd Prize Rs.3500/-
18315 29108 29830 31337 31995
42624 53607 64932 86420 97343
4th Prize Rs.200/-
0651 1860 3100 4154 5180 7221 7529
8559 9133 9562
5th Prize Rs.100/-
3741 5066 5146 5215 6026 6350 7357
7780 7858 8598
6th Prize Rs.50/-
0227 1643 3320 4730 5720 6821 8980
0282 1816 3364 4771 5944 6921 8990
0354 2297 3386 4782 6047 6930 8991
0393 2368 3393 4804 6060 7329 9159
0406 2385 3477 4879 6080 7548 9235
0470 2478 3573 4919 6208 7809 9312
0540 2483 3783 5104 6249 7915 9420
0627 2500 3849 5204 6275 7945 9542
0742 2572 3867 5277 6446 8076 9643
0829 2649 3955 5494 6488 8205 9858
0841 2734 3970 5515 6523 8317
1042 2812 4109 5520 6540 8341
1051 2860 4201 5565 6550 8648
1225 2894 4614 5641 6588 8921
1571 3019 4627 5667 6674 8952

# పేలిన పాతర

>> అవకాశం ఉన్నట్లు ఉన్నతాధికారులు తెలియజేశారు. అరన్‌పూర్‌లో మావోయిస్టుల ఉనికి ఉందన్న పక్కా సమాచారంతో డీఆర్జీ బృందం నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టింది. సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో వందలాది మంది బలగాలు సంఘటన స్థలానికి చేరుకుని కూంబింగ్ చేపట్టారు. ఈ ఘటనపై ఐజి దంతేవాడ జిల్లాలోని అరన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్ట్ క్యాడర్ ఉన్నారని సమాచారం అందిందని చెప్పారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం దంతేవాడ నుంచి డిఆర్‌జీ ఫోర్స్ ఆపరేషన్ ముగించుకుని వెనుదిరిగి వస్తున్న సమయంలో మావోయిస్ట్‌లు ఐఇడిని పేల్చారని ఆయన వివరించారు. కాగా ఇటీవల కొంతకాలంగా పోలీసులకు మావోయిస్ట్‌లకు మధ్య దాదాపుగా యుద్ధవాతావరణం నెలకొంది. గత వారంలో మావోయిస్ట్‌లు ఒక లేఖ విడుదల చేస్తూ కామ్రేడ్స్‌ను హతమార్చిన పోలీసులపై ప్రతీకార చర్య త్వరలోనే ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. ఘటన జరిగిన వెంటనే చత్తీస్‌గడ్ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మావోయిస్ట్‌లు ఒక పథకం ప్రకారం పోలీసులను అక్కడికి రప్పించి మందుపాతర పేల్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గుర్తించారు. క్షతగాత్రులను వెంటనే రాయ్‌పూర్ ఆసుపత్రికి తరలించడంతో పాటు వారికి ప్రత్యేక చికిత్స సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. మరోపక్క అదనపు బలగాలను ఆ ప్రాంతంలో మోహరింపచేశారు. మావోలు అక్కడి పరిసరాల్లోనే సంచరిస్తూ ఉంటారని, వారిని పట్టుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇది చాలా దురదృష్టకర ఘటనగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదని అన్నారు. మావోల కదలికలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తామని ఆయనఅన్నారు. పోలీసులను హతమార్చిన మావోయిస్టులను వదిలిపెట్టేది లేదని, వారికి పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని ఆయన అన్నారు,

**ఘటనపై కేంద్ర హోం మంత్రి ఆరా ..**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన నక్సల్స్ ఘాతుకంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్ర ముఖ్యమంత్రితో చరవాణి ద్వారా సంప్రదించి సమాచారం తెలుసుకున్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ బలగాలకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని, నక్సలెట్‌ల ఏరివేతకు పూర్తి సహకారం అందిస్తామని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. కాగా ప్రధాని మోడీ ఈ ఘటనపై స్పందించారు. అమరవీరుల త్యాగం వృధాకాదని అన్నారు. పోలీసుల మృతి పట్ల ప్రధాని సంతాపం ప్రకటించారు,

# బాలికల హవా

>>సాధించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు 58శాతం, విద్యార్థినిలు 65శాతం ఉత్తీర్ణత సాధించారు.అదే ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు 68శాతం ఉత్తీర్ణత సాధిస్తే.విద్యార్థినీలు 75శాతం ఉత్తీర్ణత సాధించారు.వృతి విద్యాకోర్సుల ఫలితాలను కుడా విడుదల చేసారు.గతంలో ఎన్నడులేని విధంగా ప్రథమ,ద్వితీయ సంవత్సరాల ఇంటర్ ఫలితాలను ఇంటర్‌బోర్డు ఈ ఏడాది ఒక్కసారే విడుదల చేసింది. ఫలితాల్లో ఎప్పటి మాదిరిగానే కృష్ణా జిల్లా 83శాతం ఉత్తీర్ణత్తో మొదటి స్థానంలో నిలిచింది.విజయనగరం జిల్లా 57శాతం ఉత్తీర్ణత్తో ఆఖరి స్థానంలో నిలిచింది.78శాతం ఉత్తీర్ణతతో గుంటూరు జిల్లా ద్వితీయ స్థానం,77శాతం ఉత్తీర్ణతతో పశ్చిమగోదావరి జిల్లా తృతీయ స్దానంలో నిలిచింది.ఇక ఒకేషనల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 36,031 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 17,507 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.మొదటి సంవత్సరంలో మొత్తంగా 49శాతం ఉత్తీర్ణత లభించింది.ఒకేషనల్ ఇంటర్ రెండవ సంవత్సరానిగాను 31,293 మంది పరీక్షలకు హాజరయ్యారు. 19,430 మంది పాస్‌గా 62శాతం ఉత్తీర్ణత లభించింది.ఫలితాలను విడుదల చేసిన అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యాసంవత్సరానికి ఏ మాత్రం ఇబ్బందిలేకుండా ఇంటర్ ఫలితాలు వెల్లడించామన్నారు.గత ఏడాది మీద గణీయంగా ఉత్తీర్ణత పెరిగిందన్నారు.సప్లిమెంటరీ పరీక్షలను మే 24 తేది నుంచి జూన్ 1వ తేది వరకు నిర్వహిస్తామన్నారు.సప్లిమెంటరీ ప్రాక్టికల్స్ జూన్ 5వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.వెలువడిన ఫలితాలకు సంబంధించి రీ కౌంటిగ్, రీవేరిఫికేషన్ల కోసం దరఖాస్తు గడువు తేదిని మే 6వ తేదిలోఆ నిర్ణయించినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.షెడూ ్యల్ విడుదల కాకముందే ఎవ్వరు అడ్మిషన్లు తీసుకోవద్దని ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్‌బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిరావు అన్ని కళాశాల యాజమాన్యాలకు స్పష్టం చేసారు. జూన్ 1కి ముందు తరగతులు నిర్వహించవద్దన్నారు.నిబందనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు,ఎయిడెడ్,కేజీబీవీలు,హైస్కూల్ ప్లస్, ఏపీఆర్‌జెసీ, గురుకులాలు, మోడల్ స్కూళ్లు, రైల్వే, సాంఘిక సంక్షేమం,గిరిజన సంక్షేమం ఆశ్రమ కళాశాలలు, వృత్తి విద్యాజూనియర్ కళాశాలలకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమీషనర్ సురేష్‌కుమార్ ఎస్ఎస్ఏఎస్ బీడీ శ్రీనివాస్,ఎండీఎం డైరెక్టర్ నిధి మీనన్,పాఠ్యపుస్తకాల ముద్రణా సంస్థ డైరెక్టర్ రవీంద్రనాధ్‌రెడ్డి, బోర్డ్ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**27-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
సప్తమి మ.12-45; పునర్వసు ఉ.06-26
వర్జ్యం మ.03-17 ల 05-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విదేశీ వస్తువులు కొనుగోలు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు తీరుస్తారు. స్త్రీలకు సమస్యలు.

**సింహం:** ఉన్నతాధికారం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది.శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది. ఆర్థిక లాభం.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన. కుటుంబ గౌరవం వృద్ధి.

**మీనం:** చిరు వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### సులభ్ కార్మికులు నిరవధిక సమ్మెచేసినా....

# తిరుమలలో పారిశుద్ధ్యం భేష్!



## నాలుగు షిఫ్టుల్లో అదనపు సిబ్బంది 24 గంటలూ సేవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** న్యాయమైన డిమాండ్ల సాధనకోసం సులభ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె నాల్గవరోజుకు చేరుకున్నా కలియుగ వైకుంఠం తిరుమల పుణ్యక్షేత్రంలో పరిశుభ్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం పెద్దపీట వేస్తోంది. ఇందుకు అవసరమైన అదనపు కార్మికులను తిరుపతి నుంచి తిరుమలకు డిప్యూటేషన్‌పై తీసుకువచ్చారు. టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రి, టిటిడి వసతి సముదాయాల్లో ఆరోగ్యవిభాగంలో పారిశుద్ధ్యంవిధులు నిర్వహిస్తున్న సుమారు 500మంది కార్మికులు కొండపై చెత్త, వ్యర్థాలను తొలగించేందుకు ఉపక్రమించారు. నాలుగుషిఫ్టుల్లో 24గంటలూ కొండపై వెంకన్న ఆలయం పరిసరాల్లో, మాఢవీధులు, భక్తుల సంచారం ఉండే పద్మావతి అతిథిగృహాలు, సిఆర్ఒ, పిఎసిలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు తదితర ప్రాంతాల్లో ఈ అదనపు సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్నారు. తిరుమలలో ఆరోగ్య విభాగం, అన్నప్రసాదం భవనం, క్యాంటీన్‌లు, కౌంటర్లలో సులభ్ ప్రైవేట్ సంస్థ తరపున కాంట్రాక్టుకార్మికులుగా సుమారు 3వేలమంది వరకు మూడుదశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్నారు. మూడు షిఫ్టుల్లో ఈ సిబ్బంది దేవదేవుడు గోవిందుని ఆలయం పరిసరాలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, లడ్డూకాంప్లెక్స్, బహిరంగ ఉచిత మరుగుదొడ్ల నిర్వహణ, తిరుమలలోని టిటిడి అధికారుల కార్యాలయాలలో, పలుప్రాంతాల్లో చెత్త తరలింపు, ఘాట్‌రోడ్లపై చెత్తతొలగింపు తదితరచోట్ల అంకితభావంతోసేవలందిస్తున్నారు.

అయితే కాంట్రాక్టు సంస్థ కార్మికుల చాకిరీని దోచుకుంటోందని, కనీసం సదుపాయాలు వారాంతపు సెలవులు, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించలేదు. ఇటీవల పలుఏజెన్సీలక్రింద ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందిని శ్రీలక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్ క్రింద విలీనంచేశారు. వీరికి అన్ని సదుపాయాలు, దర్శనం, సబ్సిడీ విధానంలో లడ్డూకార్డు తదితర సౌకర్యాలు టిటిడి యాజమాన్యం కల్పించింది. ఇదే సదుపాయాలు కల్పించాలని సులభ్‌కార్మికులుఉన్నఫళంగా నాలుగు రోజులుగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగారు, సమ్మె విరమించాలని టిటిడి అధికారుల విజ్ఞప్తిని కార్మికులు ఖాతరుచేయలేదు. దీంతో టిటిడి తిరుమల పరిశుభ్రతకు మరింత ప్రాధాన్యతనిస్తూ డిప్యూటేషన్‌పై తిరుపతి నుంచి కార్మికులను తీసుకుంది.

**నాలుగుషిఫ్టుల్లో 24గంటలు సేవలు:** తిరుమలకొండ ప్రాధాన్యత, పవిత్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల రద్దీకి తగ్గట్లు పారిశుధ్యసేవలకు అదనపు కార్మికులను నాలుగుషిఫ్టుల్లో 24గంటలూ పనిచేసేలా చూస్తున్నారు. పుణ్యక్షేత్ర పరిశుభ్రతపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టి సారించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, అధికారులను పర్యవేక్షించేలా సూచనలు చేశారు. ఇదే సమయంలో ఓవైపు వేసవిసెలవులు, మరోవైపు రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ పర్యటన ఉండటంతో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. భక్తులకు ఎక్కడా చెత్తతో అసౌకర్యం కలగకుండా పారిశుధ్య చర్యలు చేపడుతున్నారు. కొండపై బహిరంగ మరుగుదొడ్లను శుభ్రం చేయడం, రోడ్లు శుభ్రం చేడం తదితర పనులు చేస్తున్నారు. నాలుగుయంత్రాలతో ఎప్పటికప్పుడు కొండపై రోడ్లను శుభ్రం చేస్తున్నారు. తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పనులు మెరుగుపడటంతో భక్తులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## కోదండరామునికి శోభాయమానంగా పుష్పయాగం

**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరాముని జన్మనక్షత్రం పునర్వసునక్షత్రాన బుధవారం సాయంత్రం శోభాయమానంగా పుష్పయాగం నిర్వహించారు. మొదటగా అర్చకులు 108సార్లు విష్ణు గాయత్రి మంత్రాన్ని పఠించి పుష్పాలకు అధిపతిఅయిన పుల్లుడు అనే దేవుడ్ని ప్రసన్నం చేసుకున్నారు. ఇలా చేయడం వల్ల ప్రకృతిమాత పులకించి ఎలాంటి వైపరీత్యాలు తలెత్తకుండా స్వామివారు కరుణిస్తారని నమ్మకం. కోదండరామస్వామి పుష్పయాగ మహోత్సవంలో భాగంగా ఉదయం 10గంటల నుంచి సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరినీళ్లతో స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుంచి ఊంజల్‌మండపంలో అర్చకుల వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగాజరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 11రకాల పూలు, ఆరు రకాల పత్రాలు, మొత్తం 3టన్నుల పుష్పాలతో స్వామిఅమ్మవార్లకు సువాసనల పుష్పాలతో యాగం నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి దాతలు పుష్పాలను విరాళంగా అందించారు. ఆద్యంతం శోభాయమానంగా పుష్పయాగంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ప్రధాన అర్చకులు, టిటిడి ఉద్యానవన విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఆలయ సూపరింటెండెంట్ రమేష్‌బాబు, భక్తులు పాల్గొన్నారు. ఈ యాగం నిర్వహణ వల్ల ఆలయంలో అధికారులు, అనధికారులు, భక్తులు, అర్చకుల వల్ల జరిగిన సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.

## డిఆర్ఎం కార్యాలయం మార్గంలో చలివేంద్రం ఏర్పాటు

**గుంటకల్లు రైల్వే, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి కాలంలో, రాయలసీమ జిల్లా నుంచి తమ తమ అవసరాల నిమిత్తం నిత్యం రైల్వే డివిజనల్ కేంద్రానికి నిత్యం రాకపోకలు సాగించే వినియోగదారుల దాహార్తిని తీర్చేందుకు, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లురైల్వే డివిజనల్ కేంద్రంలో భారత స్కౌట్స్, గైడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన ప్రత్యేక చలివేంద్రాన్ని డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక రైల్వే డిఆర్ఎం కార్యాలయానికి వెళ్లే మార్గంలో భోలు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వేసవి కాలమంతటా నిర్విరామంగా కొనసాగించాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, రైల్వేకు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, పుష్పరాజ్, మురళీధర్, స్కౌట్స్, గైడ్స్, ప్రతినిధులు ఎడ్వర్డ్, విజయకళ, రైల్వే ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి మల్లిఖార్జున, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

**విజయనగరం, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు మే3వ తేదీన సిఎంజగన్ వస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం యావత్తూ నిమగ్నమైంది. కేవలం వారం రోజులు మాత్రమే సమయం వుండటంతో పలువురు జిల్లా ఉన్నతాధికారులు భోగాపురం మండలంలో ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగే ఎ.రావివలస గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ బుధవారం శంకుస్థాపన జరిగే ప్రాంతంలో వాహనాల పార్కింగ్ కోసం ప్రదేశాలను ఇతర పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. వందలాది వాహనాల్లో ప్రజలు ఈ కార్యక్రమానికి తరలి రానున్న దృష్ట్యా అందుకు తగిన పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే నిమిత్తం పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో చేరుకోనున్న దృష్ట్యా హెలిపాడ్ నిర్మాణం చేసే ప్రాంతాన్ని మార్కింగ్ చేసి హెలిపాడ్ నిర్మాణ కార్యక్రమాలను రోడ్లు భవనాలశాఖ ఎస్.ఇ. విజయశ్రీ తదితరులు పరిశీలించారు. సిఎం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో ఏర్పాట్లు, సభాస్థలి వద్ద వేదిక ఏర్పాట్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన దొర తదితరులు పర్యవేక్షించారు.

## పాలసేకరణ ధర పెంచిన కృష్ణా మిల్క్ యూనియన్



సమావేశంలో ప్రసంగిస్తున్న యూనియన్ చైర్మన్ చలసాని

**విజయవాడ, ఏప్రిల్26, ప్రభాత వార్త ప్రతినిధి:** కృష్ణా మిల్క్‌యూనియన్ పాలసేకరణ ధరలను పెంచింది. బుధవారం జరిగిన యూనియన్ 30వ సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈసమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుపక్షపాతిగా పేరు పొందిన కృష్ణా మిల్క్ యూనియన్‌వారిశ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సేకరణ ధరను పెంచిందన్నారు. ఇకపై లీటరుకు 10 శాతం వెన్నగల పాలకు కిలోకి రూ.20 ధరను పెంచి కేజీ ప్యాట్ రూ.800గా, ఆవుపాలు టోటల్ సాలిడ్స్‌కి రూ.10 రేటును పెంచి రూ.278గా నిర్ణయించి నట్లు తెలి పారు. పెంచిన ధరలు మే1వ తేదినుంచి అమలుపర్చాలని సమావేశం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల సమితి(యూనియన్)కు రూ.16కోట్లు అదనపు భారం పడుతున్నప్పటికి రైతు శ్రేయస్సు దృష్ట్యా ఈ సాహసోపేత నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

తమ సమితి 2022-23 ఆర్థికసంవత్సరంలో టర్నోవర్ రూ.1100 కోట్లుపైగా సాధించడం జరిగింద న్నారు. గత ఏడాదితో పోలిస్తే 10శాతం వృద్ధి ఉందని తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో లీటరు రూ.8 పాల సేకరణ ధరను పెంచడంతో పాటూ రైతులకు 55కోట్లు బోనస్ చెల్లించామ న్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1250 కోట్లు టర్నోవరు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కృష్ణా జిల్లా వీరవల్లిలో సమితి నిర్మిస్తున్న నూతన డెయిరీ సంబంధిత పనులు వేగవంతంగా చేపడుతూ 2023లో ప్రారంభించడానికి చర్యలుతీసుకుంటున్నామన్నారు.

## నిత్య కల్యాణం: పార్వతీ పరమేశ్వరుల వైభవం



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో నిత్యం పరివార దేవతల పూజలతో పాటు నిత్యకళ్యాణం సేవలకు భక్తులనుంచి విశేష స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలోని మూకతీర్థం పక్కనే నిర్వహించే 'నిత్యకళ్యాణోత్సవానికి' భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఆలయంలో కంచుగడప నుంచి ప్రవేశించగానే ఆకాశవినాయక ఆలయం పక్కనే స్వామి అమ్మవార్ల 'నిత్యకళ్యాణ సేవ' నిర్వహిస్తారు. ఇది భక్తులకోసం ఏర్పాటు చేసిన సేవ. ఈ సేవలకు రోజు రోజుకు విశేష స్పందన వస్తుంది. మన సంప్రదాయానికి అద్దం పట్టే రీతిలో నిర్వహిస్తున్నారు.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణకార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి షోడషాభిషేకాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.

## రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలపై ఎసిబి దాడులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయాలపై ఎసిబి బుధవారం దాడులు నిర్వహిస్తుంది. ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భారీగా అవినీతి చోటు చేసుకుంటుందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయాల్లో అవినీతికి హద్దులేకుండా పోతుందనే అభియోగాలు వచ్చాయి. ఆయా కార్యాలయాలో పారదర్శకత పూర్తిగా లోపించిందనే విమర్శలు వెల్లువెత్తాయి, ఆ దిశలో ఎసిబి 14400 కాల్‌సెంటరకు ఎసిబి యాప్‌కి పలు ఫిర్యాదు చేరాయి. వీటన్నింటిని గమనించిన తరువాత భారీగా ఫిర్యాదుల వచ్చిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలపైన, తహసీల్దార్ కార్యాలయాలపైన ఆకస్మిక తనిఖీలకు డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాలు జారీచేసారు. దాంతో అధికారులు నేడు దాడులు నిర్వహిస్తున్నారు. కడప జిల్లా బద్వేల్ సబ్‌రిజిస్ట్రార్‌కార్యాలయం (ఎస్ఆర్వో), తిరుపతి రూరల్ ఎస్ఆర్వో, అనంతపుకం రూరల్ ఎస్ఆర్వో, విశాఖ జగదాంబ సెంటర్లోని ఎస్ఆర్వో, కాకినాడ జిల్లా తుని ఎస్ఆర్వో, ఏలూరు జిల్లా నర్సాపురం ఎస్ఆర్వో, నెల్లూరు జిల్లా కందుకూరు ఎస్ఆర్వో కార్యాలయాల్లో ఎసిబి తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ రోజు రాత్రవుతున్నఈ దాడులు కొనసాగుతున్నాయి, ఆయా కార్యాలయాల్లో రికార్డులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. గుంటూరు జిల్లా మేడికొండూరు తహసీల్దార్ కార్యాలయంలోను, శ్రీకాకుళం జిల్లా జలమూర తహసీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించి కీలక రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



## మా అబ్బాయిల చిత్రాలు విజయవంతంకావాలి

### - తిరుమలలో నాగార్జున దంపతులు

**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల్ నటించిన "ఏజెంట్" చిత్రం, నాగచైతన్య నటించిన "కస్టడీ"చిత్రం విజయవంతం కావాలని దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని సినీనటుడు అక్కినేని నాగార్జున, అమల తెలిపారు. త్వరలో ఈరెండుచిత్రాలు విడుదలవుతున్నాయన్నారు. అఖిల్, సాక్షివైద్య జంటగా నటించిన ఏజెంట్ చిత్రం నేడు విడుదలవుతోందన్నారు. యేడాదితరువాత తిరుమలకు వచ్చి వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న అక్కినేని నాగార్జున, అమల విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు.

## 14 జిల్లాల్లో రూ.925 కోట్లతో మంచినీటి పథకాలకు టెండర్లు

### జలజీవన్‌మిషన్ ద్వారా పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 14 జిల్లాల్లో జలజీవన్‌మిషన్ ద్వారా మంచి నీటి పథకాలు ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ బుధవారం టెండరుఉత్తర్వులను జారీ చేశారు. శ్రీకాకుళం, విశాకపట్టణం, కాకినాడ, గుంటూరు, ప్రకాశం, నంద్యాల, నెల్లూరు, తిరుపతి, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, పశ్చిమగోదావరి, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 55 ఎల్‌పిసిడి సర్వీస్ లెవల్‌తో పాటు నూరు శాతం ఎఫ్‌హెచ్‌టిసి ద్వారా అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయించి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. మండలాలవారిగా 99 ప్యాకేజిలుగా ఈపనులనువిభజించారు. ఈమేరకు టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. మే 1 నుంచి 20వ తేది వరకు గుత్తేదారులు టెండర్లలో పాల్గొనవచ్చు అని టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు తప్పదు



బుధవారం వేంపల్లెలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నాయకులు

### అవినాష్‌రెడ్డిపై సిబిఐకి ఎందుకు కక్ష ఉంటుంది?

### ఒకరిచ్చిన స్క్రిప్టు చదివే మనస్తత్వం నాది కాదు

### సునీతకు త్వరలో న్యాయం జరుగుతుంది

### మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి

**వేంపల్లె, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ఆర్‌సిపీ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అరెస్టు ఖాయమని టిడిపి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) వ్యాఖ్యానించారు. బుధవారం వేంపల్లె టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి గత రెండేళ్ల నుండి ఈ కేసుకు సంబంధించి సీరియస్‌గా తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితులు వచ్చాయని మాట్లాడటం సమంజసం కాదన్నారు. తన అన్న అధికారాన్ని వాడుకుని వివేకానందరెడ్డి హత్యకేసు నుండి బయటపడే వాడిని అని ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి చెప్పకనే చెప్పారని తెలిపారు. రాత్రికి రాత్రే మర్డర్‌కు ప్లాన్ చేసి రక్తపు మరకలను తుడిచిన నీగురించి ఈ జిల్లా ప్రజలకు అంతా తెలుసునని ఆయన ఆరోపించారు. నీ మంచితనం గురించి తెలియడానికి నువ్వేమీ పుచ్చలపల్లి సుందరయ్య లేక తరిమెళ నాగిరెడ్డివా అని ప్రశ్నించారు. వివేకా హత్యకేసులో సాక్ష్యాలను తుడిచి డెడ్‌బాడీకి కుట్లు వేసి హత్యను గుండెపోటుగా చిత్రీకరించిన వారిపై మాకు కోపం ఉంటుందే తప్ప, వ్యక్తిగతంగా ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిపై ఎలాంటి కోపం తమకు లేదన్నారు. మాపై నిందలు మోపి రాజకీయంగా జిల్లాలో మళ్లీ తిరగాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి భావిస్తున్నారు. పులివెందుల ప్రజలు అంత అమాయకులు కాదని, సరైన సమయాన్ని వేచి చూస్తున్నారే తప్ప మరోటిలేదని, సరైనసమయంలో సరైన సమాధానం చెబుతారన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి తప్పుచేశారు కాబట్టి సిబిఐ మీపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సిబిఐకి మీపై ఎందుకు కక్ష ఉంటుందో సూటిగా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మిగతా వైఎస్సార్సీకి చెందిన ఎంపీలపై సిబిఐ ప్రశ్నించడం లేదని, వివేకా హత్య కేసులో సంబంధం ఉంది కాబట్టే సిబిఐ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసుకు సంబంధించి ఎటువంటి సంబంధం లేని మాపై ఆరోపణలు చేస్తోంటే మా కుటుంబ మానసిక పరిస్థితులపై కూడా ఒకసారి ఆలోచించాలని కోరారు. అలాగే ఒకరిచ్చిన స్క్రిప్టు చదివే మనస్తత్వం తనది కాదని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ సునీతకు త్వరలోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. పులివెందుల ప్రజలు అవినాష్‌రెడ్డి మాటలకు మోసపోవద్దని, త్వరలోనే వీళ్లకు బుద్ధిచెప్పే సమయం వస్తుందని, సరైన సమయంలో బుద్ధి చెప్పాలని కోరారు.

**చీప్ ట్రిక్స్ మానుకోవాలి**

రాజకీయ రంగప్రవేశం చేస్తున్న డాక్టర్ సునీతమ్మకు స్వాగతం అంటూ పోస్టర్లు వేయడం దిగజారుడుతనమని, దీనివెనుక ఉన్న వారు ఇలాంటి ఛీప్ ట్రిక్స్ మానుకోవాలని బీటెక్ రవి సూచించారు. ఈ పోస్టర్లకు, టిడిపికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. నిజానికి తన అన్న అధికారంలో ఉన్నప్పటికీ, అవన్నీ వదులుకుని తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డిని హత్యచేసిన వారిపై న్యాయం పోరాటం చేస్తున్న డాక్టర్ సునీత లాంటి వ్యక్తులు పార్టీలోకి వస్తున్నారంటే ఎటువంటి అభ్యంతరాలు చెప్పాల్సిన అవసరం ఉండదన్నారు. రాజకీయ పార్టీలకు న్యాయ పోరాటం చేసే వ్యక్తులే కావాలన్నారు. ఇంతవరకు వారితో ఎలాంటి సంప్రదింపులు చేయలేదని, వారికి రాజకీయ ప్రవేశం చేయాల్సిన యోచన కూడా లేదని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టిడిపి మండల కన్వీనరురామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు ఆర్.వి.రమేష్, శేషారెడ్డి, పాపిరెడ్డి, గణేష్‌నాయక్, చెంద్రాయుడు, గోపాల్‌రెడ్డి, దక్కా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బహిరంగసభ



### సభకు రానున్న రాహుల్

**విజయవాడ,ఏప్రిల్26, ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. ఈ సభకు రాహుల్ గాంధీ హాజరవుతారని తెలిపారు. కర్ణాటక ఎన్నికల తరువాత ఈ సభను ఏర్పాటు చేస్తా మన్నారు. బుధవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జై భారత్ సత్యాగ్రహ్ సభను విజయవంతం చేసినందుకు కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేసారు. 1921 సంవత్సరంలో జాతీయ పతాకాన్ని ఎగరువేసిన ప్రదేశంలో సభను నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఉందన్న వాళ్లకు ఈ సభ కనువిప్పు కలిగించిందన్నారు. అన్ని జిల్లాల్లో ఇలాంటి సభలు నిర్వహి స్తామన్నారు. నియోజకవర్గం స్థాయిలో పార్టీ నేతలతో సమీక్ష చేస్తామన్నారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకుని వచ్చే విధంగా పెద్దలతో కలిసి ముందుకు సాగుతామని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేసారు. కర్ణాటకలోని 12 జిల్లాల్లో తెలుగువాళ్ల ప్రభావం ఉందన్నారు. ఆ ప్రాంతాల్లో మే1 నుంచి తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానన్నారు. ఇప్పటికే రఘువీరారెడ్డి, శైలజానాథ్, మస్తాన్‌వలీలకు కొన్ని ప్రాంతాల్లో బాధ్యతలు ఇచ్చినట్లు చెప్పారు. ఎపికి బిజెపి తీరని అన్యాయం చేసిందన్నారు. విభజన చట్టంలోని ఉన్న అంశాలను అమలుచేయలేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో పరిస్థితులపై ఒక్కసారి ఆలోచనచేయాలని సూచించారు. అనేక బిల్లులపై చట్టం చేసిన బిజెపి ఎపి విషయంలో మాత్రం మాట తప్పిందన్నారు. పోలవరం, ప్రత్యేకహోదా, స్టీల్‌ప్లాంట్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో మోడీ ప్రజలను మోసం చేసారన్నారు. తెలుగు ప్రజలంతా భారతీయ జనతాపార్టీకి అటు కర్ణాటక ఎన్నికల్లోను, ఎపి సార్వత్రిక ఎన్నికల్లోను గట్టి బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మెరుగైన పరిస్థితుల్లో ఉందన్నారు.

MAHADHAN

NOTICE

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited & Mahadhan Farm Technologies Pvt. Ltd., brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Name of Fertiliser | Total N (%) | Total $P_2O_5$ (%) | Total $K_2O$ (%) | Total S (%) |
|---|---|---|---|---|
| NPK 14:26:13 | 14 | 26 | 13 | - |
| NPK 8:27:22 | 8 | 27 | 22 | - |
| NPKS 7:0:40:12 | 7 | 0 | 40 | 12 |

**Salient Features:**
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

**Packing :** Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

**Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.**

*Manufactured by -*
MAHADHAN FARM TECHNOLOGIES PVT. LTD.
Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

*Marketed / Imported & Marketed by -*
MAHADHAN AGRITECH LIMITED
Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

www.mahadhan.co.in

27-4Pg4 :Layout 1 4/27/23 12:20 AM Page 1



పిల్లలు సమాజ వాతావరణానికి అలవాటుపడే ప్రక్రియలో తల్లిదండ్రులే ప్రధాన పాత్ర వహిస్తారు.

-మీరా యన్.మహాలే

# ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలలేమా?

ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో కొనసాగుతున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో మొదటిసంవత్సరం చదువుతున్న పిజి విద్యార్థి డాక్టర్ ప్రీతి ఆత్మహత్య మళ్లీ అన్నివర్గాల్లో చర్చనీయాంశమైంది. వేధింపుల కారణంగానే ప్రీతిఆత్మహత్యకు చేసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ప్రీతి బంధువులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వాస్తవంగా చూస్తే కాకతీయ వైద్యకళాశాలలో మొదటిసారి సంవత్సరం ఒక విద్యార్థిన్ని సీనియర్లు ర్యాగింగ్ చేసిన సంఘటన 2021లోనే తీవ్ర చర్చకు దారితీసింది. అప్పుడే అధికారులు సకాలంలో స్పందించి పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టి ఉంటే ఇప్పుడు ప్రీతి సంఘటన జరిగి ఉండేదికాదనే వాదనను తోసిపుచ్చలేం. దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ సంఘటనలు రానురాను పెరిగిపోతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. 2017లో ర్యాగింగ్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా 901 ఫిర్యాదులు అందాయి. 2022 నాటికి వాటిసంఖ్య 1094కు పెరిగినట్లు గత యేడాది రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవి అధికారిక రికార్డులు మాత్రమే. ఎన్నో సంఘటనలు రికార్డులోకి ఎక్కడం లేదు. కొన్ని కళాశాల యాజమాన్యాలు రాజీపేరుతో వెలుగు చూడకుండా చేస్తున్నాయి. ఫలితంగా ఈ ర్యాగింగ్ కొన్ని కాలేజీల్లో శృతిమించిపోతున్నది. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలో వారు కుమిలిపోతుంటే, మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. అందుకు ప్రీతి ఆత్మహత్యను ఉదహరించవచ్చు. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. అందుకే నిందితులు ఏదో రకంగా చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఈ ర్యాగింగ్‌పర్వంలో ఎక్కువశాతం మంది నిందితులు రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారే మోననిపిస్తున్నది. అందుకే పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి బాధితులు వెనుకంజవేస్తున్నారు. కొందరు విద్యార్థులు ఈర్యాగింగ్ పేరుతో చేస్తున్న కార్యక్రమాలు వినడానికే జుగుప్సా కరంగా ఉంటున్నాయి. ఈ వికృత చేష్టలను వీడియోలో టేప్ చేసి దాంతో జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ఉపయోగించుకునే తలంపే సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నది. ర్యాగింగ్ పేరుతో తమపై జరుగుతున్న అమానుషాన్ని కొందరు విద్యార్థులు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లినా వారు కాలేజీ యాజమాన్యాలకు ఫిర్యాదు చేసినాఅంతగా పట్టించుకున్న దాఖలాలు కన్పించడం లేదు. కొన్నిసార్లు పోలీసులు రంగప్రవేశం చేసి నిందితులను అరెస్టు చేసి దర్యాప్తుచేసిన తర్వాత కూడా యాజమాన్యాలు స్పందించడం లేదు. వివేచన, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న వీరిని విద్యార్థులంటే విద్యార్థి లోకానికే అగౌరవం. ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడిసిన్‌లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రాను రాను అన్ని కాలేజీలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకుఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీలోనికి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరుకు, భయం పోగొట్టి నలుగురు కలిసిమెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా ఆ తర్వాత శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విష వలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. దీనికి అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరిక్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా చదువులకే స్వస్తిచెప్పున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను నిరోధించేందుకు పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతికి అడ్డుకట్టవేసేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్రశాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం జరిమానాలతోపాటు కఠిన జైలుశిక్షలు విధించవచ్చు. కానీ ఆ తర్వాత కూడా ఎన్నో సంఘటనలు జరిగాయి. రాక్షసక్రీడ ఇంతగా వికృతరూపం దాలుస్తున్నా కారకులకు న్యాయస్థానాల ముందు శిక్షలు వేయించలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అక్కడక్కడ కేసులు నమోదు చేసినా కొద్దిపాటి శిక్షలతో బయటపడుతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమబిడ్డలు తమకళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికి తీరుతుంది? పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నప్పుడే, నిందితులకు శిక్షలు పడినప్పుడే ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించేవారికి ఒక తిరుగులేని హెచ్చరికను అందించగలుగుతాం. ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం.

నేటి బాధ్యతలను అకుంఠిత దీక్షతో నెరవేరిస్తే, రేపటి కర్తవ్యమేమిటో గ్రహించడానికి అట్టే ఇబ్బంది ఉండదు.



సర్దార్ వల్లభాయ్ పటేల్

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### వీధి దీపాల ఏర్పాటుకు గడువు కావాలా?

రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. హైకోర్టు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించి కోర్టు ఆర్డర్ వేసిన తర్వాత కూడా రాజధాని ప్రాధికారిక సంస్థ పదేపదే గడువు కోరడం వారి ప్రాధాన్యతలకు అద్దం పడుతున్నది. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూములు కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా అమ్మకానికి పెట్టిన పాలకులు వీధి దీపాల ఏర్పాటుకు ఇంకా గడువు కోరడం సిగ్గు చేటు. ఆపైన మూడు రాజధానులు, మూడు కాపురాలు అంటూ సొల్లు కబుర్లు చెప్పడం ప్రజలను వెర్రివాళ్లుగా భావించడమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దయనీయ స్థితిలో ప్రభుత్వాస్పత్రులు!

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగ పరీక్షా కేంద్రాల దుస్థితిపై లోకాయుక్త సుమోటోగా కేసునమోదు చేసింది. నిజానికి రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనూ కనీస సౌకర్యాలు లేవు. ఎసిలు పనిచేయవు. విద్యుత్ కోతలు, సిబ్బంది కొరత, నిధులు పక్కదారితో పేదప్రజలకు వైద్యసేవలు మృగ్యమైపోయాయి. వైద్యశాఖ ఉన్నతాధికారులు మాత్రం మన రాష్ట్రం దేశానికి రోల్‌మోడల్ అంటూ బడాయి కబుర్లు చెబుతున్నారు. అధికారుల తప్పుడు సమాచారంతో ప్రభుత్వం అభాసుపాలవుతుంది. ముఖ్యమంత్రి, మంత్రులు తరుచు ఆస్పత్రులను తనిఖీ చేస్తేనే అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-జి.భారతిదేవి, కర్నూలు

### డార్విన్ సిద్ధాంతాన్ని కొనసాగించాలి

ఈ సృష్టిలో మానవుని జీవ పరిణామం ఎలా జరిగింది అనే విషయాన్ని గూర్చి లక్షల్లో పరిశోధనలు జరిగాకే డార్విన్ సిద్ధాంతం వాస్తవమనే విషయాన్ని ఎంతో మంది శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. కానీ ఈ రోజు ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి పాఠ్యపుస్తకాల్లోంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం సరైనది కాదు. 1800 మంది శాస్త్రవేత్తలు దీన్ని విమర్శించారు. కాబట్టి శాస్త్రవేత్తల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాల్లో కొనసాగించాలి. పాఠ్యపుస్తకాల్లో నుంచి ఇలాంటి ముఖ్యమైన సిద్ధాంతాల వల్ల పిల్లలు ఎంతో నేర్చుకుంటారు. సంక్షిప్తంగానైనా పాతసిలబస్‌ను పిల్లలకుఅంద చేయాలి. ఏకంగా సిలబస్‌లోని అంశాలనుమార్చడం సరికాదు.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### న్యాయం ఖరీదు?

వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడు అవినాష్‌రెడ్డి అరెస్ట్, విచారణలో తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు పలు సందేహాలకు తావిస్తున్నాయి. విచారణ ఎలాజరపాలో కోర్టుసిబిఐని ఆదేశించడం సామాన్యులకు సైతం ఆశ్చర్యంకలిగించింది. గతంలో సిబిఐ విచారణలో ఓ జడ్జిగారు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం గుర్తుకు వస్తుంది. మరి వివేకానందరెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించకపోతే పరిస్థితి ఏమిటి? సామాన్యులు న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగలరా? ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం ఉంటుందా? ఇలాంటి పరిణామాలు మన ప్రజాస్వామ్యం ప్రమాదం అంచుకు చేరిందన్న భయాన్ని పెంచుతున్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతులను ఆదుకోవాలి

ఈ వేసవికాలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రధానంగా రైతులు పెద్దస్థాయిలో నష్టపోతున్నారు. చేతికి అంది వచ్చిందనుకున్న పంట నీటిపాలు అయింది. రాళ్ల వానకు కోతకు వచ్చినవరిపంట గింజలన్నీ నేలరాలిపోయాయి. ఈ అకాల వర్షా లకారణంగా ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇక ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోతున్నాయి. అకాల వర్షాల కారణంగా మామిడిపండ్లు కూడా పాడైపోయేపరిస్థితి ఏర్పడింది. పత్తి, మిర్చి ఇతరవాణిజ్య పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈ వర్షాల కారణంగా పంటలకు తెగుళ్ల వ్యాపించే అవకాశం ఎక్కువ. పంటలను అమ్ముకునే సమయంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడడం దురదృష్టకరం. కాబట్టి నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. పంట నష్టాన్ని త్వరగా లెక్కించివారికి తగిన ఆర్థికసహాయాన్ని అంద చేయాలి. లేకుంటే రైతులు ఆత్మహత్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.

-కాల్వనిఖిత, సిద్ధిపేట జిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

దేశ జనాభా పెరిగిన రీతిలో వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. పెట్రోల్‌బంకులలో వాహనదారులకు తగిన వసతులునిబంధనల ప్రకారంతప్పనిసరిగా ఉండాలి. వాటిలో వాహనాలకు సంబంధించిన ఎయిర్ మిషన్‌తో ఉచితంగా వాహనాలకు ఎయిర్ పెట్టాలి. తాగునీరు సౌకర్యం కల్పించాలి. ధరలసూచికబోర్డులను ఏర్పాటుచేయాలి. మరుగుదొడ్లను నిర్మించాలి. వాహనదారులకు ప్రభుత్వం నిర్ణయించిన అన్ని సౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సేద్యాన్ని కాపాడకపోతే దేశానికి అధోగతే!

**ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.**



గౌని ఐలయ్య

పంతొమ్మిది వందల తొంభై ఐదులో ప్రపంచవాణిజ్య సంస్థలో మనదేశం భాగస్వామిగా మారిన తర్వాత వ్యవసాయానికి గడ్డుకాలం ప్రారంభమైనది. 2014 నుండి బిజెపి పాలనలో అది మరింత సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది. 75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకొంటున్న వేళ రైతుల ఆత్మహత్యల పరంపర జోరందుకొంటుంది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడీ మొత్తం వ్యవసాయ రంగాన్నే కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చట్టాలను తీసుకొచ్చాడు. ఉత్తరభారత రైతాంగం వీరోచితంగా పోరాడి, సంవత్సర కాలంపాటు కేంద్ర ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసి ఆ నల్ల చట్టాలను వెనక్కు తీసుకొనేలా చేసింది. రైతు పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేస్తామని రైతు పోరాట నాయకులకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం 18 నెలలు గడిచినా దాని అమలుకు పూనుకోలేదు. బడ్జెట్లో వ్యవసాయరంగానికి, దాని అనుబంధ రంగాలకు కోతలు పెడుతూ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు వ్యవసాయ పరికరాల ధరలను విపరీతంగా పెంచుతూ సేద్యాన్ని భారంగా మారుస్తున్నారు. గ్రామీణ పేదలకు వేసవిలో పనులు కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్నారు. 1991 నుండి విత్తన ఉత్పత్తి పరిశ్రమలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు. 1997 నుండి విద్యుత్ రంగంలో సంస్కరణలను అమలు చేస్తూ ఇప్పుడు ఏకంగా రైతులపై పెను భారాన్ని మోపే నూతన విద్యుత్ సవరణ బిల్లును సిద్ధం చేశారు. పెట్టుబడిదారులకు భారీ రాయితీలు, రుణమాఫీలు ప్రకటిస్తూ, రైతాంగానికి కనీస సాయం అందించడానికి ముందుకు రావడం లేదు. ఇతర దేశాలలో రైతులకు 25 శాతం నుండి 60 శాతం వరకు సబ్సిడీలిస్తుంటే మనదేశంలో ఈ సబ్సిడీ నాలుగు శాతానికి మించడం లేదు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధర లభించక దేశంలో యేటా రెండు లక్షల 28వేల కోట్ల రూపాయల మేర రైతులు నష్టపోతున్నారు. రైతు పంటలకు మద్దతు ధర కల్పిస్తామని గంభీర ప్రకటనలు చేసిన మోడీ ప్రభుత్వం తాముఅలాంటి హామీ ఇవ్వలేదని సుప్రీంకోర్టుకు చెప్పడం భావ్యంకాదు. వ్యవసాయరంగంలో క్రమంగా ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతుంటే ప్రైవేట్ పెట్టుబడులు యేటేటా పెరుగుతున్నాయి. అటు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, ఇటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దోపిడీ ఫలితంగా రైతులు అప్పుల సుడిగుండంలో కూరుకుపోతున్నారు. దేశంలో 46శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అప్పుల భారాన్ని మోయలేక వ్యవసాయాన్ని వీడలేక సతమతమవుతున్న



రైతులు ఆత్మహత్యల బారినపడుతున్నారు. సగటున రోజుకు 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. దేశంలో చోటు చేసుకొంటున్న ఆత్మహత్యలలో 11 శాతం రైతులవేనంటే ప్రమాద ఘంటికలు ఏ స్థాయిలో మోగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వారిని పట్టించుకొనే నాథుడే లేడు. ప్రభుత్వాలిచ్చే అరకొర సాయం కూడా వీరికి అందడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మాటలకు ఆచరణకు పొంతన లేదు. రైతు రాజ్యం అంటూ దేశవ్యాప్తంగా ఉదరగొడుతూ టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చిన ఆయనకు రాష్ట్రంలోని రైతుల గోస పట్టడం లేదు. 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతుల లక్షల రూపాయల రుణమాఫీ హామీ నేటికీ అమలు కాలేదు. రైతుబంధు, కౌలు రైతులు, పోడు రైతులకు ఇవ్వకుండా భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వర్తింప చేస్తున్నారు. రైతుల పంటలు కొనడానికి తాము మిల్లర్లమా, వ్యాపారులమూ కాదని, ఎవరి పంటలను వారు ఎక్కడైన అమ్ముకోండని చెపుతున్నారు. ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కువ, తక్కువ తేడాలు తప్ప ఇప్పటివరకు పాలకులందరూ వ్యవసాయరంగాన్ని బలిపీఠంపై ఎక్కించడంలో భాగస్వాములే. ఢిల్లీ కేంద్రంగా రైతాంగం మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నడిపిన మహోత్తర పోరాటం భారత రైతాంగానికి ఆదర్శప్రాయమైనది. ఆమార్గంలో ఐక్యంగా ఉద్యమిస్తేనే వ్యవసాయాన్ని, రైతును కాపాడుకోగలుగుతాం. బలమైన రైతాంగ పోరాటాల ద్వారానే ఇప్పటివరకు సాధించుకొన్న అరకొర చట్టాలను రక్షించుకోవడంతోపాటు కనీస మద్దతు ధర, రైతు రుణవిముక్తి చట్టాలను సాధించుకోగలుగుతాం. భూమిని సామ్రాజ్యవాదుల చేతుల్లోకి పోకుండా దక్కించుకోవాలంటే రైతు కూలీలు, పేదలు ఐక్యంగా పోరాడాలి. ఆవైపుగా రైతుకూలీలను సంఘటిత పర్చాల్సిన బాధ్యత రైతుకూలీ, సంఘాలపై ఉన్నది. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాటాల ప్రేరణతో పురుడు పోసుకొన్న ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం నేడు అఖిలభారత రైతుకూలీ సంఘంగా అభివృద్ధి అయి రైతుకూలీల పోరాట వేదికగా కొనసాగుతున్నది. ఆలేరులో రాష్ట్ర మహాసభలలో ఉద్యమాన్ని సమీక్షించుకొని తగిన పోరాట కర్తవ్యాలను రూపొందించుకోబోతున్నది. ●

# చరిత్రను వక్రీకరిస్తున్న పాఠ్యాంశాలు!

ముచ్చుకోట సురేష్‌బాబు

కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధిపత్య ఎజెండాను అనుసరిస్తున్నందున పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన చారిత్రక, శాస్త్రీయ వాస్తవాలను తొలగిస్తుంది. 2018లో భారతీయ జనతాపార్టీ రెండవసారి అధికారంలోకి రావడానికి ఒక సంవత్సరం ముందు, అప్పటి విద్యామంత్రి భారతీయులు హిందూ 'రుషుల వారసులని' కోతులు కాదని తాను నమ్ముతున్నాని చెప్పారు. 2021-22 విద్యాసంవత్సరం నాటికి తొమ్మిదోవ, పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని సిలబస్ నుండి తొలగించబడింది. 2022-2023 నాటికి పాఠశాల పాఠ్యపుస్తకాల నుండి డార్విన్ సిద్ధాంతం పరిణామం, అంశం పూర్తిగా తొలగించబడింది. ఇప్పుడు లక్షలాది మంది పాఠశాల విద్యార్థులకు డార్విన్ ఎవరో లేదా అతని సిద్ధాంతం ఏమి చెబుతుందో తెలియదు. వారు 11వ తరగతి, 12వ తరగతిలో జీవశాస్త్రాన్ని ఎంచుకుంటే తప్ప ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల పాఠ్యాంశాలను విషపూరితం చేయడం ద్వారా భారతదేశం నైతికతపై దాడి చేస్తోంది. పాఠ్యపుస్తకాల్లో మార్పులను ఫెడరల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోని స్టేట్‌రన్ బాడీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సూచించింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ పాఠ్యపుస్తకాలు పది లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడేలా భారతదేశ సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కి అనుబంధంగా ఉన్న 24వేల కంటే ఎక్కువ పాఠశాలలచే సూచించబడ్డాయి. సిబిఎస్సీ ప్రపంచవ్యాప్తంగా 26 దేశాలలో దాదాపు 240 అనుబంధ పాఠశాలలను కలిగి ఉంది. అంతేకాకుండా, భారతదేశంలోని 14 రాష్ట్రాలలో కనీసం 10 పాఠశాల బోర్డులు తమ తరగతి గదులలో ఎన్సీఆర్టీ పుస్తకాలను కూడా ఉపయోగిస్తాయి. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పుస్తకాల నుండి తొలగించడానికి ఎన్సీఆర్టీ చర్యను సైన్స్ కమ్యూనిటీ నిందించింది. ట్రావెస్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతకం చేసిన బహిరంగ లేఖలో ఈ ప్రాథమిక ఆవిష్కరణకు గరికాకుండా ఉంటే విద్యార్థుల ఆలోచనా విధానం తీవ్రమైన వైకల్యానికి గురవుతుంది అని పేర్కొంది. సైన్స్ పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన అధ్యాయాన్ని తొలగించడం విద్యను అపహాస్యం అని పేర్కొంటూ దేశవ్యాప్తంగా 1800మంది శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్స్ ప్రముఖులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్‌ని విమర్శిస్తూ బహిరంగ లేఖ రాశారు. 9, 10 తరగతుల పాఠ్యపుస్తకాల నుండి చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించవద్దని



అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని ప్రముఖ సైన్స్ సంస్థల నుండి సంతకం చేసిన వారితో పాఠ్యాంశాల నుండి ఎవల్యూషన్ మినహాయింపుకు వ్యతిరేకంగా ఒక అప్పీల్ అనే శీర్షికతో బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటీ ఏప్రిల్ 20 నాటి పత్రికా ప్రకటనలో ఉంది. సాంకేతికత, విద్యార్థులు సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణకు గురికాకుండా ఉంటే వారి ఆలోచనా ప్రక్రియలలో తీవ్రంగా వికలాంగులుగా ఉంటారని శాస్త్రీయ సంఘం భావిస్తోంది అని లేఖ పేర్కొంది. సిద్ధాంతం ఔచిత్యాన్ని వివరిస్తూ లేఖ జోడించబడింది. జీవ ప్రపంచం నిరంతరం మారుతున్నది వాస్తవం. పరిణామం అనేది జోక్యం అవసరం లేని చట్టం. నిర్వహణ ప్రక్రియ. మానవులు కొన్ని కోతిజాతుల నుండి ఉద్భవించారని డార్విన్ తన సహజ ఎంపిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పటి నుండి హేతుబద్ధమైన ఆలోచనకు మూలస్తంభాలు. కొవిడ్-19 తర్వాత విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించేందుకు పాఠశాల విద్యకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించే ప్రభుత్వ సంస్థ అయిన ఎన్సీఆర్టీ నిర్వహించిన హేతుబద్ధీకరణ వ్యాయామంలో భాగంగా కంటెంట్ ముఖ్యమైన అధ్యాయాలను తొలగించడం జరిగింది. ఎన్‌సిఇఆర్‌టి పత్రం ప్రకారం 10వ తరగతి పాఠ్యపుస్తకాలలోని హేతుబద్ధీకరించబడిన కంటెంట్ జాబితాలో సైన్స్ పాఠ్యపుస్తకంలోని 9వ అధ్యాయనం, ఇంతకు ముందు హెరెడిటీ అండ్ ఎవల్యూషన్ పేరుతో హెరెడిటీతో భర్తీ చేయబడింది. శాస్త్రీయ నిగ్రహాన్ని హేతుబద్ధమైన ప్రపంచ దృక్పథాన్ని నిర్మించడంలో పరిణామప్రక్రియపై అవగాహన కీలకం. డార్విన్ శ్రమతో కూడిన పరిశీలనలు అలాగే అతని నిశితమైన అంతర్దృష్టి అతనిని సహజ ఎంపిక సిద్ధాంతానికి దారితీసింది. సైన్స్ ప్రక్రియ విమర్శనాత్మక ఆలోచన. ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది అని లేఖలో పేర్కొన్నారు. 10వ తరగతి తర్వాత జీవశాస్త్రాన్ని అభ్యసించని విద్యార్థులను ఈ కీలకమైన రంగానికి గురిచేయకుండా చేయడం విద్యను అపహాస్యం అని పేర్కొంది. విద్యార్థులు పాఠశాలలకు తిరిగి వచ్చినప్పటికీ మహమ్మారి సమయంలో తీసుకున్న తాత్కాలిక చర్యలు కొనసాగుతున్నాయని శాస్త్రవేత్తలు విద్యావేత్తలు వాదించారు. రాజ్యాంగపరంగా లౌకిక భారతదేశాన్ని హిందూ రాజ్యంతో భర్తీ చేయాలనే రాజకీయ లక్ష్యంతో సరిపోయే భారతదేశ పాఠ్యపుస్తకాలను సవరించాలని చాలాకాలంగా ప్రచారం జరుగుతుంది. ఎన్సీఆర్టీ పాఠ్యపుస్తకాలను హేతుబద్ధీకరిస్తుందని, అలాగే కొవిడ్ మహమ్మారి బారిన పడిన విద్యార్థులపై పని భారాన్ని తగ్గిస్తుందని పేర్కొంది. ఇది 7వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి తుగ్గక్లు, ఖిల్జీలు, ఢిల్లీ సుల్తానేట్ పాలకులను సూచించే అనేక పేజీలను తొలగించింది. లోడిస్ ఇది మొఘల్ చక్రవర్తుల మైలురాళ్లు, విజయాలను వివరంగా వివరించే రెండు పేజీల పట్టికను కూడా తొలగించింది. ●

# సామాన్యుడికి భారంగా రైలు ప్రయాణం!

రావుశ్రీ

ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థగా భారత్ పేరు పొందింది. అనేక లక్షల మంది ఉపాధి పొందుతూ గత దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారు. ఇక దీనికి అనుసంధానంగా అనేక లక్షల మంది తినుబండారాలు, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ జీవనయానం కొనసాగిస్తున్నారు. బ్రిటిష్‌వారు మొదట్లో మనదేశ సంపద, ప్రకృతి వనరులు, ఖనిజాలు వంటివి దోపిడీ చేసే నిమిత్తం ఈ రైల్వేవ్యవస్థ నిర్మాణం చేసినా, తరువాత కాలంలో మనదేశంలో వివిధ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సాధనంగా ఆనాటి నుంచి నేటివరకు ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా చౌకగా ప్రయాణం చేయడానికి, సురక్షితంగా దూర ప్రాంతాలకు వెళ్లేందుకు రైల్వేకు మించిన వేరొక ప్రయాణ సాధనం లేదంటే అతిశయోక్తి కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైల్వేశాఖలో అనేక ఆధునీకరణ పనులు చేపట్టారు. ముఖ్యంగా బొగ్గుతో నడిచే ఇంజన్లు స్థానంలో డీజిల్ ఇంజన్లు, తదుపరి ప్రస్తుతం చాలా రైళ్లు విద్యుత్‌తో నడుస్తూ దూర ప్రాంతాలను అతి తక్కువ సమయంలో చేరవేయడం జరుగుతుంది. ముఖ్యంగా మీటర్‌గేజ్, బ్రాడ్‌గేజ్‌గా మార్చుట, సింగిల్ లైన్ వ్యవస్థను డబుల్ లైన్‌ఏర్పాటు చేయడం, రైళ్ల నడిచే వేగం పెంచుట, కొన్ని రైళ్లను పొడిగించుట జరుగుతుంది. ఇక వస్తు రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా అనేక ప్రాంతాలకు వివిధ వస్తువులను ఎగుమతి, దిగుమతి చేయడం ద్వారా అధిక ఆదాయం సమకూర్చుకుంటూ దేశానికి ప్రధాన ఆదాయ వనరుగా రైల్వే దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. ఇక గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా అమలు అవుతున్న సరళీకరణ విధానాలు, రైల్వేవ్యవస్థపైన ప్రభావం చూపుతూ లాభాల్లో నడుస్తున్న రూట్లో కూడా ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వల్ల రైల్వే అస్థిత్వానికి ప్రమాదం ఉందని అందరూ గ్రహించాలి. ఇప్పటికే అనేక విభాగాల్లో కేటరింగ్, టికెట్స్, మోయింటైనెన్స్, కోచ్ తయారీ, లైన్లు, వర్క్‌షాప్ వంటివి ప్రైవేటీకరణ చేయడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో విభాగాల్లో ప్రైవేటీకరణ చేయడం జరగబోతోంది. ఎంతో ప్రెస్టీజియస్‌గా, స్వదేశీ పరిజ్ఞానంతో తయారై ప్రవేశపెట్టినా, తరచూ మన ప్రధాని జెండా ఊపి ప్రారంభించిన వందేభారత్ రైలు సామాన్య ప్రజలకు ఆమాటకొస్తే మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నమాట వాస్తవం. ఎక్కువ ధరలతో చాలా మంది



నడ్డివిరిచే ప్రయాణాలు. అనగా ధనికులు, భూస్వాములకు మాత్రమే ఈ ప్రయాణాలు అనుకూలం. అనగా అనాదిగా పేదలకు, అల్పాదాయ వర్గాలకు అనుకూలంగా, సౌకర్యంగా ఉండే రైలు ప్రయాణం బహుభారం కానుంది. కరోనా పుణ్యమా అని ఇప్పటికే ప్యాసింజర్ రైళ్లు రద్దు చేసి పేదలకు చౌక ప్రయాణం దూరం చేశారు. వృద్ధులకు, ఇతర మినహాయింపు ఇచ్చేవారికి ఇచ్చే సౌకర్యాలు, రాయితీలు రద్దు చేశారు. ఇదేనా నేటి పాలకులు, ప్రభుత్వాలు సామాన్య, వృద్ధులకు ఇచ్చే బహుమతి? ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యసమర యోధులు, రాజ్యాంగ ఆశయాలు సామాన్య ప్రజలకు అన్ని వసతులు అనగా విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ఆకాంక్షిస్తూ ఉంటే వాటినే ఖరీదైన వాటిగా, అందుబాటులో లేకుండా చేయడమా నేటి పాలకుల విధానం. ప్రతీదీ ప్రైవేటీకరణ చేయడానికా ఈ ప్రభుత్వాలకు అధికారం కట్టబెడుతుంది. పౌర సమాజం కూడా నేటి ప్రభుత్వాల విధానాలపై విశ్లేషణ చేయాలి. వాస్తవాలను గ్రహించాలి. భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి. ఇటీవల కాలంలో 2.40 లక్షల కోట్ల రూపాయలు అనగా 25 శాతం పైబడి లాభాలతో రైల్వేశాఖ ఉందని గణాంకాలు చెబుతున్నాయి. పేద ప్రజల నడ్డివిరిచి సంపాదించే ఈ లాభాలు ఎవరి కోసం అనేది అందరూ ప్రశ్నించాలి. ఒక పక్క బుల్లెట్ ట్రెయిన్ అని, మరొక పక్క వందే భారత్ అని నూతన రైళ్లు ప్రస్తుతం ఆధునిక కాలంలో అవసరతల రీత్యా అవసరమే కానీ అదేసమయంలో పేద, సామాన్య ప్రజలకు రైల్వే ప్రయాణం భారం చేయడం సమంజసమా? ఒక పక్క దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. కానీ నేటికీ మనదేశంలో మూడు పూటలా తిండిలేనివారు 22 కోట్ల మంది ఉన్నారు అనే విషయం మరువరాదు. అభివృద్ధి అంటూ జాతీయ రహదారులు, పెద్దపెద్ద విగ్రహాలు భవనాలు నిర్మాణాలు విమానాశ్రయాలు వంటివి ప్రపంచానికి చూపెడుతూ, పేదరికాన్ని దాచిపెడుతూ పాలనసాగించడం వాస్తవ అభివృద్ధా? ప్రపంచ సూచికల్లో అనేక రంగాల్లో మనం వెనుకబడిన సంగతి మరువరాదు. అదనపు భారాన్ని ప్రజలపై మోపకుండా ఆధునిక విధానాలు అమలు చేయడం ద్వారా రైల్వేలకు లాభాలు సంపాదించవచ్చు. ఉదాహరణకు మెట్రో రైలు ప్రయాణించడానికి టికెట్ లేకుండా ప్రయాణించడం దాదాపు అసాధ్యం. ఆ విధంగా దాదాపు అన్ని రైల్వే స్టేషన్లో దశలవారీగా ఈ విధానం అమలు చేయడం ద్వారా ప్రతీ ఒక్కరూ టికెట్ కొని ప్రయాణం చేయడం ద్వారా లాభాలు వస్తాయి. సరుకు రవాణాపై అవకాశం మేరకు ఛార్జీలు పెంచాలి. నిత్యావసరాలపై తగ్గించాలి. ధనికులు, పెద్దపెద్ద వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలు ప్రోత్సాహకాలు తగ్గించాలి. ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలిగించే రీతిలో రైల్వేవ్యవస్థలో మార్పు చేస్తూ, మనదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వేలు భారతదేశ ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటుందని ఆశిద్దాం. ●



# టిడిపి మే డే విజయవంతం చేయండి

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపు



7లో

# నేను సైతం..

## ఓ చిన్నోడి సేవా కార్యక్రమం -ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం, మజ్జిగ పంపిణీ



విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

వేసవి తీవ్రంగా వున్న నేపథ్యంలో ఎండ త్రీవతను తట్టుకునేందుకు ఈస్ట్ పాయింట్ కాలనీలో వేంచేసిన శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలోని ఆలయం ట్రస్ట్స్, సభ్యులు అందరూ కలిసి విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు మిగతా 7లో

# జూన్ నాటికి టిడ్కో ఇళ్లు పంపిణీ

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఈ ఏడాది జూన్ నాటికి మొత్తం లక్ష టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు అందించేలా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఈమేరకు కార్యాచరణ రూపొందించిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఇప్పటికే 48 వేలకు పైగా గృహ ప్రవేశాలు జరిగినట్టు, రెండో విడతలో మరో 40వేల గృహ ప్రవేశాలు జరగనున్నట్టు తెలిపారు. అన్ని సదుపాయలతో పేదల ఇళ్ళు ముస్తాబవుతున్నాయని అన్నారు. సోషల్ మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలకు వెల్లడించారు.

**జగనన్న వసతి దీవెనతో 9.5 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి**

జగనన్న వసతి దీవెన పథకం కింద రాష్ట్రంలో 9,55,662 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా బుధవారం మిగతా 7లో

# డిఆర్‌సిలో చర్చించిన అంశాలపై అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

## ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి -వీధి లైట్లు పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి :ఆరోగ్య వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి విడదల రజిని

విశాఖపట్నం, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

జిల్లా సమీక్షా మండలి సమావేశంలో చర్చించిన ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్షా మండలి సమావేశం మంత్రి విడదల రజిని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముందుగా గత డిఆర్‌సిలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యల నివేదకపై చర్చించారు. తదుపరి జీవీఎంసీ కు చెందిన అభివృద్ధి పనులు వియంఆర్డిఏ జగనన్న హౌసింగ్ గృహ నిర్మాణ శాఖ ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ నాడు-





నేడు ప్రాధాన్యత భవనాలు ఆర్బీకేలు వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీస్ పాట్రోలింగ్ పెంచి యువత మిగతా 7లో

# శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీవిశ్వేశ్వర దేవాలయం పంచమ వార్షికోత్సవ మహోత్సవాలు

## -మహోత్సవాల్లో పాల్గొన్న దామా సుబ్బారావు దంపతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీవిశ్వేశ్వర దేవాలయం మాతృశ్రీనగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం పంచమ వార్షికోత్సవ మహోత్సవాలు ఈనెల 24 నుంచి 26వ తేదీ బుధవారం వరకు అత్యంత వైభవంగా జరిగాయి. తొలిరోజున సోమవారం ఉదయం 8 గంటలకు గోపూజ, పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. రెండోరోజు మంగళవారం సాయంత్రం 6 గంటలకుపార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం మూడో రోజు 26వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దామా సుబ్బారావు దంపతులు పాల్గొన్నారు.





## జిల్లా సమీక్షా మండలి సమావేశంలో

# గళం విప్పిన అవంతి



6లో

# డిఎస్పీల బదిలీలు



7లో

- విశాఖకు రానున్న ముగ్గురు ఏసీపీలు
- నార్త్ ఏసీపీగా శివరాంరెడ్డి
- హార్బర్ ఏసీపీగా మోజెస్ పాల్ను
- క్రైం జోన్ 2 ఏసీపీగా బి.సునీల్

# హత్యా ...? ఆత్మహత్యా....!

## గర్భిణి మహిళ అనుమానాస్పద మృతి

7లో

# దొంగలకు బేడీలు

- రెండు, నాల్గవ పీఎస్ పరిధిలో ముఖ ద్వారాలను విరగ్గొట్టి ఇళ్ల చోరీలు
- -పనిచేసిన కార్యాలయంలో చేతివాటం ప్రదర్శించిన క్లర్క్
- -దాహానికి నీళ్లడిగి బంగారు నగలు కాజేసిన కి'లేడీ'
- -రంగంలోకి దిగిన ఈస్ట్ క్రైమ్, పిఎంపాలెం క్రైమ్ పోలీసులు
- -చోరీ సొత్తు స్వాధీనం.. నిందితుల అరెస్ట్



7లో

# పాడేరు ఘాట్ యేసుప్రభు విగ్రహం మలుపు వద్ద ఘాట్‌లో దూసుకెళ్లిన కారు

- ముగ్గురు దుర్మరణం
- డ్రైవర్‌తో సహ భార్యాభర్తలు మృతి
- శోకసంద్రంలో కిలగాడ గ్రామం
- వంశపారపర్యంగా గంగమ్మతల్లి జాతర నిర్వహిస్తున్న మృతుడు చెండా సుబ్బారావు

పాడేరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

వంశపారపర్యంగా గంగమ్మతల్లి జాతర నిర్వహించి జాతర ముగించుకొని స్వగ్రామం ముంచంగిపుట్టు మండలం కిలగాడ నుంచి విశాఖపట్నం కారులో వెళుతున్న సమయంలో పాడేరు ఘాట్ యేసుప్రభు మలుపువద్ద కారు అదుపు తప్పి లోయలోకి దూసుకువెళ్లిన ప్రమాద సంఘటన లో ఇద్దరు సంఘటనా ప్రదేశంలో దుర్మరణం చెందగా తీవ్ర గాయంతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని పాడేరు ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స చేస్తున్న సమయంలో మృత్యువాతకు గురయ్యారు. ఈ ప్రమాద సంఘటనలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు మృతి చెందగా ఒకరి తీవ్రగాయాలు పాలు కావడంతో ప్రస్తుతం పాడేరు జిల్లా ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలు పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ముంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామనికి చెందిన చెండా సుబ్బారావు విశాఖపట్నం ఎల్ఐసిలో డివిజన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబంతో విశాఖ పెద వాల్తేర్‌లో స్థిరపడ్డారు. చెండా సుబ్బారావు వంశపారపర్యంగా కిలగాడ గ్రామంలో



ప్రతీ ఏడాది గంగమ్మ తల్లి జాతరను నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా వంశపారపర్యంగా నిర్వహిస్తున్న గంగమ్మతల్లి జారతను నిర్వహించడానికి ఈనెల 22వ తేదీ శనివారం తన భార్య మహేశ్వరితో కలిసి కిలగాడ గ్రామానికి వచ్చారు. ఆది, సోమ, మంగళవారాల్లో గ్రామ మిగతా 7లో

## వైసీపీ సీనియర్ నాయకులు

# పక్కి దివాకర్ అకాలమృతి



విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు బీసీ కమిషన్ సభ్యుడు పక్కి దివాకర్ గుండెపోటుతో బుధవారం మరణించిన విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విశాఖ జిల్లా పరిశీలకులు టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి దివాకర్ సతీమణిని ఫోన్‌లో పరామర్శించి ఒడిశా రాష్ట్రం పూరీ నుంచి ఆయన మృతదేహాన్ని విశాఖ రప్పించేందుకు అక్కడి అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు చేసిన వైవి సుబ్బారెడ్డి.

## ముందుగా వికసించిన

# మే పుష్పాలు



6లో

# జోరుగా సాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

## అడుగడుగునా మంగళ హారతులతో ఆహ్వానం పలుకుతున్న ప్రజలు : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



7లో



## తిప్పల అరుణమ్మకు డిప్యూటీ సీఎం ఘననివాళులు

గాజువాక, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



గాజువాక వర్తక సంఘం మాజీ అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు సతీమణి తిప్పల అరుణమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం పెదగంట్యాడ గ్రామంలోని వెంకన్నపాలెంలో వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప సభకు పలువురు ప్రముఖులు, రాజకీయనాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు హాజరయి నివాళులు అర్పించారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఈ కార్యక్రమానికి హాజరయి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పల కుటుంబంతో వారికున్న అనుబంధాన్ని గుర్తుకుచేసుకున్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటూ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, నాయకులు కేబుల్ మూర్తి, బోగాది సన్యాసిరావు, గొందేశి మహేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన బాలికల వసతి గృహం

గాజువాక, ఏప్రిల్26, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహం పున:నిర్మాణ పనులను స్దానిక కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి, వార్డు అధ్యక్షులు ఎన్వై నాయుడు, వసతి గృహ సిబ్బందితో కలిసి బుధవారం పర్యవేక్షించారు. గురువారం జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ చేతుల మీదుగా ప్రారంభానికి సిద్దంగా ఉండడంతో పనులన్నీ సక్రమంగా జరిగాయా లేదా విద్యార్దులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు సంపూర్ణంగా ఉండాలని వంశీరెడ్డి చెప్పారు.

## విజేతలకు బహుమతులు అందజేత

గాజువాక, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో మల్కాపురం శివారు ప్రకాష్‌నగర్ జీవీఎంసీ హైస్కూల్ విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మేఘన, తిలక్‌లకు బుధవారం జిల్లా మలేరియా సిబ్బంది, జీవీఎంసీ మలేరియా సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ అరుణకుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్దులకు క్విజ్, వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ ఏడాది కూడా జిల్లా మలేరియా అధికారిణి మణి ఆదేశాల మేరకు నోడల్ అధికారి నాగశ్రీను పర్యవేక్షణలో ఈ పోటీలను నిర్వహించనున్నారు. ఈ వ్యాసరచన పోటీల వలన విద్యార్దులలో దాగిఉన్న మేధోశక్తిని గుర్తించవచ్చన్నారు. మలేరియా వ్యాధి నివారణపై ప్రతీ ఒక్కరూ అవగాహన ఏర్పర్చుకొని కనీస వ్యక్తిగత జాగ్రత్తలు పాటించి తద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించాలని వారు కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు విజేతతో పాటు మల్కాపురం ఏరియా విభాగం హెల్త్ ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్, జిల్లా మలేరియా విభాగం హెల్త్ అసిస్టెంట్లు డి.రాజ్‌కుమార్, రోమాల వేణుబాబు, సూపర్‌వైజర్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ లావణ్యను మర్యాదపూర్వకంగా కలిసిన సీడీఓ వెంకటరమణ

గాజువాక, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



జీవీఎంసీ 58వ వార్డు కార్పొరేటర్ గులవిందల లావణ్యను కొత్త సీడీఓగా నియమించబడిన వెంకటరమణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు సేవలందించి బదిలీ అయిన తులసిని కార్పొరేటర్ లావణ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు గులవిందల లావణ్య, ఆర్పీలు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### పిహెచ్‌సీ వైద్య సిబ్బందితో జిల్లా క్షయ నివారణాధికారి విశ్వేశ్వరరావు నాయుడు

కొయ్యూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



క్షయవ్యాధి లక్షణాలు, వ్యాప్తి చెందేమార్గాలు, నిర్మూలనా చర్యలు తదితర అంశాలపై ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యసిబ్బందిపై ఉందని అల్లూరిసీతారామరాజు జిల్లా క్షయనిర్మూలనాధికారి టి.విశ్వేశ్వరరావు నాయుడు తెలిపారు. బుధవారం మండలంలోని విస్సాపేట ఆయన రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి, వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వివిధ పిహెచ్‌సిల పరిధిలో క్షయవ్యాధి పరిస్థితి వ్యాప్తిస్థితి, వ్యాధిగ్రస్తుల సంఖ్య, చికిత్స పొందుతున్నవారిసంఖ్య, వ్యాధినుండి నయమైనవారిసంఖ్య తదితర వివరాలను అడిగితెలుసుకున్నారు. క్షయవ్యాధిగ్రస్తులు అందుతున్న మందులు, చికిత్సవిధానాన్ని ఆరా తీశారు. వ్యాధిలక్షణాలు ప్రజలకు వివరించి, లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రులకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలియజేయాలని వైద్యసిబ్బందిని కోరారు. క్షయవ్యాధిగ్రస్తుల గుర్తింపు, చికిత్స కు తరలించడం, నివారణచర్యలపట్ల ఫీల్డు సిబ్బందితో ముఖ్యభూమికని ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా.సంపత్‌బాబు, డా.మనోజ్, సిహెచ్‌ఓ ప్రశాంత్‌కుమార్, ఎంపిహెచ్‌ఇఓలు, హెచ్‌వీలు, హెల్త్‌సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, తదితర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టాఫీసులో ఇక 'మహిళా సమ్మాన్ సేవింగ్స్' పథకం

### బ్యాంకుల కంటే అధికవడ్డీ- సబ్ పోస్టుమాస్టర్ కొక్కుల నరేష్ వెల్లడి

కొయ్యూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



స్త్రీలకోసం కేంద్రప్రభుత్వం పోస్టాఫీసులలో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అనే సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు సబ్‌పోస్టు మాస్టర్ కొక్కుల నరేష్ ఒక ప్రకటనలో కోరారు. స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ పథకం కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉంటుందని, ఏడాదికి 7.5 వడ్డీ (వడ్డీ) లభిస్తున్నారు. మొదటి ఏడాది తరువాత పెట్టుబడిలో 40 శాతం విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. కనీస పెట్టుబడి రూ.వెయ్యి నుండి రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని, అన్ని బ్యాంకులకంటే అధికవడ్డీ మహిళా సమ్మాన్ పథకం ద్వారా పొందవచ్చునని సబ్ పోస్టుమాస్టర్ కొక్కుల నరేష్ వివరించారు. రూ.5వేలు పెట్టుబడిపెడితే రెండు సంవత్సరాలకు రూ.801లు వడ్డీతో రూ.5801లు లభిస్తున్నాయి. పదివేల రూపాయలు పెట్టుబడికి రూ.1602 వడ్డీతో రూ.11,602 లు, రూ.50వేలకు రూ.8011 వడ్డీతో రూ.58,011లు, అలాగే రూ.1లక్షకు రూ.16,022లతో రూ.1,16,022లు, ఇక రెండులక్షల రూపాయలు పెట్టుబడి పెడితే రెండు సంవత్సరాల్లో రూ.32,044లతో కలిపి రూ.2,32,044లు పొందవచ్చునని సబ్‌పోస్టుమాస్టర్ కొక్కులనరేష్ వివరించారు. అందరికీ, అన్ని వర్గాల ప్రజలకు ఈ పథకం సౌలభ్యంగా ఉంటుందని, దీనిని అందరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## కంఠారం, యు.చీడిపాలెంలలో 'మలేరియా దినోత్సవం'

కొయ్యూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండలంలోని కంఠారం, యు.చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో మంగళవారం వైద్యసిబ్బంది వేర్వేరుగా మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. దోమల నియంత్రణతోనే మలేరియాను నివారించవచ్చునని, కావున ప్రతీఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని దోమలను నివారిస్తే యాధిగ్రస్తులు కానవచ్చని మలేరియాను నివారించినట్లు పుతుందని కంఠారం, యు.చీడిపాలెం పిహెచ్‌సిల వైద్యాధికారులు, వైద్యసిబ్బంది తెలిపారు. కంఠారంలో స్థానిక వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నగా, యు.చీడిపాలెంలో వైద్యాధికారి డా.జయప్రకాష్, ఎల్‌టి సత్తిబాబు, ఫార్మసిస్ట్ సురేంద్ర, హెచ్‌వీలు విజయలక్ష్మి, భూలోక్, ఎఎన్‌ఎంలు, ఇతరవైద్య సిబ్బంది పాల్గొని, మలేరియా నిర్మూలనపై నినాదాలు చేశారు.

## స్టేట్ లెవిల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎన్నికైన అనిల్ నీరుకొండ విద్యార్థులు

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



అనిల్‌నీరు కొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ సీఎం కప్ స్టేట్ లెవిల్ బాస్కెట్ బాల్ టోర్నామెంట్ పోటీలకు బి.టెక్ విద్యార్థి టి వెంకటవిశ్వాస్, ఆర్ మహతి కంప్యూటర్ సైన్స్ కళాశాల విద్యార్థులు వచ్చే నెల మే 1వ తారీఖు నుంచి 5వ తేదీ వరకు జరిగే పోటీలలో జరగబోయే స్టేట్ లెవిల్ బాస్కెట్ బాల టోర్నామెంట్ పోటీలకు ఎన్నియ్యారు. ఈ నేపథ్యంలో కళాశాల ప్రిని స్పాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ, హెచ్ఓడి ప్రొఫెసర్ ఎం రామకృష్ణమూర్తి, ఫిజికల్ డైరెక్టర్ కె వేణుగోపాల్ జరగబోయే పోటీలకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అమర్‌నాథ్

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరామపురంగ్రామ మాజీసర్పంచ్ వైఎస్సార్‌సిపి నాయకులు గంగిరెడ్ల వెంకటరమణ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రపరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ బుధవారం శ్రీరామపురం గ్రామానికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించి తమప్రగాడ సానుభూతి తెలియజేశారు. గంగిరెడ్లవెంకటరమణ చిత్రపటం వద్ద పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యవసాయసలహామండలిచైర్మన్ చిక్కాలరామారావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పలుగ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1కోటితో ఎంఎస్‌పేట రోడ్డు శంకుస్థాపన



పాయకరావుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఎంఎస్‌పేట సిసి రోడ్డుకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు శుక్రవారం శంఖుస్థాపన చేయనున్నారు. సుమారు 20ఏళ్ళకు పైగా అధ్వాన్నంగా ఉన్న ఈ రోడ్డుపై ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. ఎంతమంది ప్రజాప్రతినిదులు వచ్చినా ఈ రోడ్డును పట్టించుకోలేదు. గతంలో టిడిపి హయాంలో నిధులు మంజూరైనప్పటికీ రోడ్డుమాత్రం వేయలేక పోయారు. అధికారంలోనికి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ఈ రోడ్డును ఎలాగైనా నిర్మించాలని సంకల్పించింది. ఈ రోడ్డు నిర్మించేందుకు కాంట్రాక్టర్‌కూడా ముందుకు రావడంతో శుక్రవారం అత్యంత అధ్వాన్నంగా ఉన్న ఈ రోడ్డుకు శంకుస్థాపన చేసి రోడ్డుపనులు మొదలుపెట్టనున్నారు. మరోరెండు రోజుల్లో రోడ్డు శంకుస్థాపన చేస్తుందని తెలిసిన ఎంఎస్‌పేట ప్రజలు ఇన్నాళ్ళకు తమకష్టాలు తీరుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బొయిడి శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన అనిత

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



టిడిపి మాజీసిడిసి చైర్మన్ బొయిడిశ్రీను మృతిపట్ల టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత బుధవారం పాయకరావుపేట మండలం సత్యవరంలో గ్రామానికి విచ్చేసి శ్రీను కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనుమృతికి సంభందించిన వివరాలను కుటుంభసభ్యుల ద్వారా అడిగితెలుసుకున్నారు. శ్రీశైలంలో శ్రీను మృతిచెందినట్లుగా తెలుసుకున్న అనిత ఆవేదన వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు తదితరులు శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సింహాద్రి ఎన్టీపిసిలో కార్మికులకు డస్ట్ అలవెన్సు పెంచాలి

### సిఐటియు నాయకులు గణిశెట్టి



పరవాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

సింహాద్రి ఎన్టీపిసిలో పనిచేసే కార్మికులకు వెంటనే డస్టు అలవెన్సు పెంచాలంటూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ ఎన్టీపిసి యాజమాన్యంను డిమాండ్ చేశారు. బుధవారం ఎన్టీపిసి గేటువద్ద సిఐటియు కాంట్రాక్టు వర్కర్సు యూనియన్ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిశెట్టి మాట్లాడుతు ఎన్టీపిసి సింహాద్రిలో డస్టు అలవెన్సు విషయంను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టారని వెంటనే తగిన నిర్ణయంను తీసుకుని డస్టు అలవెన్సు పెంపుపై ఇక్కడి అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కార్మికులను మెడికల్ టెస్టుల పేరుతో వేధించడం మానుకోవాలని అన్నారు. కార్మికులకు ఇచ్చె ఐడి కార్డుల్లో ఎన్టీపిసి లోగో తొలగించడం అన్యాయమని అన్నారు. ఎన్టీపిసిలో పనిచేసే కార్మికులను అధికారులు చులకనగా చూస్తున్నారని ఇటువంటి పనులు మానుకోకపోతే అక్కడ పనిచేస్తున్న అధికారులకు తగిన బుద్ధి చెప్పడానికి అన్ని కార్మిక సంఘాలు ఏకం కావల్సి ఉందని అన్నారు. ఈ ధర్నాలో యూనియన్ అద్యక్షులు పిపి నాయుడు, ఉపాధ్యక్షులు గోవిందరాజు, వి అప్పారావు, బి కన్నంనాయుడు, ఎం లోవరాజు,కె నన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు టిడిపిలో చక్రం తిప్పాడు - నేడు అనాధ శవం అయిపోయాడు

### - సత్యవరం గ్రామంలో బొయిడిశ్రీను అంటే తెలియనివారులేరు
### - సిడిసి చైర్మన్ ఎంపీటీసిగా పనిచేసి చివరకు ఎవరికీ కనిపించకుండా అనాధ శవంగా బూడిదైపోయిన శ్రీను

పాయకరావుపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



వేలాదిమంది అభిమానులు వందలాదిమంది కుటుంబ సభ్యులు ఉన్న బొయిడిశ్రీను అంటే ఒక సత్యవరం గ్రామంలోనే కాదు పాయకరావుపేట మండలంలో కూడా తెలియని వారు లేరు. అలాంటి నాయకుడు నెలరోజుల క్రితం శ్రీశైలంలో ఒంటరిగా చనిపోతే శవాన్ని తీసుకువెళ్ళేందుకు ఎవరూ రాకపోవడంతో అనాద శవంగా గుర్తించిన పోలీసులు దహనసంస్కారాలు చేశారు. ఇంత బతుకు బతికి ఇంటి వెనకాల చావు అనే సామెతలా ఉంది. బొయిడిశ్రీను జీవితం 15ఏళ్ళ క్రితం తెలుగుదేశం పార్టీలో ఒక వెలుగు వెలిగాడు. సత్యవరం గ్రామంలో ఎంపీటీసిగా గెలుపొంది టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 2004 ముందు బొయిడిశ్రీను తాండవ చక్కెర కర్మాగారంలో సిడిసి చైర్మన్‌గా కూడా పనిచేశారు. ఆ సమయంలో సత్యవరం గ్రామంలోనే కాకుండా మొత్తం పాయకరావుపేట మండలంలో రాజకీయంగా చక్రం తిప్పారు. బొయిడిశ్రీను అంటే ఒకబ్రాండ్ ఇమేజ్ తెచ్చుకున్నారు. సుమారు 10ఏళ్ళ క్రితం బొయిడిశ్రీను భార్య అనారోగ్యంతో మృతిచెందడంతో అప్పటినుండి శ్రీను మనస్థాపం చెంది కాస్త రాజకీయాలకు దూరంగా ఉంటూ తెలుగుదేశం పార్టీలో అంటీ అంటనట్లు వ్యవహరించేవారు. 2019 ఎన్నికల్లో టిడిపి గెలుపునకు సత్యవరం గ్రామంలో కృషిచేసారు. టిడిపి ఓటమి తర్వాత పూర్తిగా అందరికీ దూరమై శ్రీశైలం వెళ్ళి ఒక ఆశ్రమంలో కాలక్షేపం చేస్తూ ఉండేవారు. సత్యవరం గ్రామానికి చెందిన చాలామంది ఆఆశ్రమానికి డొనేషన్లు ఇవ్వడంతో సత్యవరం గ్రామస్తులు ఎక్కువగా ఆశ్రమానికి వెళ్ళేవారు. ఒక్కోసారి అందరితో కలిసి వెళ్ళిన బొయిడిశ్రీను ఎక్కువగా ఒంటరిగా ఆశ్రమానికి వెళ్ళేవారు. ఇటీవల నెలరోజుల క్రితం అదేవిధంగా ఒంటరిగా శ్రీశైలం ఆశ్రమానికి శ్రీను వెళ్ళిపోయారు. శ్రీనుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీను ఆశ్రమానికి వెళ్ళిన నాలుగు, ఐదు రోజులకు డబ్బులు కావాలని కుమార్తెలకు ఫోన్‌చేసేవారు. కుమార్తెలు కూడా తండ్రికి డబ్బులు పంపించేవారు. ఈసారి తండ్రివెళ్ళి చాలారోజులు అవుతున్నా ఫోన్‌రాకపోవడంతో కుటుంభసభ్యులు ఆశ్రమం అలాగే స్నేహితులను విచారించారు. ఆశ్రమం వారు చెప్పిన సమాధానానికి స్నేహితులు చెప్పిన సమాధానానికి పొంతన ఉండకపోవడంతో కుటుంబ సభ్యులను అనుమానం వచ్చి శ్రీశైలం వెళ్ళారు. అక్కడ నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి తమతండ్రి ఫోటోలు చూపించి వివరాలు అడగడంతో నెలరోజుల క్రితం ఫోటోలో చూపించిన బొయిడిశ్రీను అనేవ్యక్తి మరణించాడని అతని శవాన్ని తీసుకువెళ్ళేందుకు ఎవరూ రాకపోవడంతో మూడు రోజులు చూసి తామే దహనసంస్కారాలు చేసామని చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు ఆవేదనతో రోదనలతో పోలీస్‌స్టేషన్ కన్నీటిపర్యంతమైంది. బుధవారం రాత్రి బొయిడిశ్రీను చనిపోయిన విషయం వాట్సప్ ఫేస్‌బుక్‌ల ద్వారా పాయకరావుపేట ప్రజలకు తెలిసింది. దీంతో టిడిపి కార్యకర్తలు నాయకులు ఓమంచి నాయకున్ని కోల్పోయామని ఆవేదన చెందారు. తెలుగుదేశం పార్టీగెలుపులో అవిశ్రాంతిపోరాటం చేసిన బొయిడిశ్రీను సేవలు తెలుగుదేశం పార్టీ ఏవిధంగా గుర్తించి ఆయనకు మండలంలో ఆయనలేని లోటుకు చిహ్నంగా ఏంచేస్తుందో బొయిడిశ్రీను మరణం పట్ల ఏవిధంగా స్పందిస్తుందో వేచిచూద్దాం. బొయిడిశ్రీను మరణం వెనుక అనేక అనుమానాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ఏవిధంగా స్పందిస్తుందో మరి.

## ముందుగా వికసించిన మే పుష్పాలు

చింతపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

అల్లూరి ఏజెన్సీలో మే పుష్పాలు కనువిందు చేస్తున్నాయి. ఏప్రెల్ చివరి వారం నుంచి మే నెలలో విరివిగా మే పుష్పాలు వికసించడం జరుగుతుందని అందుకే వీటిని మే పుష్పాలు అని పిలుస్తారని స్థానిక వైఎస్‌ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం పరిశోధన స్దానం ఉద్యాన శాస్త్రవేత్త డా.శివకుమార్ తెలిపారు. వాతవరణ పరిస్దితుల వలన గిరిజన ప్రాంతంలో మే పుష్పాలు పది రోజులు ముందుగానే వికసించి కనువిందు చేస్తున్నాయని తెలిపారు. దీనికి గల ప్రధాన కారణాలను ఆయన బుధవారం వివరిస్తూ ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరగటం, అకస్మాత్తుగా వర్షాలు కురవడం వల్ల ఏర్పడిన భిన్న వాతావరణం వలన గిరిజన ప్రాంతంలో పది రోజులు ముందుగానే మే పుష్పాలు వికసించడం జరుగుతుందన్నారు. మే పుష్పాల శాస్త్రీయ నామం స్కాడోసెస్ మల్టీప్లవర్. ఇవి విరివిగా ఆఫ్రికన్, మెక్సికో ప్రాంతాల్లో కనువిందు చేస్తాయి. మే పుష్పాలు ప్రధానంగా గిరిజన ప్రాంతంలో ఎక్కువగా ఈ మధ్యన కనిపించడం జరుగుతుందన్నారు. ఈ పుష్పాలను ఆకర్షణీయంగా కుండీలలోనూ, నేలపైన అందం కోసం పెంచుకుంటారన్నారు. గుండ్రంగా ఉండి 50 నుంచి 200 వరకు పుష్పాలు పూస్తాయన్నారు. కాండం పొడవు 15 నుంచి 20సెం.మీ. పొడవు ఉంటుందన్నారు.

## మారుమూల గ్రామాలలో పేద పిల్లలకు పలక బలపలు

## పెద్దలకు దుస్తులు పంపిణీ చేసిన జీకేవీధి పాస్టర్లు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్, అల్లూరు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ భూపతి కొయ్యూరు మండలంలో మారుమూల గ్రామమైన జెర్రిగోంది గ్రామంలో 40 బాల బాలికలకు పలకలు బలపాలు, పుస్తకాలు గ్రామంలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామం కొయ్యూరు మండలానికి జీకే వీధి మండలానికి మధ్యలో దూరంగా విసిరేసినట్టు ఉంటుందని గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, రోగాలు సంభవించినప్పుడు ఆసుపత్రికి వెళ్లాలన్న అంబులెన్స్ రాలేని పరిస్థితని అన్నారు. ఈ గ్రామంలో విద్యార్థుల చదువు కోసం పాస్టర్ భూపతి ఆధ్వర్యంలో నైట్ స్కూల్ ఏర్పాటు చేయటం జరిగింది. అధికారులు ప్రజాప్రతినిధులు ఈ గ్రామస్తులను దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## మాడుగుల జూనియర్ కళాశాలలో తగ్గుముఖం పట్టిన ఇంటర్ ఫలితాలు



మాడుగుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మాడుగుల జూనియర్ కళాశాలలో ఈ ఏడాది జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాలల్లో ఉత్తీర్ణత శాతం తగ్గుముఖం పట్టిందనీ చెబుతున్నారు. అందిన సమాచారం మేరకు మొదటి సంవత్సరం జనరల్‌కు చెందిన 123 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 26 మంది మాత్రమే ఉత్తీర్ణలై 21.14% శాతం మాత్రమే సాధించారు. ఒకేషనల్ విద్యార్థులు 108 మంది పరీక్షలు రాయగా 39 మంది ఉత్తీర్ణులై 36.11 శాతం సాధించారు. అలాగే జనరల్ సెకండ్ ఇయర్‌కి చెందిన 121 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 56 మంది ఉత్తీర్ణతై 46.28 శాతం, ఒకేషనల్ కు సంబంధించి 84 మంది పరీక్షలు రాయిగా 45 మంది ఉత్తీర్ణులై 53.57 ఉత్తిర్ణత శాతం సాధించారు. వీరిలో ఇంటర్ సెకండ్ ఇయర్‌కి చెందిన విద్యార్థులు దాడి శ్రీదేవి ఎంపీసీ 1000/978, పిల్లల అశ్విని బైపిసి 1000/ 880, కోడి నాని హెచ్‌ఈసి 1000/661, సేనాపతి భవాని సీఈసి 1000/775, మొల్లేటి మృదుల ఎంపిహెచ్ డబ్ల్యు 1000/947 మార్కులు సాధించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది మొదటి సంవత్సరం విద్యార్థుల పరీక్ష ఫలితాలు తగ్గుముఖం పట్టాయని చెప్తున్నారు.

## చోడవరం జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలు

చోడవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది జరిగిన ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలు వెలుపడ్డాయి. మొదటి సంవత్సరంలో 232 మంది విద్యార్థులు పరీక్షలకి హాజరవుగా వారిలో 34 మంది ఉత్తీర్ణులై 14.66% ఫలితాలు సాధించారు. అలాగే ఇంటర్ వృత్తి విద్య కోర్సులో మొదటి సంవత్సరం నుంచి 166 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 24.7% ఫలితం సాధించారు. ఇక ద్వితీయ సంవత్సరం ఇంటర్లో 354 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా వారిలో 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 26.27% ఫలితాలు సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సర వృత్తి విద్య కోర్సుల్లో 136 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా వారిలో 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 45.9 శాతం ఫలితాలు సాధించారు.

## జిల్లా సమీక్షా మండలి సమావేశంలో గళం విప్పిన అవంతి


భీమునిపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి విడదల రజని ముఖ్యఅతిథిగా విశాఖ జిల్లా సమీక్షా మండలి సమావేశం ఏర్పాటు చేశారు. గత రోజులు క్రిందట జరిగిన అసెంబ్లీ సమావేశాలలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నియోజకవర్గంకి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై దృష్టి సారించి త్వరతిగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో పెట్టారు. బుదవారం జరిగిన మండలి సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి విడదల రజని, జిల్లా కలెక్టర్‌తో జరిగిన సమీక్ష సమావేశంలో భాగగంగా భీమిలి నియోజకవర్గంలో గల సమస్యలపై అవంతి, గళం విప్పి త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారి దృష్టిలో పెట్టారు. అడవివరం ఏపిటిడిసి రోడ్డు పనులు నిర్మాణానికి అడ్డంకులను తొలిగించి పనులు ప్రారంభిం చాలని, తగరపువలసలో ప్రభుత్వ స్థలం కేటాయించడం జరిగింది. ఆర్టీసి కాంప్లెక్స్ త్వరతిగతిన పూర్తి చేయాలని పద్మనాభం మండలంలో అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్డు నిర్మాణం - పాండ్రంగిలో బ్రిజ్జి నిర్మాణం చేపట్టాలని, ఆనందపురం మండలం దబ్బంది - రామవరం - ముచ్చెర్ల - భీమన్నదొర పాలెం పంచాయితీలలో (7 గ్రామాలలో సెల్‌టవర్ లేక కమ్యూనికేషన్ పరంగా ఇబ్బందులు పడుతున్నారని, టవర్ నిర్మాణం చేపట్టాలని, తగరపువలస బాలికల డిగ్రీ కళాశాల నిర్మాణం చేపట్టాలని, పద్మనాభం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టాలని, మధురవాడలో కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల - భీమిలి మండంలంలో మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణాలు చేపట్టాలని కొమ్మాది రూరల్‌లో స్పోర్ట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని ఆనందపురం మండలంలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిండంతో పాటు చిన్న తరహా పారిశ్రామిక ఉపాధి అవకాశాలు కల్పించాలని నియోజకవర్గంలో జాతీయ రహదారిని, కలుపుకుంటూ బిటి రోడ్లు నిర్మాణం చేపట్టాలని, కాపులు ఉప్పాడ జీవియంసి 4వ వార్డు - భీమిలి మండలంలో ఏపిడిఎస్ మహాయాన బుద్దిష్ట్ సర్క్యూట్ నిర్మాణం చేపట్టాలని, ఎండాడలో కాపు సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, జీవిఎంసి 1వ పరిధిలో గల బంగ్లామెట్టలో ముస్లిం షాదీఖానా నిర్మాణం చేపట్టాలని, భీమిలి జీవియంసి 3వ వార్డులో ఎగువపేట లో స్థానిక మత్స్యకారులకు పట్టాలు ఇప్పించాలని, నియోజకవర్గం లో ఇళ్ళు పట్టాలు సమస్య విషయం కోర్టులో ఉంది వాటిని పరిష్కరించి వారికి ఇళ్లు పట్టాలు ఇప్పించాలని సానుకూలంగా స్పందించిన ఇన్‌చార్జ్ మంత్రి విడదల రజని జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు, త్వరతిగతిన పూర్తి చేసేలా చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున రావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, వాసు పిల్లి గణేష్, విఎంఆర్ డిఎ చైర్మన్ అక్కరమాని విజయ నిర్మల, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర పాల్గొన్నారు.

## చెత్త మీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండలం జగ్గంపేట పీకే గూడెం గ్రామంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు అయ్యన్న సాగారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభ నుండి మాట్లాడు తూ ఉత్తరాంధ్ర ప్రజల ఆస్తులను దోచుకోవడం కోసమే రాజధాని నాటకం ఆడుతున్నారని, జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి 20ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది బలహీన వర్గాలపై దాడులు, కక్షలు తప్పా రాష్ట్రంలో అభివృద్ధి లేదు అని అన్నారు. చివరికి చెత్త మీద కూడా పన్నువేసిన ప్రభుత్వం చెత్త ప్రభుత్వం అని అన్నారు.క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులను నట్టేట ముంచాడు. సొంతంగా ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీ కడుతుందని చెప్పి ఇంతవరకు రిజిస్ట్రే షన్ కూడా చేయించలేదు.ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందడం లేదు. టిడిపి ప్రభుత్వ హయాంలో డ్రిప్, ఇన్ పుట్ సబ్సిడీ, పంటనష్టపోతే సకాలంలో క్రాప్ ఇన్సూరెన్స్ జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రతిరైతుపైన సగటు రూ.2.5లక్షల అప్పుతో జాతీయ స్థాయిలో మొదటిస్థానంలో ఉన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక అన్నదాతలకు అండగా నిలుస్తాం, నష్ట పోయిన రైతాంగానికి ఆదుకుంటాం అని అన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. తాండవ కాలువ లీకేజీ అరికట్టలేని అసమర్థ ఎమ్మెల్యే అని అన్నారు. గ్రామాల్లో మనం చేసిన అభివృద్ధి తప్ప ఎక్కడ కొత్తగా చేసిన అభివృద్ధి కార్యక్ర మాలే కనిపించకుండా పోయాయని అప్పుడే నాలుగు సంవత్సరాల కాలం ముగిసిపోయిందని అయినా అభివృద్ధి చేయలేదని అన్నారు. మన కష్టాలు తీరాలన్న తెలుగుదేశం ప్రభుత్వం రావాలి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకోవాలని అన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ జడ్పిటిసి కరక సత్య నారాయణ, తాండవ ప్రాజెక్టు మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, నర్సీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ లాలం అచ్చిరాజు, నేతల విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు, నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎండిఓ....

నక్కపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక సచివాలయం పరిధిలో ఉన్న చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం పరిశీలించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త కనిపించడం తడి పొడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రానికి తరలించాలని ఆ విధంగా చైతన్య పరచాలని సూచించారు. ఆయనతోపాటు ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ పంచాయితీ కార్యదర్శి ఉన్నారు.

# టిడిపి మే డే విజయవంతం చేయండి

విశాఖపట్నం, ఏప్రిల్ 26,ప్రభాతవార్త



మేడే సందర్భంగా రాష్ట్ర టిఎన్టియుసి ఆధ్వర్యంలో గాజువాక లంకా మైదానంలో సాయంత్రం నాలుగు గంటలకు మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలతో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మే డే రోజు సాయంత్రం గాజువాక లంకా మైదానంలో రాష్ట్ర టిఎన్టియుసి ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు జరుగుతాయని రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విచ్చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పార్లమెంట్ ఇంచార్జి ఎం శ్రీభరత్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ టిఎన్టియుసి పార్లమెంట్ అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు, లెనిన్‌బాబు బండారు అప్పారావు నాగోతి శివాజీ వెంకన్న బాబు కోర్రాయి నాగార్జున దేవరపు అప్పలరాజు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం.....

5వ పేజీ తరువాయి

మజ్జిగ అల్పాహారం వంటివి పంపిణీ చేశారు. చిన్న బాలుడు సహితం వారితో కలిసి పోలీసులకు అల్పాహారం, మజ్జిగ, పండ్లు వంటివి వితరణ చేశారు. చిన్న వయస్సులో కూడా తన పెద్దమనసును చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం ట్రస్ట్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నాటికి టిడ్కో ఇళ్లు పంపిణీ

5వ పేజీ తరువాయి

ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఉన్నత విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 9.12.71 కోట్లు జమ చేశారని అన్నారు. ఉన్నత చదువులు చదువుతున్న పేద విద్యార్థులకు భోజన వసతి ఖర్చుల కోసం ఏటా రెండు వాయిదాల్లో జగనన్న వసతి దీవెన పథకం కింద జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు.

**గొప్ప విద్యావేత్తలను అందించిన ఏయూ:**

ఆంధ్రా యూనివర్సిటీ 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులకు నివాళులర్పింస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు. దేశాభివృద్ధికి తోడ్పాడు అందించే విధంగా ఈ గొప్ప విశ్వవిద్యాలయం వివిధ రంగాలలో ప్రముఖులను ఉత్పత్తి చేస్తుందని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీని ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దిన అలనాటి విద్యావేత్తల వారసత్వాన్ని ప్రస్తుత యాజమాన్యం కొనసాగించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈమేరకు విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు,సిబ్బంది మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేశంలో దాఖలు చేసు_న్న పేటెంట్లు పెంచడంపై దృష్టి సారించాలని విజయసాయిరెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం సందర్భంగా దినోత్సవం సందర్భంగా ఈ విషయంపై స్పందిస్తూ పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో పేటెంట్లు, పేటెంట్ల దాఖలు ఒక సబ్జెక్టుగా బోధించాలని సూచించారు. గత ఏడాది భారత్ 6500 పేటెంట్లు దాఖలు చేసిందని అన్నారు. అలాగే భారతీయ ఆవిష్కరణలకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.


# డిఆర్‌సిలో చర్చించిన అంశాలపై అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి


5వ పేజీ తరువాయి

పెడదారి పట్టకుండా నిరోధించాలన్నారు జిల్లా మొత్తం జల్లెడ పట్టాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు గావించాలన్నారు. ఈ విషయంపై సిటీలో విరివిగా ప్రచారం జరగాలన్నారు. వీధి లైట్లను మూడు నెలల లోగా ఏర్పాటు గావించాలని పారిశుద్ధ్యం కార్యక్రమాలు నిరంతరం జరపాలని అవసరమైన పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని జీవీఎంసీ కమిషనర్‌కు సూచించారు. జగనన్న కాలనీలలో ఇళ్ల పురోగతిపై చర్చించారు. కేజీహెచ్ లో వైద్య సేవలు మెరుగుపడ్డాయిని ఇంకా ఫోరెన్సిక్ ల్యాబ్ వద్ద ఖర్చుల కొరకు రూ. 5లక్షల నిధులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు క్రింద పాఠశాల భవనాలు, కాంపౌండు వాల్స్ రైట్ టు ఎడ్యుకేషన్ అములుపై చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున మాట్లాడుతూ సింహాచలం బిఆర్టీఎస్ రోడ్డు నిర్మాణానికి ఉన్న అవరోధాలను అధిగమించి పూర్తి గావించాలన్నారు. దీనికి సంబంధించి 900 మీటర్ల పరిధిలో భూమి సమస్య 1.1 కిమీలో స్ట్రక్చర్స్ గుర్తించామని వీరికి నష్ట పరిహారం త్వరలో పరిష్కరించబడుతుందని తెలిపారు. 4 నియోజకవర్గాలలో రోడ్ల పనులను గుర్తించి త్వరలో పూర్తి గావించాలని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. రోడ్లులో వీధిదీపాలు, మంచినీటి సమస్యలను పరిష్కరించాలన్నారు.భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వీధి లైట్లకు సంబంధించి టెండర్ల ప్రక్రియవేగవంతం చెయ్యాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు వీధి లైట్లకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్‌ను కేటాయించాలని కమిషనర్‌ను కోరారు. అనంతరం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 85, 87వ వార్డుల్లో వీధిదీపాలు తాగునీరు సమస్య అధికంగా ఉందని వెంటనే పరిష్కరించాలన్నారు. మున్సిపల్ నీటి కుళాయిలు విడుదల సమయాన్ని ఒక గంట పాటు పెంచాలని కోరారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఓల్డ్ సిటీలో పాడుపడిన ప్రియదర్శిని స్టేడియం భవనాన్ని పునర్నిర్మించాలని కోరారు. కనకమహాలక్ష్మీ దేవాలయం పరిసరాలను రోడ్డును విస్తరించాలన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ పై అంశాలను స్వయంగా పరిశీలించి అక్కడ సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలన్నారు.పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గంలో పలు రోడ్ల పనులు పెండింగులో ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలని కోరారు. సుజాతనగర్ లో పందుల సమస్యను పరిష్కరించాలన్నారు. వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాటాడుతూ ఆరిలోవ యూనివర్సిటీలో పలు చోట్ల రాత్రులలో యువకులు పలు అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పోలీస్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ మాట్లాడుతూ యు ఎల్ సి భూములలో ఇల్లు కట్టుకున్న వారు గతంలో ఇచ్చిన జీవోలో ఫీజులు చాలా అధికంగా ఉన్నందున ఇప్పుడు స్లాబ్ సిస్టం ద్వారా టైటిల్ డీడ్ పొందుటకు ప్రభుతవ ం అవకాశం కల్పించిందని అన్నారు. 150 చదరపు గజాల వరకు డీ పట్ట కల్పించి పది సంవత్సరాల తర్వాత పూర్తి హక్కులు కల్పిస్తారని అన్నారు. 150 నుంచి 300 చదరపు గజాల వరకు 15శాతం కాన్వేయన్స్ ఫీజుతో రిజిస్ట్రేషన్ చేయబడునని అదేవిధంగా 300నుంచి 500 గజాల వరకు 30శాతం 500చదరపు గజాలకు పైబడి ఉన్న స్థలాల్లో 100 కాన్వేయన్స్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. గతంలో పట్టాలు పొందిన వారు పట్టాల్లో సవరణలు పూర్తి హక్కులు పొందుటకు ప్రతి సచివాలయంలో ప్రత్యేక పోర్టల్ అందుబాటులో ఉంటుందని మే 25లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లాపరిషత్ చైర్పర్సన్ జె జుభద్ర, ఎంవి ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ వేపాడు చిరంజీవిరావు, డిసిఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్నతల్లి, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# పాడేరు ఘాట్ యేసుప్రభు విగ్రహం మలుపు వద్ద ఘాట్‌లో దూసుకువెళ్లిన కారు

5వ పేజీ తరువాయి





దేవత గంగమ్మ తల్లి పండుగను నిర్వంచారు.బుధవారం మధ్యాహ్నం కిలగాడ గ్రామం నుంచి విశాఖపట్నం ఎపి 31 ఈఆర్ 9743 నంబర్ గల తన కారులో భార్య మహేశ్వరితో పాటు భర్త చెండా సుబ్బారావు,అలాగే ముచంగిపుట్టు మండలం దుర్గాగుడా గ్రామానికి చెందిన సమరెడ్డి పూర్ణచందర్(38)తో విశాఖకు చెందిన డ్రైవర్‌తో కలిసి విశాఖ బయలుదేరారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో పాడేరు ఘాట్ యేసుప్రభు విగ్రహం మలుపువద్దకు రాగానే కారు బ్రేకులుఫెయిల్ అయ్యాయో?లేదా మలుపు వద్ద డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోయారో తెలియదుగానీ స్పీడుగా వెళుతున్న కారు మలుపు వద్ద ఉన్న రక్షణ గోడను,ఐరన్‌తో ఏర్పాటు చేసిన ఇనుప రాడ్ ను కూడా ఢీ కొని సుమారు వంద అడుగులు లోయలోకి కారు దూసుకెళ్తూ బోల్తా పడింది.దీంతో కారు నడుపుతున్న విశాఖపట్నం కంచరపాలెంకు చెందిన కాండ్రపుఉమామహేశ్వర్‌రెడ్డి డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ప్రమాదంలో కారు ఎయిర్ బెలూన్ ఓపెన్ అయినా డ్రైవర్ ప్రాణాలను కాపాడలేకపోయింది. ఈ ప్రమాదంలో కారు లోనుంచి బయటకు తుల్లిపోయిన ముంచంగిపుట్టుకు చెందిన చెండా మహేశ్వరి (50)అక్కడికక్కడే దుర్మరణం చెందగా చెండా సుబ్బారావు(55) కొన ఊపిరితో ఉండగా పాడేరు జిల్లా ఆస్పత్రికి 108 అంబులెన్స్‌లో తరలించి అత్యవసర చికిత్సలు అందిస్తుండగా మృతి చెందారు. కారులో ఉన్న ముంచంగిపుట్టు మండలం దుర్గాగూడ గ్రామానికి చెందిన సమరెడ్డి పూర్ణయ్య తీవ్ర గాయాలు తగలడంతో మృతి ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్సలు అందిసు_న్నారు.ఈయన పరిస్థితి ప్రస్తుతం పర్వాలేదని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో భార్యభర్తలు చెండా సుబ్బారావు,సమరెడ్డి మహేశ్వరి మృతి చెందటంతో కిలగాడ గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. కారు లోయలో పడిన సమయంలో విశాఖ నుంచి ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి సర్పంచ్ నరసింగరావు,టీచర్ రాజుపడాల్ పాడేరు వస్తుండగా ప్రమాదాన్ని గమనించి లోయలో పడిన కారులో ఇరుక్కున్న చెండా సుబ్బారావును, పూర్ణయ్యలను బయటకు తీసి అంబులెన్స్‌లో అత్యవస చికిత్సలకు తరలించినా చెండా సుబ్బారావు మృతి చెందడం బాధాకరం.ఇదిలా ఉండగా వీరు గానీ ఈ ప్రమాదాన్ని చూడక పోతే లోయలోకి పడి ఉన్న కారులో వారంతా మృతి చెందేవారని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కారు ప్రమాదం సంఘటనపై పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు హుటాహుటినా సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.డ్రైవర్ మృతదేహాన్ని,మహిళ మహేశ్వరి మృతదేహాన్ని బుధవారం రాత్రి జిల్లా ఆస్పత్రి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు.



# దొంగలకు బేడీలు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో టూటౌన్, ఫోర్త్ టౌన్, పీఎంపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడిన నేరస్తులను క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీటికి సంబంధించిన వివరాలని బుధవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్స్ డిసిపి నాగన్న వివరాలను తెలియ జేశారు.

**ఇళ్ల చోరీల నేరస్తుడు అరెస్ట్ ..**

విశాఖ నగరంలోని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ఇళ్ల చోరీలకు పాల్పడిన నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాటిచెట్లపాలెం, సంతోషిమాత దేవాలయం ప్రాంతంలోని ఈ నెల 24వ తేదీ రాత్రి సదరం సురేష్(59) అన్నయ్య ఇంట్లోకి గుర్తు తెలియని ముద్దాయి ఇంటి ముఖద్వారం తాళం విరగ్గొట్టి లోపలి ప్రవిసించాడు. బెడ్‌రూమ్‌లో వున్న బీరువా విరగ్గొట్టి, అందులో వున్న సుమారు 186.5 గ్రాముల బంగారు వస్తువులను దొంగిలించి పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అలాగే గత ఏడాది జులై 11న న్యూకాలనీ, వెంకటేశ్వర కాలనీకి చెందిన కలగ లక్ష్మి (45) ఇంట్లోకి గుర్తు తెలియని ముద్దాయి ఇంటి ముఖద్వారం తాళం, బీరువా విరగ్గొట్టి దొంగతనానికి పాల్పడ్డాడు సుమారు 3 తులాల బంగారు వస్తువులను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఫోర్త్ టౌన్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 25న రైల్వే క్వార్టర్స్, డిఆర్ఎం కార్యాలయం వెనుక వైపు, సౌత్ జైలు రోడ్ ప్రాంతంలో నివాసముండే బలగ వెంకటరమణ మూర్తి(41) ఇంట్లోకి గుర్తు తెలియని ముద్దాయి ప్రవేశించి బీరువాలో సుమారు 400 గ్రాముల వెండిపూజ సామాగ్రి దొంగిలించాడు. బాధితుడు టూటౌన్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ మేరకు క్రైమ్స్ డిసిపి జి.నాగన్న, ఏ.డి.సి.పి. (క్రైమ్స్) డి.గంగాధరం, సీసీఎస్ ఎడిసిపి డి.సూర్యశ్రావణ్ కుమార్ ఉత్తర్వుల మేరకు ఈస్ట్ క్రైమ్స్ సిఐ వి.విసి.ఎం.ఎర్రంనాయుడు తన బృందంతో రంగంలోకి దిగి దొంగతనాలకు పాల్పడిన ఒమ్మి గ్రామం, రాజాం మండలం, శ్రీకాకుళం జిల్లాకు చెందిన రైల్వే న్యూ కోలనీలో నివాసం ఉంటున్న నల్ల స్వాతి కుమార్ అనే నేరస్తుడ్ని శ్రీ సూర్య జంక్షన్, దొండపర్తి ప్రాంతంలో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాలు ఒప్పుకున్నాడు. నేరస్తుడు ప్లంబర్ పనులతో పాటుగా పార్ట్ టైమ్ ఎలక్ట్రీషియన్, ఏసీ ఇన్‌స్టాలేషన్ హెల్పర్‌గా పని చేస్తూ దొంగతనాలకు పాల్పడినట్టు విచారణలో తేలింది. ఈ మేరకు నేరస్తుడి నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన నేరస్తుడు అరెస్ట్ ..**

పని చేసిన చోటే చేతి వాటం ప్రదర్శించి తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన నేరస్తుడిని ఫోర్త్ టౌన్ క్రైమ్ పోలిసులు అరెస్ట్ చేశారు. సీతమ్మపేట, గురుద్వార ప్రాంతానికి చెందిన బండారు రవి(26), అతని భాగస్వామి గట్టిరెడ్డి నాయుడు శంకరమఠం రోడ్డు వద్ద సువర్ణ సింబల్ ఎస్టేట్‌ల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 17న సుమారు రాతిరి 8 గంటల సమయంలో తమ ఆఫీసు డెస్క్‌లో రూ.9 లక్షల 5వేలు నగదు ఉన్న బ్యాగ్‌ని ఉంచారు. మరుసటి రోజు ఆఫీసుకు వచ్చి చేసుకోగా నగదుకనిపించలేదు. దీంతో ఆఫీసులో పనిచేస్తున్న క్లర్క్ వంటకు సూర్యనారాయణపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో డబ్బులు దొంగలించి నట్లు క్లర్క్ వంటకు సూర్యనారాయణ ఒప్పుకోవడంతో అతనివద్ద నుండి చోరీసొత్తును స్వాధీనం చేసుకొన్నారు.

**దాహానికి మంచి నీళ్లు అడిగి దొంగతనం...**

దాహానికి నీళ్లు కావాలంటూ నమ్మించి దొంగతనానికి పాల్పడిన ఓ మహిళను పిఎంపాలెం క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 24వ పి.ఎమ్.పాలెం, సప్తగిరి కాలనీ, క్రికెట్ స్టేడియం ఎదురుగా ఓ ఇంట్లో నివాసం ఉండే అయ్యల సోమయాజులు సుబ్బలక్ష్మి సాయంత్రం 5గంటల సమయంలో స్నానంకి వెళ్లే ముందు తన బంగారు ఆభరణాలను హాల్‌లో ఉన్న టేబుల్ పైన ఉంచింది. స్నానం అనంతరం ఆమె ఇంటికి ఎవరో తెలియని మహిళ వచ్చి త్రాగే నిమిత్తం మంచి నీళ్లు అడిగింది. ఈ మేరకు ఆమె వంట గదిలోకి వెళ్లి నీరు తెచ్చే లోగా ఆ మహిళా టేబుల్ పైన పెట్టిన బంగారు ఆభరణాలు తీసుకొని పారిపోతుండం గమనించింది. వెంటనే ఆ మహిళాను పట్టుకోవడానికి ప్రయత్నించగా నేరస్తురాలు తప్పించుకొని పరారైంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిఎంపాలెం క్రైమ్ రమేష్ తన బృందంతో రంగంలోకి దిగి బుధవారం అయ్యప్ప నగర్ రోడ్, కొమ్మాది ప్రాంతంలో మహిళా దొంగ పెట్రోల్ బంక్ దరి, కొమ్మాది ప్రణవ్ అపార్ట్మెంట్‌లో వాచ్‌మేన్‌గా పనిచేస్తున్నపత్తి దుర్గ (26)ను అదుపులోకి తీసుకొన్నారు. ఆమె నుండి 75 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా ముద్దాయి గతంలో చేసిన నేరాల వివరాలు అడుగగా తాను 2022వ సంవత్సరం ఏప్రిల్ నెల రెండవ వారంలో ఒకరోజు తాను నివసిస్తూ పని చేస్తున్న అపార్ట్‌మెంట్ 3వ ఫ్లోర్‌లో ఒక ఫ్లాట్‌లో ఇంటికి వాటర్ కెన్ వేయుటకు వెళ్లగా ఆ ఇంటి ఓనర్ భార్య బాత్రూంలో ఉండటం గమనించి ఇంటి బెడ్‌రూంలో హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న సుమారు 85 గ్రాములు బరువుగల బంగారు వస్తువులయిన బంగారు చైన్ పెండెంట్‌తో గలది-1, బంగారు నెక్లెస్-1 దొంగిలించినట్లు ఒప్పుకొంది. ఆ బంగారు వస్తువులను కూడా రికవరీ చేసి నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు ముద్దాయి పత్తి దుర్గ కూలి పనులు చేసుకుంటూ తన భర్త కూలి పనులపై వచ్చే ఆదాయం తన కుటుంబ పోషణకు సరిపడకపోవడం, అలాగే విలాసవంతమైన జీవితం పట్ల ఆకర్షితురాలై, తనతండ్రి అనారోగ్యం నిమిత్తం సుమారు 9 లక్షలు బయటి వ్యక్తుల వద్ద అప్పు చేయడం, ఆ అప్పులను తీర్చాలనే ఉద్దేశంతో దొంగతనాలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించింది.

# డిఎస్పీల బదిలీలు

## విశాఖకు రానున్న ముగ్గురు ఏసీపీలు -నార్త్ ఏసీపీగా శివరాంరెడ్డి -హార్బర్ ఏసీపీగా మోజెస్ పాల్ను : క్రైం జోన్-2 ఏసీపీగా బి.సునీల్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా భారీగా డిఎస్పీల బదిలీలు జరిగాయి. ఏపీ వ్యాప్తంగా 77 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ మంగళవారం రాత్రి డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్లగా ఒకే స్థానంలో పని చేస్తున్న వారికి స్థాన చలనం కలిగించారు. డిఎస్పీల బదిలీలలో భాగంగా నార్త్ ఏసీపీగా పాలకొండలో పని చేస్తున్న శివరాంరెడ్డిని, హార్బర్ ఏసీపీగా గుంటూరులో పని చేస్తున్న మోజెస్ పాల్ను, క్రైం జోన్-2 ఏసీపీగా బి.సునీల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం నార్త్ ఎసిపిగా పని చేస్తున్న చుక్కా శ్రీనివాసరావును హెడ్క్వార్టర్స్ రిపోర్ట్ చేయాలంటూ ఆదేశించారు. అలాగే, హార్బర్ ఏసిపిగా ఉన్న శిరీషను నెల్లూరులోని డీటీసీ కేంద్రానికి బదిలీ చేశారు.

# హత్యా... ఆత్మహత్య ..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఎక్కడో అదృశ్యమైన గర్భిణీ మహిళ విశాఖ నగర సాగర తీరానికి విగత జీవిగా కొట్టుకొచ్చింది. ఆ మహిళ మృతదేహం అత్యంత దారుణంగా ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్కే బీచ్, వైఎంసిఏ సమీపంలోఈ ఘటన బుధవారం వెలుగుచూసింది. మృతదేహం ఇసుకలో కూరుపోగా కేవలం ముఖం మాత్రమే బయటకు కనిపిస్తోంది. సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మహిళ గాజువాక నడుపూరికి చెందిన స్వాతిగా గుర్తించారు. నడుపూరునకు చెందిన స్వాతికి పెళ్ళి ఏడాదయ్యింది. ఐదు నెలల గర్భిణీ అని సమాచారం. కనిపించకుండా ఉండటానికి ముందు భర్తతో ఫోన్లో మాట్లాడినట్టు తెలుస్తుంది. మంగళవారం సాయంత్రం స్వాతి ఇంట్లోంచి బయటకు వెళ్లినట్టు, రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగానే స్వాతి ఆర్కేబీచ్లో పోలీసులకు శవమై కనిపించింది. స్వాతి మృత దేహం అర్ధనగ్నంగా కొట్టుకొచ్చిన తీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వాతిడ్ని హత్య చేసి ఉంటారా..? లేదా ఆత్మహత్య చేసుకొందా..? అనే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు స్వాతి ఇంట్లోంచి బయటకు ఎందుకు వెళ్లింది..? బయటకు వెళ్లాక ఎవర్ని కలిసింది అన్న కోణంలో కూడా దర్యాప్తు సాగుతుంది. పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# టర్నర్ చౌల్ట్రి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు


## -అదనపు ఎస్పీ శ్రావణి నేతృత్వంలో రికార్డులను పరిశీలించిన బృందం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా సబ్-రిజిస్టర్, తహశీల్దార్ కార్యాలయల పై ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏసీబీ 14400 కాల్ సెంటర్, ఏసిబి యాప్‌కి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు రంగంలోకి దిగి సోదాలు నిర్వహించారు. అందులో భాగంగా విశాఖలోని వన్ టౌన్, టర్నర్ చౌల్ట్రిలో గల జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో బుధవారం రాత్రి ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అదనపు ఎస్పీలు షకీలా భాను, శ్రావణి ల ఆధ్వర్యంలో నిర్వహించిన సోదాల్లో ఏసీబీ బృందాలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అడిషనల్ ఎస్పీ శ్రావణి మీడియాతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేశామని తెలిపారు. అదనపు ఆదాయం, అనధికార వ్యక్తుల గుర్తింపు ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ సోదాల్లో ఏసీబీ సీఐలు శ్రీనివాస్, కిశోర్, విజయకుమార్, ప్రేమ్‌కుమార్, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు పేదలకోసం నిర్మించిన గృహాలను పంపిణీ చేయలేని మంత్రి అమర్నాథ్

## టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు



అనకాపల్లి. ఏప్రిల్ 26,ప్రభాతవార్త

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు బహుళ అంతస్తులు, భవనాలు కట్టి ఇవ్వాలని కొరియన్ టెక్నాలజీతో, టిడ్కో కంపనీ ద్వారా సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో 2520 గృహాలు చంద్రబాబునాయుడు మంజూరు చేయించడం జరిగిందని, మంజూరైన గృహాలకు లబ్దిదారులు దరఖాస్తులను జివిఎంసి కమిషనర్ హౌసింగ్ పిడి సంబంధిత అధికారులు అఖిలపక్ష నాయకులు సమక్షంలో భారీ సమావేశం ఏర్పాటుచేసి, లబిదదారులను ఎంపిక చేసి గృహానికినెంబర్లు వేసి బాండ్లను పంపిణీ చేశారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళు పూర్తయిన చంద్రన్న కట్టించిన గృహాలను ఎంపికైన లబ్దిదారులకు పంపిణీ చేయలేని అసమర్థ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంత్రిగా పదవులు వెలగబెట్టడం కాదు,పేదలకోసం పనిచేయాలని, పేదప్రజల సొమ్ముతో రంగులుపార్టీ రంగులు వేసుకోవడం కాదని, సొమ్మొకడిది-సోకొకడిది అన్నారు. ఈ రాష్ట్రానికి అసమర్థముఖ్యమంత్రి నియోజక వర్గానికి సత్తురూపాయి. మంత్రి పేదవాళ్ళ గృహాలు దగ్గర కూడా వైసిపి నేతలు రాజకీయాలా? ఆనాటి లబ్దిదారులకు ఇల్లులు అందచేసే వరకు పేదల పక్షాన జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒక ఉద్యమాన్ని చేపడతామని నాగజగదీశ్వరరావు హెచ్చరించారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలే... సత్తా చాటారు...

## ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఊహించని ఫలితాలు

నక్కపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల్లో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో ఊహించని ఫలితాలు సాధించారు. ప్రధానంగా బాలికల్లో ఊహించని ఫలితాలు సాధించి మరోసారి సత్తా చాటారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించగా, కేజీబివి బాలయోగి రెసిడెన్షియల్ కళాశాలల్లో నువ్వా, నేనా అన్నట్టు ఫలితాలు వచ్చాయి. ఏపి రెసిడెన్షియల్‌ల్లో అప్పన్న అరుణ ఎంపీసి రెండో సంవత్సరంలో 962 మార్కులు మొదటి ఇంటర్ ఎంపీసీలో 380 మార్కులు, బైపీసీలో ఎస్.మీనాక్షి, 968/1000 మార్కులు, మొదటి ఇంటర్ బైపీసీలో 405/440కి సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ శారదా అభినందించారు. ఇదిలా ఉండగా నక్కపల్లి జూనియర్ కళాశాలల్లో ఎంపీసీ-2లో కురందాసు వరలక్ష్మి (డిఎల్‌పురం) 922 మార్కులు, బైసిపి-2లో 914/1000 మార్కులు సాధించగా సిఈసీలో కె.స్వప్న 894, 2 హెచ్ఈసీలో సిరిపల్లి మేరీ 864 మార్కులు సాధించారు. కేజీబీవిలో ఊహించనివిధంగా ఫలితాలు దక్కాయి. సిహెచ్ పావని, 976/1000 మార్కులు బైపీసీలో రాగా మొదటి బైపిసి వై. విజయలక్ష్మి 410/440 మార్కులు సాధించగా వారిని ప్రిన్సిపాల్ త్రివేణి, ఉపాధ్యాయులు అభినందించారు. జూనియర్ కళాశాల అనకాపల్లి జిల్లాలో ఫలితాలు విషయంలో రెండవ స్థానం సంపాదించడం సంతోషంగా ఉందని శైలజా (ప్రిన్సిపాల్) తెలిపారు.

**ఆదర్శ కళాశాలల్లో అదుర్స్...**

ఎస్.రాయవరం మండలం తిమ్మాపురం ఆదర్శ కళాశాలల్లో ఊహించని విధంగా బాలికలదే పైచేయి అనిపించుకున్నారు. ప్రిన్సిపాల్ నల్లపురాజు రామరాజు స్థానిక విలేకరులకు తెలిపారు. మొదటి ఎంపిసిలో గొంతిరెడ్డి సౌజన్య 460/470, గంటా సాయి ఉషా 457/470, గుద్దాడ ఝాన్సీ 455/470 మొదటి బైపీసీలో గుంటిబోయిన లిఖిత 421/440, రెండో సంవత్సరం ఎంపీసీలో చీకట్ల వాసు 961/1000, అతిరెడ్డి సాయిపవన్ 938/1000, మనబాల శ్రీవిజయ 929/1000 సాధించగా బైపీసీలో మాత్రం నక్కపల్లికి చెందిన శ్రీశైలపు ఇంద్రావతి 923/1000 సాధించారని తెలిపారు. ప్రత్యేక కళాశాలల్లో ఊహించని ఫలితాలు చేరాయి. నక్కపల్లి మండలం పెదతీనార్లకు చెందిన మేరిగి భారతి 978/1000 సాధించి కళాశాలల్లో ఢంకా మ్రోగించగా, కోనేటి సత్య (బైపీసీ) 976, తంగెళ్ల దుర్గాభవానీ 970, తామడ వెంకటలక్ష్మి ఎంపిసిలో 967, భమరాజు శిరీష ఎంపీసీలో 949, పెంటకోట జీవనజ్యోతి ఎంపిసిలో 929లు రాగా, మొదటి సంవత్సరంలో తామర్జి స్వాతి ఎంపిసిలో 454, విసరపు మధు ఎంపిసిలో 423, బి.పూజిత బైపిసి 408 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ రాము అభినందించారు.

# పక్కి దివాకర్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

పక్కి దివాకర్ మృతి పట్ల మంత్రి అమర్నాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు, వైసీపీ సీనియర్ నాయకుడు పక్కి దివాకర్ ఆకస్మిక మృతి గుడివాడ అమర్నాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పక్కి దివాకర్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని, తనకు అత్యంత సన్నిహితమైన దివాకర్ లేరన్న విషయాన్ని నమ్మలేకపోతున్నానని అమర్నాథ్ అన్నారు. దివాకర్ ఆత్మ శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అమర్నాథ్ కోరారు.

# దేవదాయ శాఖలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతి

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

దేవదాయ ధర్మాదాయ శాఖలో పనిచేసు_న్న ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతి లభించింది. వారిని గ్రేడ్-3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు గానియమిస్తూ ఆ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి పొందిన వారిలో ఎర్నిమాంబ దేవస్థానంలో పనిచేస్తున్న పి.మురళీమోహనరావు, చిన్నవాల్తేరులోని శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో పనిచేస్తున్న జి.గంగారావు ఆలియాస్ బాబురావు, అనకాపల్లి దేవస్థానంలో పనిచేస్తున్న ఎస్ శ్రీనివాసరావులు ఉన్నారు. వారిని విశాఖపట్నం లేదా అనకాపల్లి జిల్లాలో నియమించే అవకాశాలు ఉన్నాయి. పదోన్నతి పొందిన ఉద్యోగులు బుధవారం దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత, సహాయ కమిషనర్ కె శిరీషలను మర్యాద పూర్వకంగా కలిశారు.

# నేడు సినీ సంగీత విభావరి

జగదాంబ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

సాయిశ్రీ స్వర సంగీత సేవాసంస్థ ఐదో సినీ సంగీత విభావరిని ఘంటసాల, బాలు, సుశీల తదితర గాయనీ, గాయకులు ఆలపించిన మధుర గీతాలతో 'ఈవేళలో నీవుఏం చేస్తు ఉంటావో' పేరిట ట్రాక్‌సాంగ్స్ 3 గంటల నిర్విరామ సినీ సంగీత విభావరిని ఈనెల 27వ తేదీ సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5.30 గంటలకు నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎం.ఆశామధు, కోశాధికారి ఎం.సత్యనారాయణ తెలిపారు. సంగీత ప్రియులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.

# జోరుగా సాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

## అడుగడుగునా మంగళ హారతులతో ఆహ్వానం పలుకుతున్న ప్రజలు

గాజువాక, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

జీవీఎంసీ 60వ వార్డులో మంగళ, బుధవారాల్లో గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమం జోరుగా సాగింది. అడుగడుగునా మంగళహారతులతో ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, ఎంఎస్ఎంఇ డీసీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ హాజరయ్యారు. వార్డు పరిధిలోని బర్మాకాలనీలో గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి అధికారులతో మాట్లాడి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసిన 2024లో సీఎం జగనన్నే అని అన్నారు. కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, నాయకులు బద్రీనాథ్, నమ్మి శ్రీను, సంతోష్, గుల్లల అప్పలరాజు, నేవీ అనిల్, గోవిందరాజులు, స్పందన బాబూరావు, టి.సంపత్‌కుమార్, కామాక్షి, వరలక్ష్మి, లక్ష్మణ్, గృహసారథులు, ఇతర కన్వీనర్లు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ఎండగట్టాలి

మాకవరపాలెం ఏప్రిల్ 26 ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మాకవరపాలెం మండలంలో సిపిఐ,సిపిఎం పార్టీల అధ్వర్యంలో కరపత్రాలు పంపిణిచేసారు. బుధవారం మండల కేంద్రం మాకవరపాలెంలో బిజెపిపాలనలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడమే కాకుండా రైతు వ్యకిరేక చట్టాలను తీసుకురావడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. నల్ల చట్టాలు వలన రైతు పండించే పంటకు గిట్టుబాటుధర లేకుండా చేసి వ్యవసాయ రంగాన్ని నాశనం చేసిందని వారు తీవ్రస్థాయిలో విమర్శించారు. పెట్టుబడిదారులకు రాయితీలు అందజేస్తూ సామ్యాన్య ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపడం అన్యాయమన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ఎండకడుతూ ఏప్రిల్ 28న నర్సీపట్నంలో జరిగే మహా భహిరంగసభకు ప్రతీ ఇక్కరూ హాజరవ్వాలని పిలుపు నిచ్చారు. సి.పి.ఐ,సిపిఎం పార్టీలు సముక్తంగా నిర్వహించే ప్రభుత్వం విధానాలు వ్యతిరేక సభకు జయప్రధం చేయాలని ప్రజలను చిరువాపాస్తులను వారు కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలుపర్తి తాతబ్బాయి సిపిఎం జిల్లా కమిటి సభ్యులు డి.సత్తిబాబు కార్యక్రమంలో సిఐటియు నాయకులు బత్తుల రవిశేఖర్ సిపిఐ,సిపిఎం నాయకులు నల్లబల్లి శ్రీరామూర్తి వంటాకుల భవాని బంగారు సత్యన్నారాయణ గీతా కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# రాజకీయ పార్టీలు అధికారుల అనుమతితోనే ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి

మాకవరపాలెం ఏఫ్రిల్ 26 ప్రభాతవార్త

గ్రామాల్లో రాజకీయపార్టీ సభలు సమావేశాలు పేరిట విచ్చల విడిన ఏర్పాటుచేస్తున్న ఫ్లెక్సీలపై ప్రత్యే దృష్టి సారించాలని స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు తెలిపారు. బుదవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ అధ్యక్షతన గ్రామపంచాయితీ కార్యధర్శులు గ్రామరెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్సై గ్రామస్థాయి అధికారులకు పలు సూచలను చేసారు. గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టాను సారంగా ఏర్పాటుచేయడం వలన అక్కడ నివసించే ప్రజలకు అసౌకర్యం కలుగుతుందన్నారు. అడ్డగోలుగా ఫ్లెక్స్ లు ఏర్పాటుచేయడం వలన గ్రామాల్లో ఉద్రుక్తపరిస్ధితులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. దీని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఎటువంటి రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటుచేసని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాజకీయపార్టీ సభలు,సమావేశాలకు ఏర్పాటుకు ఫ్లెక్సీలు పెట్టాలంటే అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై తెలిపారు. ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు సమావేశం అనంతరం తొలగించే భాధ్యత ఏర్పాటుచేసినవారికే ఉంటుందన్నారు. అంతకు ముందు ఎంపిడిఓ అరుణశ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటుచేసిన గ్రామస్థాయి అధికారులకు తెలియజేసేలా అధికారులే ముందుగా వారికి సమాచారం అందజేయాలన్నారు.కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయితీలు కార్యదర్శులు గ్రామ రెవిన్యూ అధికారులు హాజరయ్యారు.

## శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా పైలా విరాళం



మాడుగుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం చీడికాడ గ్రామంలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైల ప్రసాదరావు జాతర నిమిత్తం రూ.50 వేలను విరాళంగా అందజేశారు. ఈ సంద ర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడు గుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్య దర్శులు, సర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్ష కార్య దర్శులు ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు యువత పాల్గొన్నారు.

## గ్రామాలను ఖాళీ చేయించే రోజునే కటాఫ్ డేట్‌గా పరిగణించాలి

### సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ




వి.ఆర్.పురం, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న ముంపు గ్రామాల్లోని యువతి, యువకులకు గ్రామాలు ఖాళీ చేయించే రోజునే కటాఫ్ డేట్‌గా పరిగణించి, ఆ రోజుకు 18సం.లు నిండిన యువతీ, యువకులకు ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి చెల్లించాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు. మోదీకు హఠావో - దేశ్‌కు బచావో (మోదిని దించండి - దేశాన్ని కాపాడండి) అనే నినాదంతో సిపిఐ, సిపిఎం ఉమ్మడి కార్యాచరణలో భాగంగా ఈ నెల 14 నుండి 30 వరకు జరప తలపెట్టిన ప్రచార భేరి పాదయాత్ర 13వ రోజుకు చేరింది. బుధవారం ప్రచార భేరి చొక్కనపల్లి గ్రామంలో సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజికి సంభందించి 2017సం.లో కట్ ఆఫ్ డేట్ ప్రకటించటం వల్ల అర్హులైన ఎందరో యువతి, యువకులు ప్యాకేజి కోల్పోతున్నారని, ఫలితంగా వారు రోడ్డున పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అన్యాయం చేస్తుందని, అందులో భాగంగానే బోయవాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారన్నారు. ప్రభుత్వం ముంపు గ్రామాలు కాలు ఖాళీ చేయించే వరకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తోడంరాజు, మాజీ సర్పంచ్ బాబమ్మ, పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, గుండిపూడి లక్ష్మణ రావు, చల్లా హజరత్, నాళ్ళారపు చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలి : సిపిఎం




విఆర్ పురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం కనీస మౌళిక సదుపాయాలైన కల్పించాలని, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, గిరిజన సంఘం సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డిలు డిమాండ్ చేశారు. సిపిఎం ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా సిపిఎం బృందం బుధవారం చిన్నమట పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని దర్భలంక, సున్నంమట్కా, వెంకంపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఉపాది పనులు చేస్తున్న కూలీలను వారు పలుకరించారు. ఈ సందర్భంగా సంబంధిత గ్రామాల గిరిజనులు తాగునీరు, రోడ్లు, కరెంటు సమశ్యలను చెప్పుకొని వాపోయారు. గిరిజనులను ఉద్దేశించి చిన్నబాబు మాట్లాడారు. గత మూడు సంవత్సరాల నుండి దర్భలంక, సున్నంమట్కా గ్రామంలోని నీటి సమస్యపై అదికారులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఇంటింటికి తిరిగి వైసిపి నేతలు సిఎం జగన్ స్టికర్లు అతికించటం కాదని, మారుమూల గ్రామాలకు వెళ్ళి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించాలని చిన్నబాబు హితువు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వడ్లాది రమేష్, మడకం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మాజీ శాసనసభ్యులు ముర్ల ఎర్రయ్యరెడ్డి సేవలు చిరస్మరణీయం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

భద్రాచలం మాజీ శాసన సభ్యులు, ముర్ల ఎర్రయ్య రెడ్డి సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. వి.ఆర్.పురం మండలం, జీడిగుప్ప వాసి, భద్రాచల మాజీ శాసన సభ్యులు ముర్ల ఎర్రయ్య రెడ్డి 25వ వర్ధంతి వేడుకలు, ఆయన తనయుడు రమేష్ రెడ్డి అధ్యక్షతన బుధవారం భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రయ్య రెడ్డి చిత్రపటానికి నేతలు పూల మాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సాగిన వర్ధంతి సభలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, ఆదివాసి సంఘాల నేతలు, సామాజిక వేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. రెండు పర్యాయాలు భద్రాచలం శాసన సభ్యులుగా ప్రజలకు నిస్వార్థ సేవలందించిన ఎర్రయ్య రెడ్డి, గిరిజన, గిరిజనేతర, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై రాజీలేని పోరాటాలు చేశారని వక్తలు కొనియాడారు. ఆదిమ జాతులకు ప్రాంతీయ స్వపరిపాలన కావలని నినదించి, పోరాడిన మొదటి ఆదివాసి ఉద్యమ నాయకులు ఎర్రయ్య రెడ్డి అని నేతలు గుర్తుచేశారు. వారి స్మారక విగ్రహాన్ని భద్రాచలంలో నిర్మించాలని సభానంతరం తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తిప్పని సిద్దులు, పాకాల దుర్గా ప్రసాద్, సింగ్ నరసింహారావు, మచ్చా వెంకటేశ్వర్లు, బండారు తిలక్, ఎస్‌కే అజీమ్, వి.ఆర్.పురం జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, కెచ్చెల దేవి, కోట దేవదానం, చిచ్చడి శ్రీరామమూర్తి, పూనెం వీరభద్రం, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపి ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదు


### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



చింతపల్లి, ఏప్రిల్26, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని పాడేరు శాసనసభ్యులు ఎమ్ఎల్ఏ భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం గొందిపాకల గ్రామ సచివాలయం పరిధిలో గాదుగొయ్యి, బద్దిమెట్ట, చిక్కుడు బట్టి గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగన్, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాలను ఆమె నిర్వహించారు. 264 గడపలను ఎమ్ఎల్ఏ సందర్శించారు. గడప గడపకూ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గృహ యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. ప్రభుత్వ పాలనపైనా గ్రామ వాలంటీర్ వ్యవస్థ పైనా సర్వే నిర్వహించారు. ప్రజా సమస్యలను అడిగి అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రయత్నించారు. ఆర్థిక విషయాలతో ముడిపడి వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కొన్ని చోట్ల తమ గ్రామాలకు రహదార్లు సదుపాయం ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నతాధికారులతో చర్చించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రతి గ్రామానికి రహదారి సదుపాయం ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి పేద, మధ్య తరగతి ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అవే ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వానికి అండగా నిలిచే పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఏమైనా చేయడానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పేదలకు అండగా నిలవాలని, వారి పురోభివృద్ధికి, ఆర్థిక వెసులుబాటుకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతోనే కష్టమైనా జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. ఎంత కష్టమొచ్చిన ఈ జగనన్నకు అండగా నిలబడ్డ వారి కోసం వెనకడుగు వేయబోరని స్పష్టం చేశారు. ప్రజలంతా జగనన్నకు అండగా నిలిచారన్న ధైర్యంతోనూ, మనోబలంతోనూ ముందుకు నడుస్తున్నారని వారి అండ ఉన్నంత కాలం వైఎస్సార్‌సీపీ ప్రభంజనానికి ఢోకా ఉండబోదని పేర్కొన్నారు. చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కోరాపు అనూష దేవి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు మోరి రవి, అరకు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాంగి గుణ బాబు, మండల కన్వీనర్ తిరుపతి, ఎంపీటీసీలు తాంబేలి మోహనరావు, పొట్టిక లోవరాజు, జర్తా రుత్తు, సర్పంచ్ సమిడి గోపాల్, వైఎస్ఆర్‌పి నాయకులు బెన్న స్వామి, బెన్నబాబు, వి.రాజారావు, శెర్రికి పొట్టయ్య, జనకని రామారావు, జనకని రాంబాబు, మాతే రాజు, జనకుని చిన్నబాలయ్య, గెమ్మిలి గంగరాజు, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ జల్లిరవి పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం



హుకుంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

వైసీపీ జగన్ ప్రభుత్వం బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ మార్చి 24న అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వ్యతిరేకంగా బుధవారం జరిగిన మండల సర్వసభ సమావేశంలో ఎంపీపీ కూడా రాజుబాబు ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ్యులందరూ ముక్తకంఠం తో మద్దతు పలికారు. ఈ కార్యక్రమం సంద ర్భంగా పలువురు సర్పంచులు ఎంపీటీసీలు మాట్లాడుతూ మండలంలో రహదారులు పిటిసిలు 35 కేజీలు కార్డులు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పోడు భూమి పట్టాలు సాగునీరు, కరెంటు, డ్రైనేజ్, ఆర్టీసీ బస్సు సేవలు ఆ రోడ్లు తదితర సమస్యలు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న సర్వసభ సమావేశంలో అధికా రులు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూడా రాజుబాబు మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం మూడు నెలలకు ఒకసారి జరుగు తున్న సర్వసభ సమావేశానికి పూర్తిస్థాయి నివేదికతో అధికారులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు జెడ్పిటిసి రేగమ్మచ్చలింగం వైస్ ఎంపీపీ సూడుపల్లి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లిన బాలుడు మృతి



హుకుంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

సరదాగా ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం ఉద్రుత వాతావరణం సృష్టించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ సమీపాన జరుగుతున్న జాతీయ రహదారి 516 నిర్మాణ పనుల్లో భాగంగా పంట పొలాల్లో గత రెండు రోజులకు కురుస్తున్న భారీ వర్షాలతో నీటితో నిండి ఉన్న గుంతల్లో మజ్జి జ్ఞాన దీపిక్(11) అనే విద్యార్థి ఈతకు దిగి మృత్యువాత పడ్డాడు. మంగళవారం కొంతమంది స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లాగా జ్ఞాన దీపిక(11) సుమారు ఐదు అడుగుల లోతున్న ప్రదేశంలో దిగి పోగా అది చూసిన స్నేహితులు తమ ఇళ్లకు పారిపోయారు. ఎంతకు తమ కుమారుడు ఇంటికి రాకపోగా గ్రామంలో వెతక సాగారు అదే కాక పక్క గ్రామాల్లో జరుగుతున్న జాతరకు వెళ్లి ఉంటాడని అక్కడ కూడా వెళ్లి వెతక సాగారు. అయితే హైవే రోడ్‌లో వర్షపు నీరు నిండి ఉన్న ప్రదేశంలో విద్యార్థి బట్టలు ఉండటం గమనించిన గ్రామస్తులు నీటి ఎక్కువగా ప్రదేశంలో వెతక సాగారు. బాలుడు ఆచూకీ దొరకడంతో మృతదేహాన్ని బయటకు తీశారు. బాలుడు మృత్యువాత పడటానికి హైవే అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆరోపిస్తూ ప్రజా సంఘాలు నాయకులు ఆందోళనకు దిగారు. విద్యార్థి మృత్యువాత విషయం తెలుసు కున్న అరకు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సైతం హైవే అధికారులు తీరును తప్పుపట్టారు బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరిగే వరకూ వెనక్కు తగ్గ ప్రసక్తేలేదని బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భీష్మించుకొని కూర్చున్నారు. బాధితకుటుంబం న్యాయం కోసం పాడేరు కలెక్టర్ కార్యాలయం ముందు మృతదేహాన్ని తీసుకు వెళ్లేందుకు సన్నహాలు చేస్తుండగా ఇంతలో పాడేరుఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేకవర్మ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును వివరాలను అడిగి తెలు సుకున్నారు. హైవే అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ముందుగా దహన సంస్కరణ నిమిత్తం రూ.50వేలు ఇప్పిస్తామని తరువాత 3,50,000 ఇవ్వడం జరుగుతుందని ఒప్పం దం కుదుర్చుకుని హామీ ఇవ్వడంతో ఆందోళన చేస్తున్న ప్రజా సంఘ నాయకులు శాంతించి ఒప్పుకో వడం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రహదారి పనులు జరుగుతున్న ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పంట పొలాల్లో ఉన్న నీరును బయటకు పోయే విధంగా చర్యలు చేపట్టాల ని కోరగా తప్పక హైవే అధికారులతో మాట్లాడి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం నుండి ఎటువంటి పారితోషకం వచ్చిన వారికి అందేటట్టు ప్రయత్నిస్తానని తెలిపారు. ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం 9 ఏళ్ల పరిపాలనపై ప్రజాయాత్ర



పాడేరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షన జరిగింది. ఈ నెల 24 గుంటూరులో బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకులు సమావేశంలో పార్టీ సూచించిన కార్యక్రమలు 100వ ఎపిసోడ్ మాక్‌కీ బాత్ 30వ తేదీన, బూత్ స్వశక్తి కారణ యోజన, మే నెల 6 నుండి 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనపై సర్జసిటీ గ్రామాల్లో పర్యటన చేసి తయారు చేయుట, మే నెల 15 నుండి జూన్ 15 వరకు నరేంద్రమోదీ ప్రభుత్వం 9 ఏళ్ల పరిపాలన పై ప్రజా యాత్ర చేసి ప్రసారం చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు బూత్ స్థాయి కార్యక్రమలు చేసి పార్టీ అభివృద్ధికి దోహదపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాలకు జాతీయ పార్టీ, రాష్ట్ర నాయకులు పాల్గొని పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణా, రాఘవేంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు సరభ వేమన్నబాబు, జిల్లా కోశాధికారి ఆనంద్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు తంగుల సత్యవతి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు పాంగి కొండబాబు, జిల్లా విస్తరక్ పవన్, మండల నాయకులు నాగేశ్వరరావు, అబులు, నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న వసతి దీవెన రూ.7.25 కోట్లు ఆర్థిక సహాయం విడుదల : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు ఏప్రిల్ 26,ప్రభాతవార్త

జిల్లాలో 7550 మంది తల్లుల ఖాతాలకు రూ.7 కోట్ల 25 లక్షల 42 వేల జగనన్న వసతి దీవెన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం అనంత పురం జిల్లా శింగనమల నియోజక వర్గం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నార్పల వేదికగా జగనన్న వసతి దీవెన ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుండి ప్రత్యక్ష ప్రచారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో వినూత్నమైన మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. ప్రభుత్వ అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. జిల్లాలో 5545 మంది గిరిజన విద్యార్థులకు రూ. 5కోట్ల 35 లక్షల 12,500లు, 314 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.29లక్షల 22 వేలు, 500, 1228 మంది బిసి విద్యార్థులకు రూ.1కోటి 16 లక్షల 60 వేలు, 128 మంది ఇబిసి విద్యార్థులకు రూ.12లక్షల 25 వేలు, 280 మంది కాపు విద్యార్థులకు రూ.26లక్షల 97 వేల 500, తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. 10 మంది క్రిష్టియన్ మైనారిటీ విద్యార్థులకు రూ.1 లక్ష, 45 మంది ముస్లిమ్ మైనారిటీలకు రూ.4 లక్షల 25 వేలు జమ చేసారని చెప్పారు. లబ్దిదారులకు మెగా చెక్కును పంపిణీ చేశారు.

### చదువు పేదరిక నిర్మూలనకు దోహదం

రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మట్లాడుతూ చదువు పేదరిక నిర్మూలనకు దోహదపడుతుందన్నారు. విద్యారంగంలో వినూత్నమైన విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయన్నారు. విద్యా దీవెనకు తోడుగా జగనన్న వసతి దీవెన పథకం అమలు చేస్తున్నామన్నారు. మీరు చదవండి చదివించే బాధ్యత జగనన్నదని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని, మల్లిఖార్జున రావు, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, ఎంపిపి ఎస్.రత్నకుమారి, చింతలవీధి సర్పంచ్ సీతమ్మ, సూపరింటెండెంట్ శ్రీనివాస రెడ్డి, పలువురు తల్లులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి


### బీ.ఎం.ఎస్ జిల్లా కన్వీనర్ బొట్టా రమణ డిమాండ్




పాడేరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

కార్మికులకు కనీస భద్రత ప్రభుత్వం కల్పించాలని భారతీయ మజ్దూర్ సంఘం జిల్లా కన్వీనర్ బొట్టా రమణ డిమాండ్ చేశారు. బుధవారం పలు కార్మిక సమస్యలపై పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యలపై సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అనంతరం బిఎంఎస్ జిల్లా కన్వీనర్ బి.రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్నా కార్మికులకు కనీసం వేతనం కాకుండా, జీవన వేతనం (ఒక కుటుంబం బ్రతకడానికి కావాల్సిన వేతనం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశం మొత్తం ఒకే జాతీయ కార్మిక విధానం అమలు చేసి దేశంలో ఉన్న కార్మికులకు న్యాయం చెయ్యాలని భారత ప్రధానమంత్రికి బిఎంఎస్ అరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నేతలు జగదీశ్వర్, ప్రసాద్ రావు, సత్యనారాయణ, నాగభూషణం, బాలాజీ పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ పథకాలు పక్కాగా అమలు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు ఏప్రిల్ 26,ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు కల్పించాలని సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి దివ్యాంగుల సంక్షేమ, స్వయం సహాక పథకాలు అమలుపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వికలాంగ పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల పథకాలు అమలు పర్యవేక్షణకు సమస్యల పరిష్కారానికి ప్రతి శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ఆదేశించారు. అనంతగిరి, అరకువ్యాలీ మండలాల్లో సదరం క్యాంపులు నిర్వహించాలని సూచించారు. దివ్యాంగులకు మెరుగైన వైద్య సేవలందించే విధంగా వైద్య సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. వికలాంగుల హక్కులు, చట్టాలు పకడ్బంధీగా అమలు చేయాలన్నారు. బడిబయట ఉన్న దివ్యాంగ పిల్లలను బడిలో చేర్పించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిఇఓను ఆదేశించారు. బడి బయట ఉన్న పిల్లల గురించి మట్లాడేటప్పుడు విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు గురించి చర్చించాలని చెప్పారు. బీమా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల డేటా సేకరించాలని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జె.మాధవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూడి ఐడి కార్డులు జారీ చేస్తుందన్నారు. గ్రామ సచివాలయాలు, మీ సేవా కేంద్రాలు ద్వార ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని చెప్పారు. ఈ కార్డులు అన్ని విధాల విభిన్న ప్రతిభావంతులకు ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం దివ్యాంగుల యుడిఐడి గుర్తింపు కార్డుల పొందు విధానంపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా, పాడేరు రంపచోడవరం పిఓలు వి.అభిషేక్, సూరజ్ గనోరే, జిల్లా వైద్యాధికారి డా.జామాల్ బాషా, డిఇఓ సలీమ్ బాషా, ఇఇ పిఆర్ కె.లావణ్య కుమార్, పిడి డిఆర్‌డి వి.మురళి, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, ఎల్.డి.ఎం.రవితేజ, శ్రేయా ఫౌండేషన్ ప్రతినిధి డా.ఉష తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



యలమంచిలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీలో 13,14 వార్డుల్లో వారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఇంటింటి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు చైర్‌పర్సన్ రమకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త తదితర నేతలు అధికారులతో కలిసి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు వార్డుల్లో పర్యటించారు వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుండి ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ప్రజలకు వివరిస్తూ నిర్వహించారు. అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ నేడు సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా వాలంటీర్ వ్యవస్థను సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తమ విధి నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా విధి నిర్వహణలో ఉండాలని కన్వీనర్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు తన సొంత నిధులతో బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, డిఈ వీరయ్య ఎలమంచిలి పట్టణ ఎస్సై పాపి నాయుడు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు త్రినాథ్, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు వైసిపి నాయకులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దృష్టికి లో వోల్టేజి సమస్య.. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



యలమంచిలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ధర్మవారం వీధిలో తరుచూ విద్యుత్ అంతరాయం ఏర్పడం తరచూ లో వోల్టేజీ విద్యుత్ సమస్యతో సతమతమవుతున్న ఆ ప్రాంత వాసులకు గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించినప్పుడు స్థానికులు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజుకి దృష్టికి తీసుకువచ్చారు తక్షణం ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను పిలిపించి తక్షణమే ఈ ప్రాంతంలో వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాన్స్‌ఫార్మార్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆదేశాలనుకున్న అనుగుణంగా విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మార్ ఏర్పాటు చేయడంతో బుధవారం ఎమ్మెల్యే వివి రమణమూర్తి రాజు ట్రాన్స్‌ఫార్మార్‌ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ ప్రాంతవాసులు ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్నారని మాటించారంటే మాట తప్పరని ఇదే నిదర్శనమని ఆ ప్రాంతవాసులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త ఎంపీపీ బోదుపు గోవింద్ కొట్టారు. కొండబాబు, యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షులు దొర విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్



యలమంచిలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ డిసిహెచ్ఓ శ్రావణ్ కుమార్ బుధవారం సందర్శించారు. ప్రభుత్వ వైద్యాధికారుల చాంబర్లను తనిఖీ చేసి ప్రైవేటు ల్యాబ్లకు చెందిన బుక్స్ ఉండడంతో వెంటనే వీటిని తీసివేయాలని డాక్టర్లను ఆదేశించారు. ప్రైవేట్ ల్యాబ్ లకు సంబంధించిన ఎటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండకూడదని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కనీసం మంచినీటి సదుపాయం కూడా అందజేయలేని పరిస్థితుల్లో అధికారులు సిబ్బంది ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క ఎండలు అధికంగా ఉన్నాయని ఇంత తెలిసినా మీరు అంత బాధ్యతగా ఎందుకు వ్యవహరించలేకపోతున్నారంటూ ప్రభుత్వ వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రోగులకు పెట్టే మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూశారు. రోగులకు మంచి ఆహారాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించిన ప్రకారంగా పెట్టాలని సూచించారు. మహిళా వార్డును పురుషులు వార్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం



యలమంచిలి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతగా మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో అం దరూ సహకరించాలని కోరారు. అనంతరం సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని వెలిగిన రెండు రోజుల వరకు ఎదుగుతున్నాయని తర్వాత ఆగిపోతున్నాయని వీటిని పట్టించుకోవటం లేదని తెలిపారు. దీనిపై సత్వరం చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో వీధి కుక్కలు బెడద అధికంగా ఉందని రాత్రుల సమయంలో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. దీనిపై కూడా సత్వరము చర్యలు తీసుకో వాలని కోరారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ గుప్తా మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో ప్రధానంగా ప్రక్క గ్రామాల నుండి యలమంచిలి వచ్చిన వారికి ప్రధాన సమస్యగా ఉందని సులబ్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేయాలని కౌన్సిల్లో తెలిపారు. వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్ తమకుమారి దీనిపై డిఈ టౌన్ ప్లానింగ్ అధికారులను స్థల సమీకరణ చేసి సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు గుప్త కౌన్సిలర్లు, డిఈ వీరయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

యలమంచిలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త


యలమంచిలి పట్టణంలో సన్యాసమ్మ చెరువు దగ్గర నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రమాకుమారి మున్సిపల్ అధికారులకు తొందరగా ఇది పూర్తి చేయాలని సూచించారు. వాకింగ్ ట్రాక్‌ను పటిష్టంగా నిర్మించాలని పనిలో నాణ్యత ఉండాలని సూచించారు. యలమంచిలి మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత పట్టణంలో మొట్టమొదటిసారిగా మార్నింగ్ ట్రాక్ నిర్మిస్తున్నట్లు దానికి అనుగుణంగానే చుట్టూ ఉన్న ప్రాంతాన్ని మొక్కలతో ఆహ్లాదకరంగా ఉండేటట్లు చూడాలని మున్సిపల్ అధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాధవధార తదితర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఏపిఈపీడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్-11 ఎన్ఎస్‌టిఐ విభాగంలోని అన్ని 11కెవి ఫీడర్‌లో నిర్వహణ పనుల కోసం శుక్రవారం 28న ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం1గం.ల వరకు మాధవధార వుడా కాలనీ, కనక మహాలక్ష్మి టెంపుల్ రోడ్ శ్రీ శాంతి ల్యాండ్ మార్క్ ఏరియా, విజేత మార్కెట్ ఏరియా, మాధవధార, అంబేద్కర్ కాలనీ, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతం, కనక దుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్, మాధవధార, గాయత్రీ విద్యా రోడ్, జనతా గ్యారేజ్ జంక్షన్, గ్యాస్ గోడాన్ జంక్షన్, సాకేతపురం, వినోద్ నగర్, విమాన నగర్, కాకాని నగర్, అంబేద్కర్ నగర్, సాయి నగర్, జాకీర్ హుస్సేన్ నగర్, పార్వతి నగర్, జర్నలిస్ట్ కాలనీ, గాంధీ నగర్, అంబేద్కర్ కాలనీ, గంగా గోదావరి అపార్ట్‌మెంట్, అప్పయ్యనగర్, రాజీవ్ నగర్, గాంధీ నగర్, మహాత్మా కాలనీ పార్క్, వంశీ నగర్, జిఐఎస్ ఏరియా, వుడా అపార్ట్‌మెంట్స్, పాత కరాసా, కొత్త కరస, కళింగ నగర్ సీతన్న గార్డెన్స్, నరసింహా నగర్, ఎంఎన్ఆర్ పార్క్, విద్యా నగర్, లాన్సమ్ అపార్ట్‌మెంట్స్, దుర్గాపురం, శాంతి నగర్, జ్యోతి నగర్, ఈపిఎఫ్ ఆఫీస్ ప్రాంతం, ఆర్ అండ్ బి జంక్షన్, మర్రిపాలెం వుడా లేఅవుట్, లక్ష్మీ నగర్, మహత్ కాలనీ, రామన్న కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ డివిజన్, జోన్-2 బి.కె. నాయుడు తెలిపారు.

## ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీసేయాలని సిపిఐ డిమాండ్



చోడవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రోజుకు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణీకులు వెళుతున్న ముఖ ద్వారం మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం, ఫీజు బాక్స్ కిందకి వేల పడుతున్నా విద్యుత్ అధికారులు ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అక్కడ వ్యాపారం చేసుకుంటున్నా వ్యాపార స్తులతో విద్యుత్ అధికారులు లంచాలు రూపంలో బేరసారాలు ఆడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీయకుండా చోద్యం చూసున్నారు. విద్యుత్ అధి కారులు ఈ మధ్య కాలంలో లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులు పట్టుబడిన అధికారులకు ఇటువంటి భయం కూడా లేకుండా ఉన్నారు. కనీసం ప్రయాణీకులు ఇబ్బంది పడకుండా విద్యుత్ అధికారులు స్పందించిన పరిస్థితి కనబడడం లేదు. ఎవరికైనా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాదం జరిగితే దానికి విద్యుత్ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందని వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని లేక పోతే సిపిఐ, ప్రయాణీకులు ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడి చేయవలసిన అవసరం ఏర్పడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపలి అప్పలరాజు అన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంఎల్‌సి సురేష్‌బాబు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రెండో సారి ఎంఎల్‌సిగా ఎన్నికయిన డాక్టర్ సురేష్ బాబు తొలిసారిగా జిల్లాకు మంగళవారం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపద్యంలో బుధవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన కలిసి పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో మొయిద ఎంపీటీసీ పెనుమత్స సంతోష్‌కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా ఎమ్మెల్యే బొత్స జన్మదిన వేడుకలు



**గజపతినగరం, ఏప్రిల్26 (ప్రభాత వార్త) :**
ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య 60వ జన్మదిన వేడుకలు బుధవారం పార్టీ కార్యాలయంలో వేడుకగా జరిగాయి. పార్టీ నాయకులు ఈ ఏడాది ప్రత్యేకంగా చేపట్టిన ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య జన్మదిన వేడుకలు పండగ వాతావరణాన్ని తలపించాయి. సుమారు 8 వేల మంది ఈ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చాలు, దుస్సాలువలు, గజమాలలతో ముంచెత్తారు. ముందుగా ఆయన తన సతీమణితో కలిసి స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన 60 కేజీల కేక్‌ను కట్ చేశారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖరరావు, ఎమ్మెల్సీలు ఇందుకూరి రఘురాజు, పెనుమత్స సురేష్ బాబు, జిల్లా క్రికెట్ సంఘ కార్యదర్శి నారాయణ మూర్తి రాజు, ప్రభూజి రాజు, పిరుబండి జైహింద్ కుమార్ ప్రత్యేకంగా వచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజవర్గ పరిధిలోని ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే అప్పల నరసయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేడుకల్లో హాజరైన నాయకులు, కార్యకర్తలకు, అధికారులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

### సామాన్యులకు అధునాతన కార్పొరేట్

## వైద్య సేవలు అందించడమే లక్ష్యం



**విజయనగరం, ఏప్రిల్26 (ప్రభాత వార్త) :**
సామాన్యులకు అధునాతన కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని తిరుమల మెడికోవర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కె.తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు. తిరుమల ఆసుపత్రిలో కార్డియాక్ విభాగం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం తిరుమల మెడికోవర్ హాస్పిటల్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ ఎంతమందికి శస్త్ర చికిత్సలను నిర్వహించారనే గణాంకాలను వివరించారు. పేద ప్రజలు తిరుమల మెడికోవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అన్ని కార్డియాక్, కార్డియోథొరాసిక్ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్డియోథొరాసిక్ విభాగం డాక్టర్ కరుణాకర్ పాడే మాట్లాడుతూ గుండెకు సంబంధించి అందుబాటులో మధునాతన వైద్య సేవలను వివరించారు. సీనియర్ కార్డియాలజిస్ట్ డా.శరత్ కుమార్ పాత్ర కార్డియోథొరాసిక్ సర్జరీల రకాలను వివరించారు. విత్ వాల్వ్, డివైస్ క్లోజర్, మృదులాస్థి, మృదులాస్థి, పంప్, డబుల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్, ప్రొస్థెటిక్ రింగ్‌తో వాల్వ్ రిపేర్, ప్రొస్థెటిక్ రింగ్ లేకుండా వాల్వ్ రిపేర్, పోస్ట్ ఆంజియోప్లాస్టీ, ఎవి ఫిస్టులామణికట్టు, ఎవి ఫిస్టులా ఎల్‌బో తదితర శాస్త్ర చికిత్సల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఐసీయూ ఇన్‌ఛార్జి డా.రామారావు, కార్డియోథొరాసిక్ సర్జన్ డా.వాసుబాబు, కార్డియాక్ ఎనస్తీసియా డా.దుర్గాప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డా.సి.హెచ్. మహేష్, సెంటర్ హెడ్ వీఎన్ పద్మకుమార్, ఏఓ నారాయణ, ఇతర కార్డియాక్ విభాగం వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదాత అబ్దుల్ రావూఫ్‌ను సత్కరించారు.

## గుండెపోటుతో తెలుగుదేశం కార్యకర్త మృతి

**దత్తిరాజేరు, ఏప్రిల్26 (ప్రభాత వార్త) :**
తెలుగుదేశం పార్టీ వీర అభిమాని, పెదనామాపురం గ్రామానికి చెందిన గొర్లి వెంకటరమణ గుండెపోటుతో మరణించారు. ఉదయ గుండెల్లో నొప్పిగా ఉందని చెప్పడంతో వెంటనే గజపతినగరం హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా చికిత్స చేస్తుండగా మధ్యాహ్నం 3 గంటలకు మరణించాడు. దీనితో స్వగ్రామం మానాపురానికి తీసుకువచ్చారు. ఈయనకు భార్య జయమ్మ, కొడుకు చక్రి, కుమార్తె దీపికారాణి ఉన్నారు. తండ్రి మరణించడంతో కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోయామని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు టిడిపి నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం శివరామకృష్ణ, భౌతిక దేహాని సందర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఉన్నారు.

## తమషా చేస్తున్నావా..! నీకు సిగ్గులేదా..!

### – జూనియర్ అసిస్టెంట్‌పై కమీషనర్ సీరియస్

**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
తమషా చేస్తున్నావా...! నీకు సిగ్గులేదా...! ఎన్నిసార్లు చెప్పాలి అంటూ నగరపాలక సంస్థ హెల్త్ విభాగం జూనియర్ అసిస్టెంట్ టి.నవీన్‌కుమార్‌పై కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీవు చేస్తున్న అవినీతి భాగోతాల వివరాలు నా దగ్గర ఉన్నాయి. జాగ్రత్తగా ఉండాలంటూ తీవ్రంగా మందలించారు. పారిశుద్ధ్య నిర్వహణపై బుధవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ నవీన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నీవల్ల అందరికి చెడ్డపేరు వస్తుందని, నీవు చేస్తున్న అక్రమ వసూళ్ల ఆధారాలు నా దగ్గర ఉన్నాయని కన్నెర్ర చేశారు. తాను అలాంటి పనులు చేయడం లేదని నవీన్ చెబుతుండగా మరోసారి కమీషనర్ మండిపడ్డారు. నగరంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో శానిటేషన్, మరుగుదొడ్లు తదితర అంశాలపై నవీన్‌కుమార్ తనిఖీలు నిర్వహించి మామూళ్ల వసూలు చేస్తున్నట్లు కమీషనర్ శ్రీరాములునాయుడు దృష్టికి ఫిర్యాదులు వచ్చినట్లు తెలిసింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కమీషనర్ శ్రీరాములునాయుడు నవీన్‌పై సీరియస్ అయ్యారు. ఇక నుంచి పద్దతి మార్చుకోకపోతే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణపై ఇటీవల చేపట్టిన ప్రక్షాళనా చర్యలపై ఆయన సమీక్షించారు. పారిశుద్ధ్య నిర్వహణలో లోటుపాట్లపై అడిగెతెలుసుకున్నారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, శానటరీ ఇన్‌స్పెక్టర్లు ఎం.బాలకృష్ణ, షాలీంరాజ్, పి.రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు కె.రవిశేఖర్ నాయుడు, కె.రవిశేఖర్‌నాయుడు, ఆర్.రమేష్‌రెడ్డి, ఎస్.రామారావు, ఎస్.అంజిబాబు, ఎ.ఎస్.ఒ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్.వి.ఎం. గాంధీ, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ సి.హెచ్.వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్‌లు కె.అన్నపూర్ణాచారి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**వేపాడ, ఏప్రియల్ 26 (ప్రభాతవార్త) :**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని వేపాడ ఏపీజీవిబీ బ్రాంచ్ మేనేజర్ కె.అజిత్ కుమార్ కోరారు. బుధవారం కృష్ణారాయుడు పేట గ్రామంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకంలో 18 నుండి 50 సంవత్సరాలు లోపు వారంతా వార్షిక ప్రీమియం 436 రూపాయలు చెల్లించి రెండు లక్షలు జీవిత బీమా సౌకర్యం పొందవచ్చునని తెలిపారు అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో కేవలం 20 రూపాయలు చెల్లించి రెండు లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చు అన్నారు. 18-70 సంవత్సరాల వయస్సు వారంతా అర్హులేనన్నారు ప్రమాదవశాత్తు జరిగిన అంగవైకల్యమునకు భీమా వర్తిస్తుందన్నారు ఈ రెండు పథకాలు ఖాతాదారులకు ఆటో డెబిట్ ద్వారా ప్రియం చెల్లించే అవకాశం ఉందన్నారు. ఈ రెండు బీమా పథకాలు కాలపరిమితి ప్రతి ఏటా జూన్ ఒకటో తారీకు నుండి మే 31వ తేదీ వరకు వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెల్లుబోని ముసలినాయుడు (బాలబాబు) వీవోఏ లీలా, సిఎస్పీలు, ఉపాధిక్షేత్ర సహాయకుడు కిల్లి సూర్యనారాయణ, మహిళా సంఘ సభ్యులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేష్



**తెర్లాం, ఏప్రిల్26 (ప్రభాత వార్త) :**
మండలంలోని గృహ నిర్మాణ శాఖలో ఏఈగా పని చేస్తున్న మత్స వెంకటేశ్వర రావును అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం తన కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టు కున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఏసీబీ అధికారులు తెలిపిన వివరాలుఇలా ఉన్నాయి. మండలంలో కాలం రాజుపేట గ్రామానికి చెందిన ఇప్పిలిరామకృష్ణ 20,000 రూపాయిలు లంచం ఇస్తుండగా అధికారులు వలపన్ని పట్టుకున్నారు. రామకృష్ణ అనే వ్యక్తి దగ్గర తన కుటుంబం అయిదుగురు ఇప్పిలి ఈస్వరమ్మ, ఇప్పిలి పైడమ్మ, ఇప్పిలి వసంత, బొద్దాన సన్యాసమ్మ, ఇప్పిలి పార్వతమ్మకు బిల్లులు చెల్లించేందుకు ఒక్కొక్క బిల్లుకు 30,000 రూపాయిలు చొప్పున లక్ష 50 వేలు రూపాయిలకు ఏఈ ఒప్పుకున్నారన్నారు. అప్పుడే లక్ష రూపాయలు ఇచ్చామని తర్వాత 25,000 వేలు ఇచ్చామని, కొంత తగ్గించమంటే 5,000 వేల రూపాయలు తగ్గించారని, ఇప్పుడు 20,000వేల రూపాయలు ఇస్తుండగా పట్టుకున్నమని ఏసీబీ అధికారి డిఎస్పీ రామచంద్రరావు విలేకర్లుకు తెలిపారు. 14400 స్పందన కాల్‌సెంటర్‌కు ఈ నెల 6వ తేదీన కంప్లైంట్ వచ్చిందని, దాని ప్రకారం ఎంక్వైరీ చేసి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.మహేశ్వరరావు, రమణ, టి.శ్రీనివాస రావు, ఇద్దరు ఎస్సైలు, గెజిటెడ్ ఆఫీసర్స్ పాల్గొన్నారని డిఎస్పీ తెలిపారు. ఎవరినైనా అధికారులు ఇబ్బంది పెడితే 14400కి ఫోన్ చేసి తమ కార్యాలయానికి తెలియజేయాలన్నారు.

## సమన్వయంతో బాధ్యతగా పని చేయాలి

### – సచివాలయాల కార్యదర్శులకు కమీషనర్ దశ, దిశ నిర్దేశం



**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలందించేందుకు సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేయాలని వార్డు సచివాలయాల కార్యదర్శులకు నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు దశ,దిశ నిర్దేశం చేశారు. 42, 43, 44, 45, 46, 47, 48, 49 వార్డు సచివాలయ కార్యదర్శులకు మజ్జిపేటలోని 43వ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములునాయుడు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలతోపాటు మూమెంట్ రిజిష్టర్లను ఖచ్చితంగా నిర్వహించాలన్నారు. రెగ్యులర్‌గా ఉదయం పది గంటలకే విధులకు హాజరు కావాలని, ప్రతీరోజూ 11 నుంచి 12 గంటల వరకు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ చేయాలని, 3 నుంచి 5గంటల మధ్య స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతీరోజూ 10.30 గంటలలోపు గ్రీవెన్స్ ఆర్జీలను పరిష్కరించాలని చెప్పారు. శెలవులు కావాలనుకుంటే ముందు రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్యలో శెలవు దరఖాస్తులు అందించాలన్నారు. ముఖ్యంగా సచివాలయాల్లో ప్రాధాన్యత అంశాలను గుర్తించడంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. బాధ్యతలు నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సచివాలయాలను అధికారులు తనిఖీ చేసినప్పుడు పూర్తి సమాచారాన్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సి.హెచ్.మధు సూధనరావు, పి. అమ్మాజీరావు, టీపీఆర్ఓ సింహాచలం, సచివాలయాల ఇన్‌ఛార్జి ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పని ఒక్క పూట పెట్టాలి

### – టెంట్లు, పనిముట్లు,కూలీలకు గిట్టుబాటు ధర కల్పించాలి
### – కూలీరేటు పెంచాలి, పనిదినాలు 200 రోజులకు పెంచాలి



**మెంటాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**
ఉపాధి పనులు ఒక్కపూట నిర్వహించాలని,పాత పద్దతుల ప్రకారం నిర్వహించాలని , టెంట్లు పనిముట్లు కూలీలకు గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతులు జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి లక్ష్మణరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు మండుటెండులో పనిచేస్తున్న వారికి మౌళిక సదుపాయాలు కల్పించాలని,పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలీరేటు సుమారు గా 600రూపాయలు కల్పించాలని ఆయన ను కోరారు.రెండు పూటల పనివల్ల చిన్న, సన్నకారు రైతులు ఉండటంతో వారి పశువుల సంరక్షణ,ఇతరత్రా పనులు నేపధ్యంలో కుదరని పరిస్థితి నెలకొంటుందని ఆయన డిమాండ్ చేసారు. కొన్ని పంచాయతీలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు రికార్డులు మచ్చ సీట్లు తమకు అందించలేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నిఘా విభాగపు అధికారి రవీంద్రనాథ్, ఎంపిడిఓ పి త్రివిక్రమ్ రావు,ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ,మండల సచివాలయ కన్వీనర్ కనమెరక త్రినాథ్,ఏపిఓ చిన అప్పయ్య, టెక్నికల్ అసిస్టెంట్‌లు ప్రసాద్, శ్రీనివాస్,రాజు,మణికంఠ్, ఫీల్డ్ అసిస్టెంట్ లు సువ్వాడ గౌరి నాయుడు,లెంక పోలినాయుడు, సత్యనారాయణ, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 27 ఏప్రిల్ 2023

## హవ్వ... నవ్విపోదురు గాక!

### – విద్యామంత్రి ఇలాకాలో తుస్సుమన్న ఫలితాలు

**విజయనగరం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ ప్రాతినిథ్యం వహిస్తున్న ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఇంటర్ ఫలితాలు తుస్సుమన్నాయి. ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలను పరిశీలిస్తే రాష్ట్రంలోనే అత్యల్పంగా 57శాతం విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ద్వితీయ సంవత్సరంలో మూడు లక్షల 79 వేల 758 విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరైతే వీరిలో రెండు లక్షల 72 వేల ఒక విద్యార్థి ఉత్తీర్ణులయ్యారు. అంటే రాష్ట్రస్థాయిలో 72 శాతం ఫలితాలు నమోదయ్యాయి. రాష్ట్ర పరిధిలోని ఉమ్మడి 13 జిల్లాల్లో ఫలితాలను గమనిస్తే ప్రథమ స్థానంలో కృష్ణాజిల్లా 83 శాతంతో నిలిచింది. అత్యల్పంగా విజయనగరం జిల్లా 57 శాతంతో ఉంది. జిల్లాలో మొత్తం 17,113 మంది విద్యార్థినీ విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరైతే కేవలం 9,815 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. పొరుగున ఉన్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా 64 శాతం విశాఖ పట్నం జిల్లా 70 శాతం ఫలితాలను సాధించాయి. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కూడా జిల్లా ఈ ఏడాది వెనుకబడింది. ఉమ్మడి జిల్లాలో ప్రథమ సంవత్సరంలో 18,187 మంది పరీక్షలు రాయగా, 8,598 మంది ఉత్తీర్ణులై 47 శాతం ఫలితాలతో 12వ స్థానంలో నిలిచింది. విద్యలనగరంగా విజయనగరానికి పేరు ఉంది. ఆ పేరును ప్రతీ యేడాది ఒక్కొక్క మెట్టు స్థాయిని దించుతున్నారు. సాక్షాత్తూ మంత్రి ప్రాతినిథ్యం వహించే విజయనగరం జిల్లాలోనే పరిస్థితి ఇలా ఉండటం శోచనీయం. దీనిపై పలువురు విద్యావేత్తలు పెదవిరుస్తున్నారు. అయ్యా మంత్రిగారు ఏమిటి ఫలితాలంటూ మౌనంగానే ప్రశ్నిస్తున్నారు. మరి దీనికి మంత్రి వర్యులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## ఇదేం ఖర్మ తెలుగుదేశానికి!

### ఎస్.కోట టీడీపీలో భగ్గుమన్న వర్గ విబేధాలు..!





**శృంగవరపుకోట, ఏప్రిల్26 (ప్రభాత వార్త) :**
జిల్లాలోని తెలుగుదేశం పార్టీలో వర్గ విబేధాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. తాజాగా ఎస్.కోట నియోజకవర్గంలో బుధవారం చోటు చేసుకున్న పరిణామాలే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, పన్నుల భారాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిపక్ష హోదాలో తెలుగుదేశం పార్టీ అధినేత పిలుపు మేరకు జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇప్పుడు ఈ కార్యక్రమమే తెలుగుదేశం పార్టీలో వర్గవిబేధాలకు వేదికగా మారుతోంది. శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలోని రెండు వర్గాల మధ్య విబేధాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ నియోజకవర్గానికి పార్టీ ఇన్‌ఛార్జిగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వ్యవహరిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి ఆమె పార్టీ అభ్యర్థిగా బరిలో దిగనున్నారన్నది పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. మరోవైపు అదే నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న గొంప కృష్ణ మరో వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. కోళ్ల వర్సెస్ గొంప వర్గ విబేధాల మధ్య ఆ నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల నలిగిపోతున్నారు. తాజాగా బుధవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఈ రెండు వర్గాలు ఎస్.కోటలో నిర్వహించాయి. ఎవరికి వారే కార్యక్రమాన్ని హైలెట్ చేసుకునేందుకు ప్రయత్నించారు. గొంప కృష్ణనిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కోళ్ల వర్గీయులు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. హోరా హోరీ పరిస్థితి నెలకొంది. దీనిపై ఇరువర్గాల నాయకులు ఎవరి పరిధిలో వారు స్పందించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గొంప కృష్ణ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని కోళ్ల లలితకుమారి అసంతృప్తిని, ఆందోళనని వ్యక్తం చేశారు. ఇదే తరహాలో గొంప కృష్ణకూడా ప్రతిస్పందిస్తూ తాను విషయాన్ని తెలియజెప్పానని, పార్టీ అధిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు నడుచుకుంటానని పరోక్షంగా తన ఆలోచనని చెప్పకనే చెప్పారు. ఈ కార్యక్రమం నేపథ్యంలో ఎస్.కోట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నిలువుగా చీలిపోయిందా అన్న సందేహం సాక్షాత్తు అక్కడి తెలుగు తమ్ముళ్లే వ్యక్తం చేస్తున్నారు.

## సారూ... ఏమిటిది?!

### – విచ్చలవిడిగా ఫ్లెక్సీలు! – నిబంధనల బేఖాతరు!
### – ప్రజల ప్రాణాలతో చెలగాటం! – అంతర్మథనంలో యంత్రాంగం!



**విజయనగరం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
పాలకులు పాటిస్తే ప్రజలు ఆచరిస్తారు. ఏదైనా చెప్పడం ముఖ్యం కాదు, చేయడం ప్రధానం. కంచె చేనుని మేస్తే, కను రెప్పే కాటేస్తే... నగరంలో అధికార పక్షానికి చెందిన ప్రజా ప్రతినిధుల పరిస్థితి అలాగే ఉంది. ప్రజలకు ఆదర్శంగా నిలిచి ప్రభుత్వ నియమ నిబంధనల అమలులో ముందుండాల్సిన ప్రజాప్రతినిధులే, అదికూడా సాక్షాత్తూ అధికార పక్షానికి చెందిన వారే గాడి తప్పితే ఎలా అని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. నేతల తీరుపై పెదవి విరుస్తున్నారు. ఇంతకీ విషయం ఏమిటంటే నగరమంతా బుధవారం ఫ్లెక్సీలమయం అయ్యింది. ఏవీధి చూసిన, ఆఖరికి ఏ సందులోకి వెళ్ళినా ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారికి ఇరువైపులా భారీస్థాయిలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి మరీ పాదచారుల, వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

**ఎంకి పెళ్లి....**

తెలుగు సామెతలలో ఒకటైన ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చిందన్న చందంగా నగర ప్రజల పరిస్థితి తయారైంది. మరో సామెత కూడా ఉంది. ఎవరో పెళ్లికి మరెవరో హడావుడి చేశారట. ఇది కూడా పరిస్థితికి సరిగ్గా సరిపోతుంది. రాజకీయ నేతలు అందులోను అధికార పక్షానికి చెందిన నేతల పుట్టినరోజు వచ్చిందంటే ప్రజలకు నరకమే. అభిమానులు, కార్యకర్తల పేరున లెక్కకు మిక్కిలి ఫ్లెక్సీలు వేయించి దారిపొడవునా ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారింది. ప్రస్తుతం ఇదే పరిస్థితి నగరంలో నెలకొంది. ఓ వైపు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పుట్టనరోజు బుధవారమే. అలాగే అధికార పక్షానికి చెందిన ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యది కూడా పుట్టిన రోజు బుధవారమే. దీంతో నగరమంతా వీరికి శుభాకాంక్షలు తెలియజెప్పేలా ఫ్లెక్సీలు వెలిశాయి. అధికారపక్షం కావడంతో అడిగేవారు లేరు. అడ్డుకునే వారు అంతకన్నా లేరు. ఎక్కడబడితే అక్కడే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేశారు. ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పడం తప్పుకాదు. దీనిని ఎవరూ తప్పుబట్టలేరు. అది వారికున్న అభిమానం. అయితే ప్రభుత్వం నిషేధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడమే సర్వత్రా చర్చనీయాంశమైంది. అది కూడా ఎవరో సామాన్యులు కాదు. సాక్షాత్తూ అధికార పక్షానికి చెందిన ప్రజాప్రతినిధులే ఇలా చేయడంపై జనం సైతం ముక్కున వేలేసుకుంటున్నారు.

**నిబంధనలు బేఖాతరు!**

కాగా ప్రభుత్వ నిబంధనలు ఇంత బహిరంగంగా బేఖాతరు చేయడం వారికే చెల్లింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన ఘనత కూడా వారిదే. రాష్ట్రంలో ఫ్లెక్సీలను నిషేధించారు. ఫ్లెక్సీల ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకున్నారు. ప్లాస్టిక్‌ను కూడా నిషేధించారు. అధికారులు జనాలకు ఇదే విషయాన్ని ఊదరగొట్టారు. ఎక్కడికక్కడ ప్రకటనలు జారీ చేశారు. ప్రజలు బాగానే పాటించారు. ఫ్లెక్సీలు చేసి ఏర్పాటు చేయడానికి జనం




జంకారు. ఎవరూ కూడా ధైర్యం చేయలేదు. కానీ ప్రజాప్రతినిధులే చొరవ చూపారు. యథేచ్ఛగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటీవలనే మాజీ ఎం.పి బొత్స ఝాన్సీ, అలాగే ఎమ్మెల్సీ సురేష్‌బాబు పేరున కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు అయ్యాయి. ఆ ఫ్లెక్సీలంతా అలాగే ఉన్నాయి. వీటికి అదనంగా ఇదిగో ఇప్పుడు ఇవి వచ్చి చేరాయి. అధికార పక్ష ప్రజాప్రతినిధులే, అందులోను నగరపాలక సంస్థకు చెందిన వారే ప్రభుత్వ నియమనిబంధనలను పాటించకపోతే ఎలా అని జనం బహిరంగంగానే విమర్శిస్తున్నారు. చెప్పేది ఒకటి, చేసేది ఒకటిగా ఉందని, ఎంతైనా రాజకీయ నాయకులు అందులోను అధికారపక్షానికి చెందిన నేతలు తీరే ఇంతని జనం బుగ్గలు నొక్కుకుంటున్నారు. విశేషమేమింటే విజయనగరం ఎమ్మెల్యే శాసనసభ ఉపసభాపతి ఇంటి ముందే లెక్కకు మిక్కిలి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇది చూసి అటుగా వెళ్లే జనం సైతం ఏమిటి ఈ పరిస్థితి అని నోరెళ్లబెడుతున్నారు.

**అంతర్మథనం!**

మరోవైపు అధికారులు సైతం లోలోపల అంతర్మథనానికి గురవుతున్నారు. ఎందుకంటే సామాన్య జనం చేస్తే రెచ్చిపోయి ఫ్లెక్సీలను చించేసి, ఎవరైనా ఎదురు మాట్లాడితే కేసులు కూడా పెట్టేస్తారు. అలాంటిది కళ్లముందే ఇంత బహిరంగంగా అధికర పక్షానికి చెందిన ప్రజాప్రతినిధులు విచ్చలవిడిగా ఫ్లెక్సీలను పెట్టినా ఏమీ చేయలేని నిస్సహయ పరిస్థితి వారిది. మింగలేక, కక్కలేక జనంకేసి తలెత్తి చూడలేక బితుకుబితుకు మంటూ ఏదో కాలక్షేపం చేస్తున్నారు. వారిపరిస్థితి ముందుగొయ్యి, వెనుక నుయ్యి అన్న చందంగా తయారైంది. జనం తమని ఇదే విషయంలో నిలదీస్తే ఏమిటి పరిస్థితి అనుకుంటూ కాలం గడుపుతున్నారు. కానీ పైకి ఏమీ మాట్లాడలేని పరిస్థితి.

**బాధ్యత ఎవరిది!**

ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా భారీ స్థాయిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే వాతావరణశాఖ కోస్తాకు, ఉత్తరాంధ్రకు గాలి, వానలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచన చేసింది. ఏ గాలో వీచి, ఫ్లెక్సీ పడి ఆ దారిన పోయే సామాన్య ప్రజా ప్రాణం పోయిన, క్షతగాత్రుడైన బాధ్యత ఎవరిది అని జనం ప్రశ్నిస్తున్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిదా అంటే శుభాకాంక్షలు చెప్పినవారిదా, ఎవరికి శుభాకాంక్షలు చెప్పారో వారిదా, నిషేధం ఉన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిన అధికారులదా అని జనం నిలదీస్తున్నారు. బహుశ అదే జరిగి ఓ రెండు మూడు ప్రాణాలు పోతేనే గాని యంత్రాంగం ఈ విషయాన్ని పట్టించుకునేలా కనిపించడం లేదు. అసలు అధికారపక్ష ప్రతినిధులు, అధికారులు ప్రజలకు ఏ సంకేతం ఇస్తున్నారో వారి అంతరాత్మకే తెలియాలి.

## వాహనపత్రాలు లేకపోతే చర్యలు తప్పవు



వీరఘట్టం, ఏప్రిల్26 ప్రభాతవార్త : రోడ్డు ప్రయాణించేవారు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని లేని యెడల అటు వంటి వాహనదారులపై చర్యలు తప్పవని ఎస్సై కిషోర్‌వర్మ హెచ్చరించారు. బుధ వారం వాహనాలను తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సు రెన్స్, సిబుక్ ఇతరత్రా వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, వేగ నియంత్రణ పాటించాలని అన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని, వేగనియంత్రణ పాటించాలన్నారు. మైనర్ బాలురులకు ఎట్టి పరిస్థితు ల్లోను వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. తద్వారా ప్రమాదాలను నియంత్రించ వచ్చని అన్నారు. కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించా లన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు తప్పవని ఎస్సై కిషోర్‌వర్మ హెచ్చరించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి పత్రాలను స్వయంగా పరిశీలించారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు అవసరం



రేగిడి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండలం అంబఖండి గ్రామంలో ఖండ్యాం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ఎం.సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయుష్ గ్రామ్ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యాధి కారి సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజ లంతా వేసవికాల ఎండలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు ఎండవేడికి గురికాకుండా గొడుగులు, చల్లటి, పల్చని గుడ్డలు ముఖానికి ధరించాలని అలాగే చల్లటి మజ్జిగ, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్ నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావకాలు చెరుకు రసాలు, పళ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. కీళ్లనొప్పులు, నడుము నొప్పులు, జీర్ణరోగాలు రక్తపోటు, మధుమేహము, దగ్గు, జలుబు, ఆయాసం, తెల్లబట్ట, రక్తహీనత మొదలగు వ్యాధులు గల 124 మందికి చ్యవణ్‌ప్రాశ లేహ్యం, పీజీ తైలము, యోగరాజ గగ్గులు, శంఖవటి, పునర్నవాది మండూరం, సర్పగంధ టాబ్లెట్స్ పంపిణీ చేసి వైద్య సేవలు అందించారు. ప్రజలంతా ఈ ఆయుర్వేద వైద్య శిబిరాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబఖండి గ్రామ సర్పంచ్ ఎస్.గోవిందనాయుడు, ఎంపీటీసీ సత్యవతి, ఎస్‌కెడి చక్రపాణి, యోగా ఇన్‌స్ట్రక్చర్స్ ఎం.రామకృష్ణ, కె.శైలజ, ఎంఎల్‌హెచ్‌పి కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ పిల్లి రాజు, ఏఎన్ఎం సుచిత్ర, గీతాదేవి, ఆశా వర్కర్లు, దుర్గా, లక్ష్మి, అప్పల నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భోజనంలో నాణ్యత ఉండాలి : పీఓ కల్పనకుమారి



సీతంపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : విద్యార్థులకు మధ్యాహ్నం అందించే భోజనంలో నాణ్యత లోపించకూడదని ఐటిడిఎ పీఓ కల్పనకుమారి అన్నారు. బుధవారం దారపాడు పంచాయతీ రామా నగర్ కాలనీలో ఎంపీపీ స్కూల్‌ను పీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న రెండు బోర్‌వెల్స్ కూడా పని చేయకపోవడంతో వాటిని మరమ్మతులు చేయిస్తామన్నారు. అంతే కాకుండా ఆ గ్రామానికి వెంటనే వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేయమని ఆదేశించారు. అదేవిధంగా గోలుకుప్పగూడ గ్రామాన్ని కూడా పీఓ సందర్శించారు. గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాన్ని వేగవంతం చేయాలని సూచించారు. త్రాగునీరు సమస్య తీర్చుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, వరద రక్షణ గోడలు నిర్మించుటకు చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రతి కూలీకి ఉపాధి కల్పించాల్సిందే



సంతకవి, ఏప్రిల్26 (ప్రభాత వార్త) : మండలంలోని ప్రతి కూలీకి ఉపాధి కల్పించాల్సిందేనని ఎంపిడిఓ రఘునాథ చారి స్పష్టం చేశారు. మండలంలో గల 34 పంచాయతీలో 52 గ్రామాల పరిధిలో గల ప్రతి ఉపాధి పథకంలో ప్రతి కూలీకి పని కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ, ఏపీవీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క ఉపాధి కూలికి పని కల్పించలేదని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్ప హెచ్చరించారు. ప్రతి కూలీకి పని కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రతి పని చేస్తున్న ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మెడికల్ కిట్లు, మంచినీటి సౌకర్యం ఇతర సదుపాయాలు కల్పించాలని సూచించారు. టెంట్లు కూడా ఏర్పాటు చేయకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రెండు పూటలా పనిచేసిన ఉపాధి హామీ పథకం కూలీలకు వేతన దారులకు ఎట్టి పరిస్థితుల్లోన 272 కూలి గిట్టిబాటు వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీఓ త్రినాథరావు, ఈసీ మురళి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అభివృద్ధిలేకుండానే పంచాయితీలకు అవార్డులా?

### – బిజెపి నాయకుడు శ్రీధర్ సూటి ప్రశ్న




నెల్లిమర్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : అభివృద్ధికి నోచుకోని పంచాయితీలకు ఉత్తమ పంచాయతీ అవార్డులు ఇవ్వడం శోచనీయమని భారతీయ జనతా పార్టీ నాయకుడు బూర్లె శ్రీధర్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు.వైసిపి ప్రభుత్వం ఏర్పాటయిన నుంచి పంచాయతీ రాజ్ వ్యవస్థ అత్యంత దుర్భర స్థితిలోనికి వెళ్లిందని ఆయన ఆరోపించారు. మంచినీటి పంపుసెట్‌లు సైతం మరమ్మతు చేసేందుకు కనీస స్థాయిలో కూడా నిధులు లేని పరిస్థితి ఉందని, అలాగే సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్తితి లేదని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయితీలకు రాజ్యాంగ బద్ధంగా వచ్చిన నిధులను సైతం ఖర్చు చేసుకునేందుకు వీలు లేకుండా సర్పంచ్‌లకుగాని, కార్యదర్శులకు గాని వీలులేకుండా ప్రభుత్వమే నేరుగా అక్కౌంట్‌ల నుంచి విత్‌డ్రా చేసుకునే పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు. గ్రామాల్లో మురుగు నీటి వ్యవస్థ సక్రమంగా లేదని, వీధి లైట్లు లేక ప్రజలు రాత్రిపూట చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏదో అభివృద్ధి జరిగినట్లు అవార్డులు ఇస్తూ వైసిపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులకు సరయిన సమయంలో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

### తపాల శాఖ ఏజెంట్ల నుండి పోస్టల్

## రికరింగు డిపాజిట్లు అనుమతించాలి

విజయనగరం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : తపాల శాఖ ఏజెంట్ల ద్వారా పోస్టల్ రికరింగు డిపాజిట్లను ఏప్రిల్, 2023 నుండి నిలుపుదల చేయడంపట్ల పోస్టల్ ఆర్.డి.డిపాజిట్ ఖాతాదారులు చిప్పాడ ప్రభుదాస్, దామెర సత్యనారాయణ రావు తదితరులు తీవ్ర నిరసన, ఆందోళన వ్యక్తం చేశారు. తపాలశాఖ ఏజెంట్ల నుండి పోస్టల్ రికరింగు డిపాజిట్లు అనుమతించాలని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్ల క్రితం పోస్టల్ ఆర్.డి. ఏజెంట్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని, దానిని కొనసాగించాలని కోరారు. పోస్టల్ ఆర్.డి. ఏజెంట్ల వ్యవస్థ వలన ఆర్.డి. ఖాతాదారులు ఆలస్యం లేకుండా క్రమం తప్పకుండా ప్రతి మాసం ఆర్.డి.లు చెల్లిస్తున్నారన్నారు. తపాలశాఖ ఏప్రిల్ 2023 మాసం నుండి ఏజెంట్ల నుండి పోస్టల్ ఆర్.డి.లు సేకరణ నిలుపుదల చేయడం మిక్కిలి శోచనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు పొదుపును పోత్సాహిస్తూ పోస్టల్ ఆర్.డి. ఏజెంట్లు ఖాతాదారుల నుండి ప్రతి మాసం ఆర్.డి.లు సేకరించి తపాల శాఖలో జమ చేయుచున్నారని, ఆర్.డి.ల సేకరణ నిలుపుదల వలన ఖాతాదారులకు ఇబ్బందులు ఏర్పాడటమే కాకుండా ఆలస్య రుసుం క్రింద వడ్డీ కూడా చెల్లించవలసిన పరిస్థితి వస్తుందన్నారు. విజయనగరం పోస్టల్ ఆర్.డి. ఏజెంట్లు సంఘం సభ్యులు పోస్టల్ ఆర్.డి.లు ఏజెంట్ల ద్వారా తపాల శాఖ సేకరణకు అనుమతి కొరుతూ జిల్లా కలక్టరు, విజయనగరంను కలసి వినతి పత్రం కుడా సమర్పించారన్నారు. తపాల శాఖ ఏజెంట్ల ద్వారా ఆర్.డి.ల సేకరణపై తక్షణమే సరియైన నిర్ణయం ప్రకటించాలని ప్రకటనలో కోరారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం



విజయనగరం, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు మే 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం యావత్తూ నిమగ్నమైంది. కేవలం వారం రోజులు మాత్రమే సమయం వుండటంతో పలువురు జిల్లా ఉన్నతాధికారులు భోగాపురం మండలంలో ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగే ఎ.రావివలస గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ బుధవారం శంకుస్థాపన జరిగే ప్రాంతంలో వాహనాల పార్కింగ్ కోసం ప్రదేశాలను ఇతర పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. వందలాది వాహనాల్లో ప్రజలు ఈ కార్యక్రమానికి తరలి రానున్న దృష్ట్యా అందుకు తగిన పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే నిమిత్తం పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో చేరుకోనున్న దృష్ట్యా హెలిపాడ్ నిర్మాణం చేసే ప్రాంతాన్ని మార్కింగ్ చేసి హెలిపాడ్ నిర్మాణ కార్యక్రమాలను రోడ్లు భవనాలశాఖ ఎస్ఇ విజయశ్రీ తదితరులు పరిశీలించారు. సీఎం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించే ప్రదేశంలో ఏర్పాట్లు, సభా స్థలి వద్ద వేదిక ఏర్పాట్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన దొర తదితరులు పర్యవేక్షించారు. ఇప్పటికే జి.ఎం.ఆర్.సంస్థ ఆధ్వర్యంలో నేలను చదును చేసి వేదిక నిర్మాణం పనులు చేపట్టగా ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ హెడ్ రామరాజు ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమ ఏర్పాట్లలో పాల్గొన్నారు.

## గంగన్నపాడు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



తెర్లాం ఏప్రిల్ 26 (ప్రభాత వార్త ) : మండల పరిధిలోని గంగన్నపాడు సచివాలయాన్ని ఎంపీడీఓ శంబంగి రామ కృష్ణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పింఛనుల పంపిణీ, సఖి గ్రూపుల ఏర్పాటు, మిషన్ అంత్యోదయ, ఎస్.డి.జి.సర్వే, ఫీవర్ సర్వే, బయోమెట్రిక్ హాజరు యొక్క ప్రగతిని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, మిషన్ అంత్యోదయ సర్వేలలో సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొని పూర్తిచేయాలన్నారు. అర్హత వున్న వారందరికీ పి.ఎం.జె.ఏ.వై. కార్డులను అందించాలని సిబ్బందికి సూచించారు. ఫీవర్ సర్వే, హైరిస్క్ గర్భినీలకు తగు జాగ్రత్తలను పాటించేటట్లు చర్యలను తీసుకోవాలని లెవెల్ హెల్త్ ప్రోగ్రామర్, ఏఎన్ఎంలకు సూచించారు.

## ఆధార్ డ్రైవ్‌ను సందర్శించిన ఎంపిడిఓ



సంతకవిటి, ఏప్రిల్26 (ప్రభాత వార్త) : ఎంపిడిఓ సంతకవిటి మండలంలోని హొంజరాం సచివాలయం సందర్శించి హొంజరాం సచివాలయంలో జరుగు ఆధార్ డ్రైవ్‌ని సందర్శించారు. ఆధార్ డ్రైవ్ యొక్క వివరాలను తెలుపమని సచివా లయ సిబ్బందిని కోరగా 100 మందికి పైగా ఆధార్ డాక్యుమెంట్స్ అప్‌డేట్ చేయటం జరిగిందని సచివాలయ సిబ్బంది తెలిపారు. దానితో పాటు సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరు కూడా పర్యవేక్షించారు.

## బొత్సకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గజపతినగరంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన బొత్స పుట్టినరోజు వేడుకలలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని ఈసందర్భంగా ఆయనకు పుష్పం గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎస్.కోట స్టోన్ క్రషర్ అధినేత అట్లూరి వెంకటరావు పాల్గొన్నారు.


## విభిన్న ప్రతిభావంతుల సాధికారిత జరగాలి



పార్వతీపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : విభిన్న ప్రతిభావంతుల చట్టం జిల్లాలో పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. విభిన్న ప్రతిభావంతుల చట్టం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులతో ప్రతీ ఒక్కరు స్నేహ పూరిత వాతావరణం కలిగి ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల హక్కులు కాపాడుటకు 2016 సంవత్సరంలో చట్టం తీసుకురావడం జరిగిందని, దానిపై రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19న జి.ఓ 13ను విడుదల చేసిందని ఆయన చెప్పారు. చట్టం, నిబంధనలు అమలును పక్కాగా పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు. విభిన్న ప్రతిభావంతుల సాధికారిత జరగాలని, ఆ దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై వారికి అర్థమయ్యే రీతిలో సమాచారం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. విద్యా శాఖలో విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ కార్యాలయంలో గెజిటెడ్ స్థాయి అధికారిని సమస్యల పరిష్కారానికి నిబంధనల మేరకు ప్రత్యేకంగా నియమించాలని ఆయన పేర్కొన్నారు. వారికి నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ అందించుటకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆయన చెప్పారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యాలయాల్లో విభిన్న ప్రతిభావంతులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం, వివక్ష చూపడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరమని ఆయన అన్నారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎం.కిరణ్ కుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. జిల్లాలో 15,830 మందికి దివ్యాంగుల పింఛను లభిస్తుందన్నారు. కొత్తగా మరికొన్ని పింఛన్లు మంజూరు కానున్నాయని చెప్పారు. రూ.1.40 లక్షల విలువ గల స్కూటర్ లను అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాక్‌లాగ్ ఖాళీలు భర్తీ నోటిఫికేషన్‌ను పూర్వ విజయనగరం జిల్లా ప్రాతిపదికగా విడుదల చేశారన్నారు. వీరి కేసులు చూసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఆర్.టి.సి, రైల్వే లలో రాయితీపై పాసులు జారీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కమిటీ సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్. కృష్ణా జి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి.వాగ్దేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, ఇన్‌ఛార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు, వివిధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విభిన్న ప్రతిభావంతుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

### జగనన్నే మాభవిష్యత్తుకు

## విశేష స్పందన : ఎమ్మెల్యే కడుబండి



శృంగవరపుకోట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. బుధవారం జామి మండలంలో జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంను పూర్తి చేసుకున్న సందర్భంగా అందుకు సంబంధించి ప్రజా మద్దతు పుస్తకాలను జామి మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, జెసిఎస్ ఇన్‌ఛార్జ్ శ్రీరెడ్డి చంద్రునాయుడులు ఈమేరకు ఎమ్మెల్యే కడుబండికు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించి ఎప్రిల్24 నాటికి 18రోజులు పూర్తయిందని రాష్ట్ర వ్యాప్తంగా 1.80కటుంభాలు జగనన్నే సీఎంగా ఉండాలని సర్వేలో తేలిందన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా జగనన్న పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ మళ్లి అధికారం చేపడుతుందని ఎమ్మెల్యే కడుబండి తెలిపారు.

## నిరుద్యోగులకు దళారులు టోకరా : సంధ్యారాణి



సాలూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ప్రతీ ఏడాది జాబ్ క్యాలండర్ అని ఇప్పటికే జగన్ ప్రభుత్వం మోసం చేస్తుందని పేద, మద్యతరగతి నిరుద్యోగులు, అమాయక గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాల పేరట దళారులు టోకరా వేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. బుధవారం ఉదయం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నిరుద్యోగులకు భృతి, బ్యాంక్ రుణాలు, ఉపాధి అవకాశాలు ఇచ్చేవారని అప్పుడు ఉద్యోగ అవకాశాలు కూడా చక్కగా ఉండేవని రికమం డేషన్ లేని ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయంటే అవి కేవలం చంద్రబాబు ప్రభుత్వంలోనే అని స్పష్టం చేసారు. కానీ జగన్ ప్రభుత్వంలో వాలంటీర్ తప్ప ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని, ఇదే అదనుగా దళారులు రంగంలో దిగి వారు నాకు తెలుసు, వీరు నా చుట్టాలని అమాయకులను మోసం చేస్తున్నారని విమర్శించారు. సాలూరు మండలానికి చెందిన ఓ మహిళ విజయనగరం కలెక్టరేట్లో పని చేస్తూ సాలూరు, బొబ్బిలి చెందిన కొంతమంది నిరుద్యోగుల వద్ద నుండి ఉద్యోగా లు ఇప్పిస్తామని లక్షల్లో డబ్బులు వసూలు చేయడం, నెలలు గడుస్తున్నా ఉద్యోగమూ లేక డబ్బులు రాక ఆందోళన చెందుతున్న అమాయక నిరుద్యోగులకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని వారికి న్యా యం జరిగే వరకూ పోరాడతామని, దీని వెనుక అధికార పార్టీకి చెందిన బడా నేతల హస్తం ఉందని తెలుస్తుందని దళారులపై కేసు నమోదు చేసి శిక్షపడేలా చేయాలని డిమాండ్ చేశారు.

## చంపావతిని చంపేస్తున్నారు..!



మెంటాడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మెంటాడ గ్రామ పంచాయతీ లో ప్రతిరోజూ సేకరించిన చెత్తను చంపావతి నదీ గర్భంలో పోస్తున్నారు. దీంతో చంపావతి నది నీళ్ల కలుషితంతో ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం నిర్లక్ష్యంగా మారి ఏ లక్ష్యంతో అయితే చెత్త నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాలను నెలకొల్పిందో ఆ దిశగా ఒక అడుగు కూడా ముందుకు సాగడం లేదు. ప్రతి నిత్యం గ్రామపంచాయతీలో తడి పొడి చెత్తను సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్లుకు సేకరించిన చెత్తను ఏమి చేయాలనే విషయంలో పంచాయతీ అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడంతో గ్రామంలో సేకరించిన చెత్తనంతా చంపావతి నదిలో పోస్తున్నారు. దీంతో నది గర్భంలో చెత్త పేరుకుపోవడంతో పాటు నీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కలుషితమైన చంపావతి నదినీటినే పశువులకు వినియోగిస్తుండటం వల్ల పశువులు అనారోగ్యానికి గురి అవుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నది గర్భంలో గ్రామంలో సేకరించిన చెత్త పేరుకుపోవడంతో నీటిలో దిగడానికి భయం వేస్తోందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా వీటి నిర్వహణకు నిధులు ఖర్చవుతున్నాయి తప్ప లక్ష్యం నెరవేరడం లేదు. ఏ ఉద్దేశంతో అయితే వీటిని నిర్మించారో ఆ దశగా ఒక్క అడుగు కూడా ముందుకు సాగని పరిస్థితులు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమే పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లోపం కారణంగానే సేకరించిన చెత్తను అంతటిని నదీ గర్భంలో పోస్తున్నారు. గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సాలివీధి రేవుని నిర్మించారు. గ్రామంలో సేకరించిన చెత్తను ఎస్ డబ్ల్యు పి సి కేంద్రానికి ఎదురుగా నది గర్భంలోను మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎదురుగా నివాస గృహాలకు ఆనుకొని చంపావతి నది గర్భంలోనే గ్రామంలో సేకరించిన చెత్తను పోస్తుండడంతో పరిసర గృహాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనివలన ఆ ప్రాంతంలో స్థానికులకు, ప్రాథమిక ఆరోగ్ర కేంద్రానికి వచ్చిన రోగులకు దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ చెత్త పోయవద్దని పలుమార్లు తెలియజేసిన పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తీసుకువెళ్లిలక్ష్యానికి అనుగుణంగా చెత్త నుండి సంపద సృష్టి కేంద్రం నిర్వహించకుండా మా నివాసాలను ఆనుకొని పోస్తున్నారని దీనిని పంచాయతీ అధికారులు నివారించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పలువురు తెలిపారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజుకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు



దత్తిరాజేరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : నియోజకవర్గ శాసనసభ్యులు బొత్స అప్పలనర్శయ్య 60వ.పుట్టినరోజు వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దత్తరాజేరు మండల అధ్యక్షులు సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి రౌతు రాజేశ్వరి ఎంపిపిలు, బమ్మిడి.అప్పలనాయుడు,మిత్తిరెడ్డి రమేష్,నాయుడు.మండల కన్వీనర్ కడుబండి రమేష్ నాయుడు పిఎసిఎస్ చైర్మన్ సుమల శ్రీనివాసరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపిటిసిలు జెసిఎస్ కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లు. పార్టీ అభిమానులు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా బోకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఉన్నత పదవులు చేపట్టి క్యాబినెట్ కి వెళ్లాలని. అభినందనలు తెలియజేశారు.

## ఉపాధి కూలీ వేతనాలను పెంచాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు



దత్తిరాజేరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త : ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని ఒక్కపూట పని పెట్టాలని సాంకేతిక పరికరాలను రద్దు చేయాలని 200 రోజులు పని ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల. కేంద్రంలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం ఎంపీడీవోకి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఉపాధి హామీచట్టాన్ని తుంగలోకి తొక్కి కూలీలుకు అన్యాయం చేస్తున్నారని కేంద్ర బడ్జెట్లో కుదించారని సాఫ్ట్వేర్ల కొత్తగా రెండు పూటల పని పెట్టారని కూలీలలో ఎండలో మగ్గ పెట్టి నరకం చూపిస్తున్నారని ఈ విధానం వల్ల గిరిజన గ్రామాలకు అన్యాయం జరుగుతుందని పదవ తరగతి పాస్ అయిన వారు మాత్రమే మేట్లుగా నియమించడం. అన్యాయమన్నారు గిరిజనులకు మెట్లు అయ్యే అవకాశం చాలా దూరం అవుతుందని అలాగే వంద రోజులు పని హక్కును కోల్పోతున్నారు 200 రోజులు పని కావాలని 600 రూపాయలు కూలిని పెంచాలని డిమాండ్ చేస్తుంటే పనిచేయకుండా చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఉపాధి పథకం నుండి మానేసే విధంగా కూలీలకు అన్యాయం చేస్తున్నారని వేసవి. అలవెన్సులు ఇవ్వకుండా రద్దు చేశారు. నిత్యవసర సరుకులు ధరలు పెంచి రవాణా ధరలు పెంచి కేవలం ఉపాధి పనికి 12 రూపాయలు వేతనాన్ని పెంచారని ఇది చాలా దుర్మార్గమైన చర్యని ఇంకా పేదరికంలోకి నెట్టేసి చర్య కావున ఉపాధి పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని దాన్ని తగ్గ బడ్జెట్ను కేటాయింపులు చేయాలని కొత్తగా పెట్టిన సాఫ్ట్వేర్ రద్దు చేయాలని సమస్యలును పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గురువులు, సుందర్రావు, గౌరు నాయుడు, నూకరాజు పాల్గొన్నారు.

## ఆధార్ సేవాకేంధ్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



బొబ్బిలి, ఏప్రిల్ 26 (ప్రభాత వార్త) : ప్రజలకు ఆధార్ సేవలు మరింత అందుబాటులో తెచ్చే యందుకు గ్రామ సచివాలయం వద్ద ఆధార్ సేవా కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పల నాయుడు అన్నారు. బుధవారం మండలంలో అలజంగి గ్రామం సచివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ముఖ్యఅతిధిగా విచ్చేన ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన ఈ కేంద్రాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు శంబంగి వేణుగోపాల నాయుడు, గ్రామ సర్పంచ్ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో గడపగడపకు కార్యాక్రమంలో అలజంగిలో మూడవ రోజు గ్రామంలో ప్రతీ గడపకు వెళ్లి మీ సమస్యలుంటే చెప్పండి అని ప్రజలను అడిగి తెలుసుకొంటున్నారు. ప్రభుత్వం నుంచి మీకు ఏమి సౌకర్యాలు పొందారని తెలుసుకొని సమస్యలపై అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అల్లు బాస్కరరావు, తహశీల్దార్ రాజారావు, వివిదశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చిక్కాల

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త





ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు అన్నారు. ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఐటిడిపి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనేత లోకేష్‌బాబు సారధ్యంలో ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి కృషి చేసి తద్వారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడానికి మనమందరం కృషి చేయాలని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఐటిడిపి ప్రతినిధులు వినీత్, కోట నరేష్, తరుణ్ ఆదిత్య, మహమ్మద్‌గౌస్‌లు శిక్షణ ఇచ్చారు.

## నెహ్రూ ఫుల్ బ్రైట్ స్కాలర్షిప్‌పై గీతంలో సదస్సు

రుషికొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



భారత్ అమెరికా దేశాల మధ్య మేధోపరమైన సహకారానికి గాను యుఎస్ ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా భారతీయ పరిశోధకులు విద్యార్థులు అధ్యాపకులకు అందిస్తున్న నెహ్రూ ఫుల్ బ్రైట్ స్కాలర్షిప్‌పై గీతంలో బుధవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు యుఎస్-ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ భారతీయ వ్యవహారాల మేనేజర్ గాయిత్రీ సింఘాల్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు భారతీయులకు బోధన, పరిశోధనలలో విదేశీ భాషా విభాగంలో అందిస్తున్న వివిధ స్కాలర్‌షిప్ ల వివరాలు వాటికి కావలసిన అర్హతలు దరఖాస్తు విధానం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ మరియు ఫుల్ బ్రైట స్కాలర్షిప్ గ్రహీత ప్రొఫెసర్ నళినీ బిక్కిన తనకు లభించిన అవకాశాలను గుర్తింపును వివరించారు. గీతం ఆదర్ కెరీర్ ఆప్షన్స్ డిప్యూట ఈ డైరెక్టర్ డాక్టర్ బి రవికాంత్ తమ విభాగం ద్వారా ఉన్నత విద్యా అకాశాలతో పాటు దేశ విదేశాలలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న స్కాలర్షిప్ లపై అవగాహన కలిగిస్తున్నట్లు వెల్లడించారు.

## 30 నుంచి శ్రీబలిగిరి ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలు

జగదాంబ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త



వెంకటేశ్వరమెట్ట దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీబలిగిరి ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 30వ తేదీ నుంచి వచ్చేనెల మే 6వ తేదీ వరకు వార్షికకళ్యాణ మహోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ఇఒ జి.రమాభాయి తెలిపారు. ముఖ్యంగా 1వ తేదీరాత్రి 7 గంటల 30 నిమిషాలకు శ్రీభూ నీలాసమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజు అష్టోత్తరాలు, కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు సన్నిధిలో నిర్వహిస్తామని, వైదికకార్యక్రమాలను ఆలయ అర్చకుల ఉజి.వీరరాఘువాచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ శాస్త్రప్రకారం నిర్వహిస్తారు. 6వ తేదీ రాత్రి 7 శ్రీపుష్పయాగముతో వార్షిక కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి. భక్తులు యధావిధిగా స్వామివారిని దర్శించుకోవచ్చు వార్షిక కళ్యాణమహోత్సవాలలో పాల్గొనదలచిన భక్తులునేరుగా ఆలయ అర్చకుని, సిబ్బదిని సంప్రదించి పేరు, గోత్రనామాలను నమోదు చేసుకోవాలని స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొనదలచినవారు 1,116 చెల్లించి తగినరసీదు పొంది దంపతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ ఇఒ రమాభాయి తెలిపారు.

## పలు సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన ప్రదర్శన

జగదాంబ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



కార్మికులకు సామాజిక బాధ్యత కల్పించాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి పర్మినెంట్ చేయాలని, జాతీయ కార్మిక విధానాన్ని రూపొందించాలని, కార్మికులకు కనీస వేతనానికి బదులు, జీవనవేతన విధానం నిర్ణయించాలంటూ కార్మికులు ఆందోళనకు దిగారు. బిఎంఎస్, బిపిఎంఎస్ సంఘాలకు అనుబంధంగా కొనసాగుతున్న ఇండియన్ నేవీ సివిలియన్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో వీరంతా బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. దేశ ఆర్థిక ప్రయోజకనాలదృష్ట్యా నాలుగు తీర్మానాల్ని ఇప్పటికే బిఎంఎస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్త ఆందోళనలో భాగగా బిఎంఎస్/బిపిఎంఎస్ అనుబంధ ఐఎన్‌సి మజ్దూర్ సంఘ్ కార్మికులు నేవల్ డాక్‌యార్డ్ విజయ్‌నగర్ గేట్ ఎదురుగా ధర్నాను నిర్వహించారు. సంఘం స్థానిక అధ్యక్షులు పి.విద్యాసాగర్, గౌరవాధ్యక్షుడు పి.దేముడునాయుడు, కార్యదర్శి ఎస్.రాజేష్, సురేష్, విశ్వేశ్వరరావు సహచర కార్మికులతో కలిసి ఫ్లెక్సీలు చేతబట్టి, జెండాలు ఎత్తి కొద్దిసేపు నినాదాలిచ్చారు.

## కృష్ణ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్వచ్ఛభారత్

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-3 యూనిట్-4 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవాశిబిరంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నేడు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రెల్లి వీధిలో చెత్తా చెదారాలను తొలగించి వీధుల్ని శుభ్రపరిచారు. ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చేవిధంగా ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. స్వచ్ఛ భారత్ వైపు ఆడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పాల ఉమామహేశ్వరరావు డాక్టర్ వి సుధీర్ భారతి డాక్టర్శామ్యుల్ డేవిడ్ రాజ్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగసాయి నాటక గ్రంథాలయం వార్షికోత్సవాలు

### నాటక రచయితలకు సత్కారాలు

జగదాంబ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త



రంగసాయి నాటక గ్రంథాలయం 11వ వార్షికోత్సవ వేడుకలు నాటక గ్రంథాలయం వ్యవస్థాపకుడు, నటుడు బాదంగీరుసాయి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో నటక రచయితలు, నటులు, దర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో రైటర్స్ అకాడమి వ్యవస్థాకులు వివి రమణమూర్తి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రముఖ రంగస్థల నటులు రచయిత డాక్టర్ మీగడ రామలింగస్వామి ఆత్మీయ అతిధిగా హాజరుకాగా నటులు డాక్టర్ రాజాకృష్ణమూర్తి, నటులు బొట్టా వేణు,నటులు బి.మాల్యాద్రి, మేడమస్తాన్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఎన్.నాగేశ్వరరావు,తన్మయిక్రియేటివ్స్ బిఎస్.చంద్రశేఖర్ అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన పూర్వ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థి ప్రొఫెసర్ వివిఎస్‌రాజు

ఏయూ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త





ఆంధ్రా యూనివర్సిటీ 98వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 1956-1960 బ్యాచ్‌కు చెందిన ప్రముఖ సివిల్ ఇంజినీరింగ్ పూర్వవిద్యార్థి రాజు యూనివర్సిటీని సందర్శించారు. ప్రొఫెసర్ వివిఎస్ రాజు మాజీ ప్రొఫెసర్, డీన్-ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ అండ్ సైంటిఫిక్ రీసెర్చ్ ఐఐటి మద్రాస్ మాజీ డైరెక్టర్ ఐఐటి ఢిల్లీ యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 15 రోజుల వేడుకలను నిర్వహిస్తుంది. ప్రొఫెసర్ వివిఎస్‌రాజు, ప్రొఫెసర్ పివిజిడిప్రసాద్‌రెడ్డి, ఎయు గౌరవ ఉపకులపతి ప్రొఫెసర్ సివిఎస్‌,సత్యనారాయణరెడ్డి, సివిల్‌ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.డిఆర్‌ప్రసాదరాజు, మాజీ సైంటిస్ట్ జీ.డిఎస్‌టి న్యూఢిల్లీ, ప్రొఫెసర్ కె.రాజగోపాల్, అనుబంధ ప్రొఫెసర్, సివిల్ ఇంజినీరింగ్‌ఎయు వై.వి.రావు, ఎయుచైర్మన్, ఇతరసభ్యులు ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం ద్వారా ప్రొఫెసర్ రాజు ఏర్పాటు, క్రీడా మైదానాల విస్తరణ, ఇన్నోవేషన్ సెంటర్ (ఎఎ హబ్) ఏర్పాటు, ఒపెన్ ఆడిటోరియం పునరుద్ధరణ తదితర వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రొఫెసర్ ప్రసాదరెడ్డి వివరించారు. యూనివర్సిటీ అభివృద్ధి కార్యక్రమాలకు ముగ్గురు ప్రొఫెసర్ వివిఎస్‌రాజు 3 సంవత్సరాల కాలానికి సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఛైర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంకా, సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఎల్ అండ్ టి నుండి ఆర్థిక సహాయం పొందుతానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ వివిఎస్‌రాజు సివిల్ ఇంజినీరింగ్ విభాగాన్ని సందర్శించి ఎయు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ వ్యవస్థాపక వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ సర్ సిఆర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత అతను అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, రిసెర్చ్ స్కాలర్‌ల ప్రయోజనాల కోసం సివిల్ ఇంజినీర్లకుప్రస్తుత దిన సవాళ్ళు అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. వివిధ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఎల్ అండ్ టి నుండి ఆర్థిక సహాయం పొందుతానని హామీ ఇచ్చారు. ప్రొఫెసర్ వివిఎస్‌రాజు సివిల్ ఇంజినీరింగ్ విభాగాన్ని సందర్శించి ఎయు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ వ్యవస్థాపక వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ సర్ సిఆర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత అతను అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, రిసెర్చ్ స్కాలర్ల ప్రయోజనాలకోసం సివిల్ ఇంజినీర్లకు ప్రస్తుత దినసవాళ్ళు అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో సివిల్ ఇంజనీర్ల పాత్రను ప్రొఫెసర్ రాజు ఎత్తిచూపారు, సానుకూల ఉద్దేశ్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ ఉపన్యాసానికి 150 మందికి పైగా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు హాజరయ్యారు.

## స్వదేశీ కంపోస్ట్ పెల్లెటైజేషన్ టెక్నిక్

### 250 మందికి పైగా ఆంధ్రా రైతులకు ప్రయోజనకరం

జగదాంబ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

ఆహారభద్రత ప్రపంచానికి ఒక సంక్షోభం. రైతుల జీవనోపాధికి వ్యవసాయానికి ముప్పుతో పాటు, భారతదేశానికిపెద్దసమస్య. 2022 గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో భారతదేశం 121 దేశాలల్లో నూట ఏడో స్థానంలో ఉంది. వ్యవసాయ జీవనోపాధి, ఆహార వృధా సంక్షోబాన్ని పరిష్కరించడానికి కృషిచేస్తూ, గీతం ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక రైతు సంఘాలను శక్తివంతం చేస్తుంది. ఒకప్రత్యేకమైన కంపోస్ట్ పెల్లెటైజేషన్ ప్రాజక్ట్ ద్వారా ఆహారవ్యర్థాలను పెంచుతూ, వ్యవస్థాపక నైపుణ్యాలను అభవృద్ధి చేయడంలో వారికి సహాయం చేస్తుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (భారతప్రభుత్వం)కింద సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ (సీడ్) విభాగం నుంచి దాదాపు రూ.40 లక్షల గ్రాంట్‌ను అందుకున్న ఈ ప్రాజెక్ట్ ఆహారవ్యర్థాలు, నాణ్యమైన వ్యవసాయ కంపోస్ట్ లభ్యత ద్వంద్వ సమస్యలను పరిష్కరిస్తుంది. కంపోస్ట్ చేసిన ఆహార వ్యర్థాలను చిన్న గుళికలుగా కుదించి, వాటిని సులభంగా నిర్వహించడం, రవాణాచేయడం ద్వారా తయారు చేయబడిన కంపోస్ట్ గుళికలను ఉత్పత్తిచేయడంలో శిక్షణను అందించడం ద్వారా రైతులకు ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం దీని లక్ష్యం. ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది ఆగస్టు వరకు కొనసాగుతుంది. మంచి నాణ్యమైనెరువుకోసం డిమాండ్ ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాలకు ప్రాజెక్ట్‌ను కొనసాగించి విస్తరిచాలని డీమ్డ్ టుమ్డ్ టుబి యూనివర్శిటి గీతం యోచిస్తుంది. ఈ ప్రాజెక్టుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జివిఎంసి రైతు సంఘాలు, దేవాలయాలతో సహా వివిధ వాటాదారుల నుండి మద్దతు లభించింది.

## మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు చిత్తశుద్ది ఉంటే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ తెరిపించు-లేదంటే రాజీనామా చేయాలి

### -13 వేల మంది రైతుల కన్నీళ్ళు మంత్రి గుడివాడకు కనిపించడం లేదా?

### -సెల్ఫీ చాలెంజ్ విసిరిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

13 వేల మంది రైతుల జీవతాలు ముడిపడిన తుమ్మపాల షుగర్‌ఫ్యాక్టరీని తెలుగుదేశం పార్టీ హయాంలో నారా చంద్రబాబునాయుడు 36 కోట్ల రూపాయల నిధులతో తెరిపిస్తే మంత్రి గుడివాడ అమర్నాధ్ షుగర్‌ఫ్యాక్టరీని మూసివేశాడని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. ఫ్యాక్టరీని తెరిపించలేని మంత్రిగుడివాడ అమర్నాధ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. షుగర్‌ఫ్యాక్టరీ ఆస్తులను మంత్రి గుడివాడ అమర్నాధ్ దోచుకుంటున్నారన్నారు. తన ఛాలెంజ్‌ను తీసుకునే దమ్ముందా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనకాపల్లి నడిబొడ్డున ఇచ్చిన హామీ ఏమయ్యిందని ప్రశ్నించారు. రైతులంతా ఏకం కావాలని షుగర్‌ఫ్యాక్టరీ ఆస్తులను వైకాపా నాయకులు దోచుకునేకుట్ర జరుగుతోందన్నారు. వేలాదిమంది రైతుల కన్నీళ్ళలో రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోతుందన్నారు. ఇప్పటికే షుగర్‌ఫ్యాక్టరీ ఆస్తులను వైకాపా నాయకులుతమ పేర్లమీద వేసుకుంటున్నారని ఆరోపించారు. షుగర్ ఫ్యాక్టరీ భాగస్వామ్యరైతులదని, దీనిపై ప్రతి పైసా కూడా రైతులకే చెందుతాయని అన్నారు.

## గంగాపుష్కరాల త్రివేణి సంగమం వద్ద భక్తులకు నారాయణ సేవలు

జగదాంబ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త



విశాఖపట్నంలో నిత్యం అన్నదానాలు నిర్వహిస్తున్న శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ, గంగా పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమం వద్ద వచ్చిన భక్తులకు, నారాయణ సేవలను అందిస్తున్నారు ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ గంగాపుస్కరాలకు ప్రయాగ పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులకు మూడు రోజుల పాటు, రోజుకు 2వేల మంది వరకు, మహాన్నదానం చేయాలని సంకల్పించామన్నారు. అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదన్నారు. నిత్యాన్నదానం లక్ష్యంగా వివేకానంద సంస్థలో ప్రతిరోజు అన్నదానాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ గంగా పుష్కరాలకు ఈ మహా అన్నదానానికి సహాయం చేసిన దాతలు, కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ ఛైర్మన్ వంకాయల తాతాజీ, మట్టపల్లి చలమయ్య, లీడర్ అధినేత వివిరమణమూర్తి, డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, సంఘ సేవకులు ద్రోణంరాజు శ్రీవత్సవ, కళాహాస్పిటల్ డాక్టర్.పి.వి.రమణమూర్తి ఈ మహాఅన్నదానానికి సహాయాన్ని అందించారన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాలకు సేవలు అందిస్తున్నవారు వివేకానంద సంస్థ గౌరవ సభ్యులు గజపిస్వామి, సభ్యులు పి.నల్లరాజు, వి.దానయ్య, వి.తాతబ్బాయి. సిహెచ్.అప్పారావు, పి.నూకాలమ్మ, ఎస్.శ్రీరామ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రముఖుల ప్రశంసలు పొందిన 'ఊహల్లో తేలాల' ఆల్బమ్ సాంగ్ ఆవిష్కరణ



జగదాంబ, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రూపొందించిన 'ఊహల్లో తేలాల' ఆల్బమ్ సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. అభయ్ ప్రొడక్షన్ బ్యానర్‌లో ధనుంజయ్ అండ్ టీం నిర్మించిన థీమ్‌సాంగ్ హైదరాబాద్ ప్రసాద్ స్క్రీన్‌పై ప్రదర్శించబడి ప్రముఖ సంగీత దర్శకులు కోటి, ఆర్‌పి పట్నాయక్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. అదేప్రదర్శనను బుధవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో విశాఖ నగర ప్రముఖులు, కళాకారులు,ప్రజల సమక్షంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్టార్‌మేకర్ ఎల్.సత్యానంద్,రైటర్స్ అకాడమి వ్యవస్థాపకులు వి.వి.రమణమూర్తి, రాజ్‌మతాజ్ ఈవెంట్స్ మీనాక్షి అనంతరామ్, ఎయు ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మహమ్మద్‌ఖాన్,ఆంధ్రామ్యాజిక్ అకాడమి అధ్యక్షుడు బిఎస్ రెడ్డి, విశాఖ ఫిల్మ్ సొసైటీ వ్యవస్థాకులు నరవ ప్రకాశరావు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెల్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, ఏప్రిల్ 26,ప్రభాతవార్త



అనకాపల్లి మండలం పిసినికాడ పంచాయతీ బిఆర్‌టినగర్‌లో 25.50 లక్షల రూపాయలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్‌హెల్త్ క్లినిక్ (వెల్నెస్ సెంటర్)ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను, వైద్య అధికారులను అడిగి తెల్సుకున్నారు. అత్యవసర వైద్యానికి ఎటువంటి మందులు అందుబాటులో ఉన్నాయన్న విషయాన్ని కూడా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉండాలని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏ లక్ష్యంతో ఈ వెల్నెస్‌సెంటర్లను ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం నెరవేరేలా వైద్యులు వ్యవహరించాలని కోరారు. ఆసుపత్రిలో మందులకొరత లేకుండా చూసుకోవాలని అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కొంకోట పంచాయతీకార్యాలయ ఆవరణలో శంకరనేత్రాలయ ఏర్పాటుచేసిన యాత్ర వైద్య శిబిరాన్ని మంత్రి అమర్నాథ్ సందర్శించారు.

## ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ తల్లి పెద్దకర్మలో పాల్గొన్న ప్రముఖులు

అగనంపూడి, ఏప్రిల్ 26,ప్రభాతవార్త



అగనంపూడి పునరావాస కాలనీ కొండయ్యవలసలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారయణ తల్లి స్వర్గీయ బలిరెడ్డి గంగరాజమ్మ (98)ఈనెల 14న మృతిచెందిన విషయం తెలి ందే, ఈ సందర్భంగాఆమె స్వగృహం వద్ద జరిగిన పెద్దకర్మలో సీనియర్ వైఎస్ఆర్సీపి రాష్ట్రనాయకులు మాజీమంత్రివర్యులు దాడి వీరభద్రరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు 88వ వార్డుకార్పొరేటర్‌ఐ మొల్లి ముత్యాలనాయుడు, 85వ వార్డు ఇన్‌చార్జి ఇల్లపు ప్రసాద్ రాష్ట్ర ఐఎన్‌టియుసి నాయకులు మంత్రి రాజశేఖర్ రాష్ట్రబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.పూర్ణానంద శర్మ 85వ వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి ధశేంద్ర, జనసేన పార్టీ నాయకులు విందుల వెంకటరమణ, అగనంపూడి మండల బిజెపి అధ్యక్షులు కోసూరు తాతారావు, కాపునాడునాయకులు బోండాఅప్పారావు, విశాఖజిల్లా టిడిపి నాయకులు నెల్లి శ్రీనివాసరావు, కసిపల్లి శ్రీనివాసరావు, దానబాల పైడికొండ, తలారి వెంకటరమణ, విశాఖ పార్లమెంటరీ టిఎన్టీయుసి ప్రధానకార్యదర్శి కోర్రాయి నాగార్జునరావు, సర్వహిత చారిటబుల్‌రటస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గుదేసుశీల గజేంద్ర, వివిధ ఆలయ కమిటీల ప్రతినిధులు కొయ్య వెంకటరమణరెడ్డి, ఇందల సతీష్ బుదిరెడ్డి అప్పారావు, కట్టపైడిరాజు, మదుగుల నర్సింగరావు, వివిధ మహిళా సంఘాల నాయకురాల్లు మక్కా లక్ష్మి,ఢిల్లీ తులసీ పట్టా రత్నకుమారి, దాసరి సత్యవేణి, కర్రీ అప్పలనరసింహా విందుల తులసీ బాయ్, స్థానిక గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, బంధువులు,మిత్రులు హాజరై బలిరెడ్డి గంగ రాజమ్మకు ఘన నివాళులర్పించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
గవరపాలెం బ్రాంచ్ (కోడ్-11112), అనకాపల్లి

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ (11112), అనకాపల్లి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/హామీదారు(లు): మెస్సర్స్ శ్రీ వెంకట నాగలక్ష్మి క్లాత్ షాప్, ప్రొప్రయిటర్ : పూడా అచ్చయ్య శెట్టి,** తండ్రి : లేటు వెంకటరమణ, డి.నెం.11-6-7, స్టేషన్ రోడ్డు, అనకాపల్లి, అనకాపల్లి జిల్లా - 531001. ( **సిసి ఖాతా నెం. 31785225329**) వారు **తేది.20-02-2023** నాటికి **రూ.9,02,000/-** (అక్షరాల తొమ్మిది లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే) + **తేది.21.02.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.21-02-2023**న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.24-04-2023**న **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.20-02-2023** నాటికి **రూ.9,02,000/-** (అక్షరాల తొమ్మిది లక్షల రెండు వేల రూపాయలు మాత్రమే) + ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్ (11112), అనకాపల్లి** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం, అనకాపల్లి సబ్ రిజిస్ట్రీ, అనకాపల్లి, పెద్దవీధి పడమర రోడ్డు వైపు, టి.ఎస్.నెం.1102పి మరియు బ్లాక్ నెం.19 వద్ద కొత్త అసెస్‌మెంట్ నెం.1087013979, (పాత అసెస్‌మెంట్ నెం.5414/7) మరియు కొత్త డి.నెం.11-6-6/1, (పాత డి.నెం.11-6-6) లోని 279.375 చ॥గ॥లు లేదా 233.686 చ॥మీ॥లు మొత్తంలో 139.687 చ॥గ॥లు లేదా 116.846 చ॥మీ॥ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి శ్రీమతి పూడా నాగలక్ష్మి, భర్త : అచ్చయ్య శెట్టి గారికి చెందినది. **(డాక్యుమెంట్ నెం.1131/2000, తేది.29.04.2000 ప్రకారం) హద్దులు : తూర్పు:** స్టేషన్ రోడ్డు, **దక్షిణం:** పుడా పీపుల్ మరియు ఇతరుల లేన్, **పడమర:** ఈ ఆస్తికి చెందిన గోడ మరియు ఆ తరువాత గల జక్కుల లక్ష్మీరాజ్యం మరియు ఇతరుల ఆస్తులు, **ఉత్తరం:** ఈ ఆస్తికి చెందిన ఉమ్మడి గోడ మరియు సొంట్యానా అన్నపూర్ణమ్మ గారి ఆస్తి.

తేది : 24-04-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : అనకాపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం, అనకాపల్లి బ్రాంచ్



**బైంక్ ఆఫ్ బడౌదా Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా**
మహారాణిపేట బ్రాంచి
డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530002.
ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**డిమాండ్ నోటీసు**

**ఋణగ్రహీత/హామీదారులకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ ఛాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) క్రింద మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం జారీచేయబడిన నోటీసు.**

**ఋణగ్రహీతలు : 1)** మెస్సర్స్ ప్రవీణ్ పైప్‌లైన్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు **ప్రొప్రయిటర్ శ్రీ మర్రి కేశవరావు,** 50-79-9, గణేష్ నగర్, సీతమ్మపేట, వార్డు నెం.16, విశాఖపట్నం-530016.
**2) శ్రీ మర్రి కేశవరావు,** డి.నెం.14-21-79, బి సి రోడ్డు, సంజీవ్ కాలనీ, కొత్త గాజువాక, విశాఖపట్నం-530026.
**హామీదారులు : 1) శ్రీమతి మర్రి జయ,** డి.నెం.14-21-79, బి సి రోడ్డు, సంజీవ్ కాలనీ, కొత్త గాజువాక, విశాఖపట్నం-530026.
**2) శ్రీ మర్రి ప్రవీణ్, తండ్రి. ఎమ్. కేశవ రావు,** డి.నెం.14-21-79, బి సి రోడ్డు, సంజీవ్ కాలనీ, కొత్త గాజువాక, విశాఖపట్నం-530026.
**1) ఓవర్ డ్రాఫ్ట్ (75550400000035), 2) టెర్మ్ లోన్ (75550600002166)**

**విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచి, విశాఖపట్నం మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం - వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.13.04.2023** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు ఈ నోటీసును స్వీకరించలేకపోయినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.10.04.2023** నుండి నిరర్ధక ఆస్తిగా **(ఎన్.పి.ఎ)** పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తము **రూ.73,61,666.76 పై (అక్షరాల డెబ్బై మూడు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల అరవై ఆరు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**చర మరియు స్థిరాస్తి వివరములు**

**ప్రాథమిక ఆస్తి :** ఓవర్ డ్రాఫ్ట్ : పుస్తక ఋణములు, నిల్వలు తనఖా ఉంచబడినవి.
టెర్మ్ లోన్ : ఆస్తి యొక్క EMDTD
**కొలేటరల్ ఆస్తి :** విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ యొక్క సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని పెద గంట్యాడ గ్రామం యొక్క సర్వే నెం.64/11బి ప్రకారం 198 చ॥గ॥లు లేదా 165.55 చ॥మీ॥లు విస్తీర్ణంలోని భూమి నందు ప్లింత్ ఏరియా 900 చ॥అ॥లులోని అసెస్‌మెంట్ నెం.1088034923, డి.నెం.14-21-79 తో ఉన్న ఆర్.సి.సి ఇల్లు తనఖా ఉంచబడినది. **హద్దులు : ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** సమ్మి ఈశ్వర రావు గారికి చెందిన ఆస్తి, **తూర్పు :** సంగర అచ్చియమ్మ గారికి చెందిన ఇల్లు, **పడమర :** మర్రి జనార్ధన రావు గారికి చెందిన ఆస్తి.

తేది : 26.04.2023 సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

## సిఎం సహాయ నిధి చెక్‌ను అందజేసిన డిప్యూటీ సీఎం బూడి



మాడుగుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మాడుగుల మండలం, ఎం.కోడూరు గ్రామానికి చెందిన చింత సోమశేఖరరావు అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. దీని నిమిత్తం అయిన ఖర్చుకు వివరాలతో సహా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయగా ఈ మేరకు సోమశేఖరరావు వైద్యానికి అయిన 1లక్ష రూపాయల నగదు మంజూరు చేశారు. ఈ చెక్‌ను సదరు కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి తారువలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం చెక్కు అందజేశారు. ఎం.కోడూరు సర్పంచ్ గొల్లబిల్లి సంజీవ రావు సమక్షంలో బాధితుని కుమారుడు చింత వెంకట నారాయణమూర్తికి ఉపముఖ్యమంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పడాల అప్పలరాజు, పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటనారాయణమూర్తి ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## బల్లిగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గుడి-బడి సేవలు

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



ఏలూరులోని ప్రణవ పీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ఆశీస్సులతో విశాఖలో ఉన్న ఆయన శిష్య బృందం గుడి-బడి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నగరంలోని అల్లిపురం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం (బల్లిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం)లో నిర్వహించారు. ప్రణవ పీఠాధిపతి మానసపుత్రిక ఈ కార్యక్రమం కింద మనం నివసించే పరిసర ప్రాంతాల లోని ఆలయాలను శోధిన విధంగా శుభ్రం చేశారు. ఎన్నో జన్మల పుణ్యం ఉంటే గాని ఆలయం శుభ్రం చేసే భాగ్యం కలగదని పురాణోక్తి అన్నారు. నెలకు ఒకటి లేదా రెండు పురాతన ఆలయాలను శుభ్రం చేసి వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చి ఆలయాలను పరిరక్షించాలన్నది లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను, విగ్రహాలను, ఇతర సామగ్రిని భక్త బృందం శుభ్రం చేశారు. మే 1 నుంచి ఇక్కడి వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యం లో గుడి-బడి బృందం ఆలయాన్ని శుభ్రం చేశారు.

## చింతపండును మద్దతు ధరతో జి.సి.సి కొనుగోలు చేయాలి : సిపిఎం పార్టీ డిమాండ్




అరకులోయ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజన తెగలు సేకరిస్తున్న చింత పండు ను జి.సి.సి కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం అరకు లోయ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు సేకరిస్తున్న చింతపండుకు కేజీకి జి.సి.సి చెల్లిస్తున్న ధర రూ.32.40 పైసలు మాత్రమేనన్ని, జి.సి.సి ప్రకటించిన ధరతో కూడ చింతపండు కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ఆదివాసీ గిరిజన తెగలు సేకరిస్తున్న చింతపండు గత ఏడాది కన్నా ఈ ఏడాది చింత పండు దిగుబడి, సేకరణ పెరిగిందని కానీ జి.సి.సి మాత్రం కేవలం వెయ్యి టన్నులు మాత్రమే చింత పండు కొనుగోలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. పార్వతీపురం, సీతంపేట జి.సి.సి డివిజన్ పరిధి లోని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ కొనుగోలు పూర్తి అయ్యిందని, ఇక కొనుగోలు చేయవద్దని జి.సి.సి ఉన్నత అధికార్లు ఆదేశాలు ఇచ్చారని జి.సి.సి సిబ్బంది చెబుతున్నారని చెప్పారు. పాడేరు, అరకు, చింత పల్లి, పెదబయలు, కశింపట్నం, జికె వీధి, కొయ్యూరు మొదలు జి.సి.సి. సొసైటీ ఆధ్వర్యంలో చింత పండు కొనుగోలు చేయక దళారులు అవకాశం ఉందని, తక్కువ ధరకు చింతపండు కేజీకి కేవలం 23 నుండి 25 రూపాయల వరకు కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. ఇంకా గిరిజన ప్రాంతంలో సుమారు 1000 టన్నుల చింత పండు కొనుగోలుకు అవకాశం ఉందని, తక్షణమే కొనుగోలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంత కేంద్రాలు డిపోడీ కేంద్రాలుగా మారాయని, కనీసం తూనికల అధికార్లు కూడ పర్యవేక్షణ చేయడం లేదని అన్నారు. ట్రాక్టర్ మొదలగు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కె రామారావు, పాడు బాలదేవ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాలు

నక్కపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లిలో ఆర్టీసీ కాంప్లెక్సు సమీపాన వున్న జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 14వ ఆరాధనోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 27 నుంచి మే 6వ తేదీ వరకూ ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 27న స్వామివారి ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, 28న నిత్యపూజలు, కోలాట ప్రదర్శనలు, 30న పూర్ణాహుతి, మండపారాధన, స్వామివారి సజీవ సమాధి కార్యక్రమం, మే 1న స్వామివారి ఊరేగింపు, 2 నుంచి 5 వరకూ ప్రతీ రోజూ రాత్రి ఆలయంలో భజనలు, 6వ తేదీన ఆలయం వద్ద అన్నసమారాధన వంటి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజా ప్రతినిధులుగా మాకు విలువేది?

### ప్రజాప్రతినిధులుగా మాకు విలువ ఏది అంటూ సర్వసభ్య సమావేశంలో నిలదీసిన సభ్యులు -వాడి వేడిగా ఎస్.రాయవరం మండల సర్వసభ్య సమావేశం

### -మండలంలో చెరువుల్లో మట్టి తరలింపుపై సభ్యుల ఆగ్రహం





ఎస్.రాయవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండల సర్వ సభ్య సమావేశం వాడివేడిగా సాగింది. బుధవారం ఉదయం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి కోన లోవలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంను ఎంపిడివో రామచంద్రమూర్తి ప్రారంభించగా జెడ్పీటిసి కాకరదేవి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తాము తెలిపే సమస్యలపై అధికారులు స్పందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు తాము సమాధానం చెప్పలేని స్థితిలో వున్నామన్నారు. అధికారులే మాట వినకపోతే తాము ఎందుకు ప్రజాప్రతినిధులుగా ఎందుకున్నామో తెలియడం లేదన్నారు. దీనికి సమాధానమిచ్చిన ఎంపిడివో రామచంద్రమూర్తి తెలుపుతూ నిబంధనలకు వ్యతిరేకంగా ఏ పని చేయలేదని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు వాలంటీర్లను పంపించాలనేది మేం చేయలేమని స్పష్టం చేశారు. అధికారులు ఎవరు స్పందిచలేదనేది వ్రాతపూర్వకంగా తెలియపరిస్తే వారి నుండి వివరణ కోరుతామన్నారు. అనంతరం ఇరిగేషన్ శాఖ సమీక్షలో సర్వసిద్ధి, వాకపాడు చెరువుల్లో రాత్రి సమయాల్లో అక్రమ మట్టి తవ్వకాలపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయగా, త్వరలోనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. తదుపరి స్థానిక మండల తహశీల్దారు శ్యామ్ కుమార్ తమ శాఖ ప్రగతిని తెలిపారు. గుడివాడ పంచాయితీ నుండి విడివడిన కొత్తరేవుపోలవరం గ్రామ సరిహద్దులు నిర్ణయించి సమస్య పరిష్కరించాలని సర్పంచ్ మల్లె లోవరాజు విజ్ఞప్తి చేశారు. వివిధ శాఖల అధికారులు సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొలిశెట్టి శారదా కుమారి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్‌కి మోక్షం.. మార్గదర్శిపై కక్ష సాధింపా

### -రాష్ట్ర ప్రభుత్వ తీరుపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



40 ఏళ్లుగా సుదీర్ఘ సేవలందిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలకు కట్టుబడి ఫైనాన్స్ కార్పొరేషన్లో విశిష్ట సేవలందిస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్‌పై ఎందుకంత కక్ష సాధింపని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. దేశంలో ఏ చిట్‌ఫండ్ సంస్థకు లేనటువంటి ఖాతాదారులు మార్గదర్శికి ఉన్నారని అన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధత విలువలతో కూడిన ఈ సంస్థను 40 ఏళ్ల క్రితం రామోజీరావు స్థాపించారని అన్నారు. సంస్థ ఏర్పాటు అయిన దగ్గర నుండి నేటివరకు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నారని అన్నారు. దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో ఉన్నవారు కూడా మార్గదర్శిలో డబ్బులు దాచుకుంటున్నారని, ఏ ఖాతాదారుడు అన్యాయం జరిగిందని రిపోర్ట్ చేయకుండానే రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శించడం ప్రజలను గందరగోళానికి గురి చేయడమేనని అన్నారు. మార్గదర్శి ద్వారా కొన్ని వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. అలాంటి సంస్థపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష కట్టి దర్యాప్తు పేరిట యాజమాన్యాన్ని వేధించడం మానుకోవాలని గంటా నూకరాజు హితవు పలికారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉండేటప్పుడు పాదయాత్ర చేస్తున్న సమయంలో అగ్రిగోల్డ్ బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటానని, మీకు రావలసిన ప్రతీ పైసా చెల్లించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చిన మీరు,అధికారంలోకి వచ్చిన తరువాత అగ్రిగోల్డ్ బాధితులకు ఎంతమందికి న్యాయం చేశారని నిలదీశారు. అవన్నీ వదిలేసి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మార్గదర్శి చిట్‌ఫండ్‌ను పట్టుకొని ఎందుకు వేదిస్తున్నారని అడిగారు. మార్గదర్శి ద్వారా న్యాయం జరుగుతుందని, కుటుంబానికి పెద్ద దిక్కుగా అండగా ఉంటుందని లబ్ధిదారులు అయిన ప్రజలే చెబుతున్నారని, అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అంతలా స్పందిస్తుందని గంటా నూకరాజు ప్రశ్నించారు.

## తీరప్రాంతంలో ఉచిత మెడికల్ క్యాంపు



ఎస్.రాయవరం, ఏప్రిల్26, ప్రభాతవార్త

మండలంలోని తీరప్రాంత గ్రామమైన రేవుపోలవరంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు పెనుగొల్లు వైద్యాధికారి రాజేశ్వరి తెలిపారు. బుధవారం ఉదయం రేవుపోలవరం గ్రామంలో అనకాపల్లి జిల్లా వైద్యాధికారి మానస నేతృత్వంలో జరిగిన మెడికల్ క్యాంపులో కిడ్నీ క్రియోటన్స్, కేన్సర్ వ్యాధులకు, బిపి షుగర్ థైరాయిడ్ జనరల్ చెకప్ జరిపి ప్రజలకు ఉచితంగా మందులు అందచేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్ గ్రామసర్పంచ్ చోడిపల్లి గోవిందు, సామాజిక కార్యకర్త గనగళ్ళ రాంబాబు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఈవో శ్రీనువాసరావు, హెచ్ఎస్ సాయి, హెల్త్ అసిస్టెంట్ దేవరాజ్ పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఇద్దరు మహిళలు అరెస్ట్



ఎస్.రాయవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని అడ్డురోడ్డు గ్రామానికి చెందిన కె.శ్రీనివాసరావు అనే బంగారు వ్యాపారి దుకాణంలో సోమవారం నాడు జరిగిన చోరీ కేసులో ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసినట్లు ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గ్రామానికి చెందిన కవిడి దుర్గ అలియాస్ జాన్సీ, కొల్లి మణి అలియాస్ ఆకుల పద్మలు బంగారం కొనుగోలు చేసే సాకుతో బంగారం షాపుల్లోకి వెళ్లి అక్కడి షాపు యజమాని ఇతర సిబ్బందిని మాటల్లో పెట్టి బంగారం దోచుకుంటారని, గత కొంతకాలంగా ఈ విధమైన చోరీలు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, సోమవారం జరిగిన చోరీ కేసులో భాగంగా మూడు వందల ఎనిమిది గ్రాముల వెండిని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## చేపలుప్పాడలో ఘనంగా శ్రీ పరదేశమ్మ తల్లి ఉత్సవాలు



భీమునిపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

భీమిలి మండలం, చేపలుప్పాడలో శ్రీ పరదేశమ్మ తల్లి అమ్మవారి పండుగ బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కవాలి పోటీలు అందరిని ఆకర్షించాయి. దాసులు సుధాదాస్, పోతన్న దాస్, శ్రీరామదాస్, గౌరీ శంకరదాస్ రెండు బృందాలుగా ఛలోక్తులుతో నాలుగు గంటల పైగా నిర్వహించిన ఖవాలి రంజంప చేసింది. కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, వాసిపల్లి మహేష్, మైలపల్లి పైడ్రాజు మాష్టర్, మైలపల్లి నూకరాజు, మైలపల్లి రాము, వాసుపల్లి ఎల్లారావు దాస్‌కు నోట్లతో సత్కరించారు. గీత కార్పొరేషన్ డైరెక్టర్ బాడితబోయిన రాములప్పుడు చేపలుప్పాడులో పండుగ విందును ఏర్పాటు చేశారు. వైఎస్ ఆర్సిపి పార్టీ నాయకులు, గీత కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా చేపలుప్పాడ రోడ్లన్నీ పెక్సీలతో నింపారు. టీడీపి, వైకాపా అగ్ర నాయకులు ఫోటోలతో స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## కురపల్లి గ్రామంలో కుటుంబ బోలోపతి పశు వైద్య శిబిరం

పద్మనాభం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో ఉన్నకు రపల్లి గ్రామంలో ఎస్ఓఎస్ ఆధ్వర్యంలో కుటుంబ భలోపతి పశు వైద్య శిబిర కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాండంగి పశువుల వైద్యశాల నుంచి డా.అనుపమ సిబ్బంది వచ్చి ఆవులను, కోడెదూడలను, మేకలకు తనిఖీలు నిర్వహించి, టీకాలను, విటమిన్ ఏ టాబ్లెట్స్‌ను, పశువులకు యద రావడానికి తనిఖీలు మందులు పంపిణీ చేశారు. వ్యాధులు రాకుండా టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు ఒక 50 మంది కుటుంబాలు వారి పశువులను తనిఖీ చేయించుకుని వైద్య చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వైఎస్ సిబ్బంది కర్రోతు దుర్గారాజు ప్రోగ్రాం మేనేజర్, వర్రీ సత్యనారాయణ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, చందక జానకి, మహిళా సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

## మండల స్థాయిలో ఉపాధ్యాయులకు సామాజిక తనిఖీ శిక్షణ కార్యక్రమం

### -మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణి

భీమునిపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

చిట్టివలస బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణి ఆధ్వర్యంలో భీమునిపట్టణంలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు అందరికీ సామాజిక తనిఖీ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. మౌళిక వసతులు కల్పన, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ విద్యా కార్యక్రమాలు, మధ్యాహ్న భోజన పథక అమలు తీరు గురించి, పాఠశాల తనిఖీ యాప్ గురించి రిసోర్స్‌పర్సన్‌లు కె.వి.ఎస్. సత్యనారాయణ, షిడగం సత్యారావులు శిక్షణను ఇచ్చారు. పాఠశాలలను బలోపేతం చేయడానికి తల్లిదండ్రుల కమిటీ ద్వారా ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి, క్షుణ్ణంగా పరిశీలించడానికి ఈ శిక్షణను ఇస్తున్నారని మండల విద్యాశాఖాధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమం క్షేత్రస్థాయి నుండి బాగా జరగాలని జి.సి.డి.ఓ. బేగం తెలిపారు. సర్వశిక్ష అభియాన్ ఏ.ఎస్.ఓ గీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం మండల, పట్టణ ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

### రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు వెళుతున్న

## బాక్సర్లకు అభినందించిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

సీనియర్ రాష్ట్ర స్థాయి సీఎం కప్ బాక్సింగ్. టోర్నమెంట్‌కు నర్సీపట్నం నుండి ముగ్గురు సీనియర్ ఉమె న్ బాక్సర్లు హాజరుకానున్నారు. కోలుకుల కృష్ణవేణి (65 కేజీ) వేపాడ ప్రియాంక (75కేజీ), బొంతు మౌనిక (80కేజీ)లు మే 1 నుండి 5వ తేదీ వరకు తిరుపతిలో జరగనున్న పోటీలకు ఈనెల 29న బయలుదేరి వెళుతున్నారన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఉమెన్స్ కోచ్, రిఫరీ, జడ్జీగా పాపాని మౌనిక కూడా సెలెక్ట్ అయ్యారు. ఈ మేరకు వీరంతా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను కలి శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ వీరు అందరూ నియోజకవర్గంలో సీఎం కప్ మెడల్ తీసుకు రావాలని అభినందించారు. ఎన్ఐఎస్ చేసిన బాక్సింగ్ ఉమెన్ కోచ్ కూడా మనకి ఉండటం మహిళలకు స్పోర్ట్స్‌లో బాగా రాణిస్తారని మౌనిక పే అండ్ ప్లేబ్లో కూడా శాప్ ద్వారా కోచ్‌గా శిక్షణ ఇస్తునందుకు మౌనికని అభినందించారు. సాన్ చారిటీ ఫౌండర్ నూరెడ్డి అప్పలనాయుడు, కర స్పాండెంట్ ఉమామహేశ్వరి సీఎం కప్ బాక్సింగ్కు వెళుతున్న బాక్సర్లకు రూ.10వేల నగదు స్పాన్సర్ చేశారు. కరస్పాండెంట్ ఉమామహేశ్వరిని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఇటువంటి స్పాన్సర్స్ ప్రోత్సాహకాలు వలన ఎన్నో పతకాలు తీసుకొస్తారని. క్రీడాకారులకు అందరూ సహకరించాలని కోరారు. నింజా అకాడెమీ చైర్మన్ వెలగా నారాయణరావు వెలగా జగన్నాధ్ పాల్గొన్నారు.

## కృష్ణదేవిపేట పీహెచ్‌సీని సందర్శించిన డీటీసిఓ

గొలుగొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండలంలో కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిటీసిఓ విశ్వేశ్వరనాయుడు బుధవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు ఇన్ పేషెంట్ నమోదులను పరిశీలించారు. అలాగే స్థానిక సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలు, సిబ్బంది పనితీరుపై రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. సిబ్బందితో మాట్లాడి సూచనలు సలహాలు అందించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. డాక్టర్ గాయత్రితో మాట్లాడి 24 గంటలు వైద్య సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట ఏఎస్ఆర్ విగ్నేష్, డబ్ల్యుహెచ్‌వో కన్సల్టెంట్ టీబీ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టండి



మాడుగుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కన్వీనర్ కే భవాని, ఐదవ షెడ్యూల్ సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ నరసింహమూర్తి విజ్ఞప్తి బుధవారం మాడుగుల మండలంలో ఆవురువాడలో బీజేపీని సాగనంపాలని -దేశాన్ని కాపాడుకోవాలని సిపిఐ, సిపిఎం పార్టీలు తలపెట్టిన ప్రచార భేరి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులతో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యాజమాన్యాలకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా సవరించిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ సాధ కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని ఉపాధి కూలీలను ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదంతో 33 మంది ప్రాణాల త్యాగదనుల ఫలితంగా ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. సామాన్య ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బ్యాంకుల్ని, మనం కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమలని, ఓడరేవుల్ని, ఆఖరికి మనందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు ధారాధత్వం చేస్తుందని ఈ మోడీ ప్రభుత్వం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల్ని విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడుగా మల్లి



చోడవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో జరిగిన మహాజన సోషలిస్టు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరఆంధ్రా జిల్లాల ఇన్‌చార్జ్ మమ్ముడి వరపు చినసుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని జిల్లాలోను నూతన కమిటీలు నియామకం జరుగుతున్న తరుణంలో అనకాపల్లి జిల్లాకి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా యువసేన అధ్యక్షుడుగా యలకా మల్లి బాబుని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో నాకు ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించినందుకు ముందుగా అన్న కృష్ణ మాదిగకి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్ సుబ్బారావు మాదిగకి, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కొల్లి చిన్న అప్పారావుకి, ఇన్‌చార్జ్ ఏలుసురి గాటీలుకి, అలాగే ఇతర పెద్దలం దరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మల్లిబాబు అన్నారు. అనకాపల్లి జిల్లాలో మాదిగ యువకులను అందరినీ చైతన్యవంతులను చేసి కృష్ణ మాదిగ అడుగు జాడల్లో నడిపిస్తాం తెలుపుతున్నానన్నారు.

## మాడెం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

### బడుగు బలహీనవర్గాల వారికి న్యాయం చేసేది జగన్ మాత్రమే : సర్పంచ్ కుందేరి రామకృష్ణ

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు సాధ్యమవుతాయని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. బుధవారం దామనాపల్లి పంచాయి తీ మాడెం గ్రామంలో కన్వీనర్లు గృహసారధులతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డినే గెలిపించుకోవటానికి సహకరించాలని అభ్యర్థించారు. గృహ సారథులు బాలేశు, చిలకమ్మా, వైసిపి కార్యకర్తలు మోహన్, భాస్కర్, మల్లేష్ పాల్గొన్నారు.

## పెదవలస దేవరపల్లి సచివాలయాలను సందర్శించిన పిఓపిఆర్డి

### సక్రమంగా విధులు నిర్వహించి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండాలి : ఈఓపిఆర్డి పాపారావు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలో పెదవలస, దేవరపల్లి సచివాలయాలను ఈఓపిఆర్డి పాపారావు, సెక్రెటరీ బాలకృష్ణ సందర్శించారు. వారు సచివాలయం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామపంచాయితీలో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచడం కొరకు, ఎస్‌డబ్ల్యూ పిసి షెడ్ల నిర్వహణ గురించి, వేసవి ఎద్దడిని నివారించి త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు, ఎస్‌డి జి సర్వే గురించి, ఫీవర్ సర్వే గురించి చర్చించటం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈవో పిఆర్ డి.పాపారావు, సెక్రెటరీ కిట్లంగి బాలకృష్ణతో పాటు సచివాలయం సెక్రెటరీ ఎం.సోమరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ముక్కలి వినయ్, డిజిటల్ అసిస్టెంట్ కే.ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆధార్ సర్వేపై సమీక్ష వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బందికి

## ఆదేశాలు జారీ చేసిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండలంలో రింతాడా-1 సచివాలయాన్ని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సందర్శించారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఆధార్ కార్డులో ఎటువంటి ఆధారాలు లేని 0-5సం.లు, ఐదు నుండి 18 సం.లు గల వారి వివరాలు సేకరించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులు

### సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వైద్యులు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలో వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుండటంతో దేవరాపల్లి పంచాయితీ మల్లికార్జున గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని దేవరాపల్లి పంచాయితీ సెక్రెటరీ సీదరి వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు. ఏఎన్ఎం బాలమ్మ, ఎంఎల్‌హెచ్‌పి లింగేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ సారధ్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తు లను పరీక్షించి మందులు అందించడం జరిగిందని వివరించారు. అకడమిక్ సీజన్ సమీపిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణకుమారి, వాలంటీర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలలో టిడిపి విజయ సాధనకు

## ఉపాధ్యాయుల పాత్ర కీలకం :మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండలంలో పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో కలిసిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కాసేపు వారితో మాటామంతి కలిపి ముచ్చటించారు. మొన్న జరిగినటువంటి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి గెలుపుకు ఉపాధ్యాయులు తమకు సహకరించి ఘనవిజయం అందించినందుకు గాను స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ నిరుద్యోగ పట్టబద్రులకు, ఉపా ధ్యాయులకు, యువతీ యువకులకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మరువలేదని ప్రతి ఒక్క పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే దిశగా పోరాటం చేస్తున్నామని అన్నారు. అలాగే గిరిజన ఆదివాసుల హక్కుల కోసం కట్టుబడి ఉంటానన్నారు. బోయవాల్మీకి, బెంతుఒరియాలను మా గిరిజన ఎస్టీ జాబితాలో చేర్చ డాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్నటువంటి ఎంపీ ఎమ్మెల్యేలు ఈ విషయంపై స్పందించకుండా మౌనంగా ఉండడం సమంజసం కాదని అన్నారు. తీర్మానాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే గిరిజన ప్రజలు తగినశాస్తి చెబుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి ఘన విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, మండలా టిడిపి యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, మాజి జెడ్పిటిసి గంట నలినికృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జి బాబు, క్లస్టర్ ఇన్‌చార్జి పాండురాజు, పోతురాజు కృష్ణ, రంగారావు, శ్రీరాములు, పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజెఎంలో డబ్బులు రాని కార్మికులు విశాఖ జేసీఎల్‌కు రావాలి


భీమునిపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

చిట్టివలస జ్యూట్ మిల్‌లో డబ్బులు రాని కార్మికులు విశాఖ జెసిఎల్ దగ్గరికి వెళ్లడానికి బయలుదేరాలని ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. అప్లికేషన్ పెట్టుకొని డబ్బులు రానివారు, అప్లికేషన్ పెట్టుకోవాల్సిన వారు గురువారం ఉదయం 9గం.కు చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం ఆఫీస్ వద్ద ఆటోలు పెట్టడం జరుగుతుందని డబ్బులు రాని కార్మికులందరూ తప్పకుండా రావాలని సిజెఎమ్ కాంగ్రెస్ కార్మిక సంఘం, ఎఐటియుసి, టిఎన్‌టియుసి నాయకులు కోరారు.

### ప్రభుత్వ పథకాలు ప్రజలకి అందిస్తున్న ఘనత వైసిపిదే

## పొట్టి దొరపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

చోడవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు అందించడంలో వైసిపి ప్రభుత్వానికి దక్కిందని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు బుధవారం బుచ్చయ్యపేట మండలం పొట్టి దొరపాలెం గ్రామంలో రెండో రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ధర్మశ్రీ గడపగడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతూన్నయ్య లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఉదయం 6 గంటల నుండే ప్రజల వద్దకు చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. జూన్ నెల నుండి కొత్త పెన్షన్లు మంజూరు అవుతాయని తెలిపారు జగన్ పాలనలో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందడమే జగన్ లక్ష్యం అని ఆయన అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను ఆటపాటలతో ఉత్సాహపరిచారు. అంగన్వాడి పరిసరాలను పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అంగన్వాడి కార్యకర్తలను ఆదేశించారు. అంగన్వాడీలకు అందిస్తున్న జగనన్న గోరుముద్దను సద్వినియోగ పరచాలని కోరారు. గర్భిణీ బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహార మెనూ పరిశీలించారు. జడ్పిటిసి దొండారాంబాబు కొలిమెల అచ్చం నాయుడు పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

27-04Pg5:Layout 1 4/27/23 12:18 AM Page 1



# బ్రిటన్ ప్రజలు పేదవారంటున్న ప్రముఖ ఆర్థిక వేత్త

## వాస్తవ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచన



**లండన్, ఏప్రిల్ 26:** బ్రిటన్ వాసులు పేదవారేంటి? అది అభివృద్ధి చెందిన దేశం కదా? అన్న సందేహాలు రావచ్చు. బ్రిటన్‌లో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త హ్యూ పిల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూకెవాసులు తాము పేదవారమన్న విషయాన్ని అంగీకరించాలని, లేదంటే ధరల పెరుగదల ఆగదని ఆయన హెచ్చరించారు. అయితే తాము పేదలమని అంగీకరించేందుకు ప్రజలు ఇష్టపడరు అని ఆయన అన్నారు. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. 2 శాతం పరిధిలో కట్టడి చేయాలన్నది బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ లక్ష్యం. కానీ మార్చి నెలకు ద్రవ్యోల్బణం 10.1 శాతంగా నమోదైంది. పెరుగుతున్న ధరలను కట్టడి చేయడానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ రేట్లను పెంచు తోంది. ధరలకు బ్రేక్ వడకపోతే ఇక ముందు పెంచాల్సి వస్తుంది. ఈ తరుణంలో పెరిగిపోతున్న ధరలు, వేతనాలు పెంచాలనే డిమాండ్ల నేపథ్యంలో పిల్ ఇలా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదలతో వినియోగం తగ్గి, అలా అయినా ద్రవ్యోల్బణం దిగొస్తుందని అంచనా. ప్రజల వినియోగాన్ని తగ్గించడంపై అక్కడ సెంట్రల్ బ్యాంక్ దృష్టి పెట్టింది. అయినా అక్కడ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. బ్రిటన్‌లో ప్రజలు తాము అధ్వాన పరిస్థితుల్లో ఉన్నామన అంగీకరించాలి. తమ వాస్తవ వినియోగ శక్తితో ధరలను పెంచడాన్ని ఆపివేయాలి అని పిల్ సూచించారు.

# ట్రిపుల్ తలాక్ చట్టానికి మరింత కఠిన నిబంధనలు జోడింపు

## సుప్రీంకోర్టుకు కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** సుప్రీంకోర్టు న2017లో ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చట్టం అమలవుతున్నా ఇప్పటికీ దేశంలో విభిన్న ప్రాంతాల్లో ట్రిపుల్ తలాక్‌అమలుచేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, దీనివల్ల ఇపుడు ముస్లిం మహిళల హక్కులు, వివాహ చట్టం 2019కి కొంతమేర మరింత కఠిన సవరణలు తీసుకురావాలని సూచిస్తూ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలుచేసింది. యీ చట్టం అమలుకు వచ్చిప్పటికీ ట్రిపుల్ తలాక్ ఇప్పటికీ కొన్ని చోట్లఅమలవుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అక్రమ వివాహాలు, చట్టబద్ధత లేని వివాహాలను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనివలన ముస్లిం మహిళలకు రక్షణ లభిస్తుందని కేంద్రం సుప్రీంకు అఫిడవిట్ దాఖలుచేసింది. షాయరాభానోకేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి అఆలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలుచేసిందని, దానిపై విడాకులకు కొన్ని మార్గదర్శకాలు పాటించాలన్న తీర్పు కూడా వచ్చిందన్నారు. ముస్లిం భర్తలు ట్రిపుల్ తలాక్‌ను అమలుచేయకూడదని సూచించిందని కేంద్రం స్పష్టంచేసింది. తలాక్ ఇ బిద్దత్‌ను చదువుకున్నవారు, ఉన్నత విద్యావంతులు కూడా వినియోగించి భార్యలకు విడాకులు ఇస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రసారమాధ్యమాల్లో వస్తున్నట్లు కూడా కేంద్రం స్పష్టం చేసింది. చట్టంలో కఠిన నిబంధనలు లేక పోవడం వల్లనే పోలీసులు కూడా చర్యలుచేపట్టేందుకు నిస్స హాయులుగా ఉన్నారని ఈనేపథ్యంలోనే వివాహిత ముస్లిం మహిళలకు భద్రత కోసం 2019లో ఈ చట్టం తెచామన్నారు. లింగ వివక్షనిర్మూలన, లింగసమానత్వం దిశగా వివాహిత ముస్లిం మహిళలు కూడా తమ ప్రాథమిక హక్కులు పొందేందుకు వీలుగా ఈచట్టం అమలుకు తెచ్చినట్లు తెలిపింది. ఈచట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగంలోని 14,15,21, 25 అధికరణాలను ఉల్లంఘించిందని అందువల్ల ఈ చట్టం రద్దుచేయాలని కోరుతూ లెక్కలేనన్ని పిటిషన్లు సుప్రీంలో దాఖలయిన నేపథ్యంలో కేంద్రం తన అఫిడవిట్‌లో వివరాలను అందించింది. సుప్రీంకోర్టు షాయిరాబానో కేసులో మెజార్టీ నిర్ణయాలమేరకరు ట్రిపల్ తలాక్‌ను పక్కనపెట్టాలని తీర్పుచెప్పింది. ముస్లిం భర్తలు తమ భార్యలకు విడాకులు చట్టబద్ధంగా తీసుకోవాలని, సుప్రీం ఆదేశించింది. దీనితో ఒక బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టి ఆమోదింపచేసారు. అనంతరం 2019లో ముస్లిమ్ మహిలల హక్కులు, వివాహభద్రత చట్టం అమలుకు తెచ్చినట్లు కేంద్రం తన వాదనలు వినిపించింది.

ట్రిపుల్ తలాక్‌చట్టం చెల్లదన్న పిటిషన్లలో ఎంతమాత్రంవాస్తవాలు లేవని కేంద్రం తన వాదనను వినిపిస్తూ ఈ చట్టం అమలు అయినా కూడా దేశంలో ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లో ట్రిపుల్‌తలాక్ అమలుచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కూడ సుప్రీంకు వివరించింది.

# బోర్నవిటాకు బాలల హక్కుల పరిరక్షణ సంస్థ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** జాతీయ స్థాయిలో పనిచేస్తున్న బాల లహక్కుల పరిరక్షణ సంస్థ పౌష్టికాహార డ్రింక్‌గా పేర్కొంటున్న బోర్నవిటాపై తప్పుడు ప్రచారం విరమించలని ఆదేశించింది. మాండలెజ్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో వస్తున్న బోర్నవిటాకు ప్రస్తుతం ప్రచారంచేస్తున్న




అన్ని వ్యాపార ప్రకటనలు తప్పు దారి పట్టించేవిగా ఉన్నాయని, పాకేజింగ్, లేబుల్స్ మొత్తం అన్నింటినీ ఉపసంహరించాలని ఎన్‌సిపిసి ఆర్ ఆదేశించింది. బోర్నవిటాలో చక్కెరశాతం ఎక్కువ ఉందని హక్కుల కార్యకర్తలు ఫిర్యాదులతో బాలల హక్కులపరిరక్షణ సంస్థ వెంటనే రంగంలోకి దిగి మాండలెజ్ కంపనీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రేవంత్ హిమత్‌సింగ్కా అన్ని ప్లాట్‌ఫామ్‌లపైనుంచి ఈ విడియోను తొలగించారు. మాండెలెజ్ కంపెనీ లీగల్‌నోటీసు జారీచేయడంతో ఈ హక్కుల కార్యకర్త విడియోను తొలగించారు. అప్పటికే 12 మిలియన్లమందికిపైగా ఈ విడియోను చూసారు. బోర్నవిటా తనంతతానుగానే ఆరోగ్యడ్రింక్‌గా ప్రచారంచేస్తోందని అయితే ఈ ఉత్పత్తిలో అధిక చక్కెర ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయని దీనివల్ల చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావంచూపిస్తుందని చెప్పారు. మీ ఉత్పత్తి ప్రచారం, లేబుల్, ప్యాకేజింగ్; డిస్‌ప్లే, వ్యాపారప్రకటనలు అన్నీ కూడా ప్రజలను తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని ఎన్‌సిపిసిఆర్ వెల్లడించింది. వెంటనే ఇలాంటి ప్రకటనలన్నింటినీ ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కూడా బాలల హక్కులపరిరక్షణ సంస్థ స్పష్టంచేసింది. అయితే ఈ వైరల్ అయిన విడియోలపై బోర్నవిటా ఇప్పటికే స్పందించింది. తాము ఏడు దశాబ్దాలుగా ఈ ఉత్పత్తిని మార్కెట్ చేస్తున్నామని, వినియోగదారుల నమ్మకం, విశ్వాసాన్ని చూరగొన్నట్లు తెలిపారు. పౌష్టికాహార నిపుణుల బృందం ఆధ్వర్యంలో అన్నింటినీ పరిశీలించిన తర్వాతమాత్రమే తాము ఉత్పత్తికి విడుదల చేస్తామని అన్నారు. అలాగే ఆహార ఉత్పత్తుల శాస్త్రవేత్తల తనిఖీలుకూడా తప్పని సరిగా ఉంటాయన్నారు.

# భారత సంతతి తంగరాజును ఉరితీసిన సింగపూర్



**సింగపూర్, ఏప్రిల్ 26:** భారత సంతతికి చెందిన వ్యక్తి తంగరాజు సుప్పయ్య (46)ను సింగపూర్ అధికారులు ఉరి తీశారు. కాగా తంగరాజు సింగపూర్‌కు కేజీ గంజాయిని అక్రమంగా తరలించారనే కేసులో దోషిగా తేలిన విషయం విదితమే. ఈ క్రమంలో కోర్టు ఉరిశిక్ష విధించింది. దీంతో ఉరిశిక్షను అధికారులు అమలు చేశారు. వివరాల్లో వెళితే, సింగపూర్‌కు కిలోకిపైగా గంజాయిని రవాణా చేసేందుకు తంగరాజు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల్లో తంగరాజు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దీంతో తంగరాజుకు అక్టోబరు 9, 2018లో న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున చాంగి జైలులో తంగరాజు సుప్పయ్యను ఉరి తీసినట్లు ఆయనకుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సుప్పయ్య కుటుంబసభ్యులు, ఐక్యరాజ్య సమితి యాక్టివిస్టులు విజ్ఞప్తులు చేసినప్పటికీ సింగపూర్ అధికార యంత్రాంగం ఉరి శిక్షను అమలు చేసింది. ఇదిలా ఉండగా, తంగరాజు సుప్పయ్య కుటుంబ సభ్యులు, యాక్టివిస్టులు ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సింగపూర్ అధ్యక్షుడు హాలిమా యాకోబ్‌కు చివరి నిమిషంలో లేఖ రాశారు. అయినప్పటికీ ఉరి శిక్షను అమలు చేయడం విశేషం. అయితే తంగరాజు నేరం చేయలేదనే బలమైన ఆధారాలు లేకపోవడంతో ఈ కేసులో దోషిగా తేలాడు. ఆయనకు విచారణ సమయంలో కూడా పరిమితంగా లీగల్ మద్దతు లభించిందని యాక్టివిస్టులు చెబుతున్నారు. మరోవైపు తంగరాజు ఉరిశిక్షపై ఆయన కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వారం తంగరాజు ఉరిశిక్షకు సంబంధించిన నోటీసు వచ్చిన తర్వాత ఛాంగి జైలులో గ్లాస్ కిటికీ మధ్యలో నుంచి తాము సుప్పయ్యను చూసేందుకు ప్రయత్నించామని తెలిపారు. ఈ రోజు వస్తుందని తంగరాజు మానసికంగా సిద్ధమై ఉన్నారని, అన్యాయం జరిగిందని ఆయన భావిస్తున్నారని చెప్పారు. కాగా సింగపూర్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలున్నాయి. సమాజాన్ని సంరక్షించాల్సిన బాధ్యత తమపై ఉందని సింగపూర్ చెబుతోంది. అందుకు ఇలాంటి చట్టాలు అవసరమని స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాలు సరఫరా చేసిన వారికి కఠిన శిక్షలను అమలు చేస్తున్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాంబు బెదిరింపు మెయిల్‌తో ఉలిక్కిపడింది. పాఠశాల ఆవరణలో బాంబులు ఉన్నాయని పేర్కొంటూ ఇ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు ఆ పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. అయితే అలాంటిదేమీ కనుగొనలేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఢిల్లీలోని మధుర రోడ్‌లో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు తెలిపారు. బుధవారం పాఠశాల అధికారుల నుంచి ఈ విషయమై తమకు ఫోన్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తాము హుటాహుటినా సంఘటనా స్థలికి చేరుకుని పాఠశాలను వెంటనే ఖాళీ చేయించామని చెప్పారు. ప్రస్తుతానికి ఎలాంటి పేలుడు పదార్థాలు కనుగొనలేదన్నారు. ఈ నెల ప్రారంభంలో ఢిల్లీలోని సాదిక్‌నగర్‌లో ది ఇండియన్ స్కూల్‌కి ఇ-మెయిల్ ద్వారా వచ్చిన బాంబు బెదిరింపు మరువక ముందే అలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకోవడం విశేషం. అయితే ఆ ఘటనలో బాంబు స్క్వాడ్, ఇతర ఏజెన్సీలు తనిఖీలు చేపట్టగా, అలాంటివేమీ కనిపించలేదు.

# ప్రపంచదేశాల్లో 68.66 కోట్లకుపెరిగిన కరోనా కేసులు

## 68.60 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 26:** ప్రపంచ దేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. కొత్త కేసులతో చిన్న చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.60 లక్షలమంది చనిపోయారు. మరో 39,443 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.92కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమందివరకూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6417 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6563 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.27 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,678 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.04 కోట్లవరకూ నమోదుకాగామరో 1.44 కోట్లమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షల మంది చనిపోయారు. మరో 10,148 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకపైగా నమోదు కాగా మరో 7,14,870 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు కరోనా బాధితులుంటే 2,58,714 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకు నమోదు కాగా మరో 4,75,429పరిస్థితి విషమంగా ఉంది. 19 ద్వీపదేశాల్లో 1.41 కోట్లకు కరోనా బాధితులుంటే వారిలో 27,119 చనిపోయారు.

# అత్యంత సంక్లిష్ట సమయాల్లోను భారత్ సాహస నిర్ణయాలు

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

## ప్రధాని నరేంద్రమోడీ



**సోమ్‌నాథ్, ఏప్రిల్ 26:** అత్యంత సంక్లిష్టపరిస్థితుల్లో కూడా భారత్ సాహసోపేతనిర్ణయాలు తీసుకుని అన్ని క్లిష్ట సమయాలను అధిగమించ గలిగిందని వ్యతిరేక శక్తు లు ఓపక్క హెచ్చరిస్తున్నా అన్ని అడ్డంకులను అధిగ మిస్తూ ముందుకు పోతున్నదని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి అత్యంత అభి వృద్ధి చెందిన దేశంగా రూపు దాల్చేందుకు భారత్‌కు అన్ని శక్తులు ఉన్నాయని మోడీ చెప్పారు. సౌరాష్ట్ర తమిళ్ సంగమ్ ముగింపు వేడుకలో వర్చువల్‌గా మోడీ ప్రసంగించారు. విభిన్న సంస్కృతులతో మేళవించిన దేశంగా భారత్ ఇప్పటికీ కొనసాగుతుందని, అన్ని మతాలు భాషలతో సంబందాలను పటిష్టంచేసుకుంటుందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్ సంగమమ్ ఈసందర్భంగాప్రధాని ఏక్ భారత్ శ్రేష్‌భారత్ కార్యాచరణను ముందుకు తీసుకు వెళతామని ప్రకటించారు. గుజరాత్; తమిళనాడుల మధ్య మరింత సాంస్కృతిక స్నేహసంబంధాలను మరింత పెంపొందించేదిశగా పనిచేస్తామని వెల్లడించారు. అభివృద్ధిచెందిన దేశంగా 2047 నాటికి రూపుదిద్దే లక్ష్యంతోపనిచేస్తున్నామని ఈ లక్ష్యసాధనలో ఎవరు ఎన్ని అపోహాలు సృష్టించినా ముందుకు వెళతామని చెప్పారు. తమిళనాడు, సౌరాష్ట్ర సోదర స్నేహ సంబంధాలు ఆదిశగా మరింత ముందుకు తీసుకువెళతాయని అన్నారు. విభిన్న సంస్కృతుల మేళ వింపును మనం ముందుకు తీసుకెళుతున్నామని విభిన్న భాషలు, సంస్కృతుల మేళవింపుతో సంఘటితంగా ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. 75 ఏళ్ల స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటున్న భారత్ లో సంస్కృతి, వారసత్వ సాంప్రదాయాలు సుస్థి రంగా ఉన్నాయన్నారు. బానిస మనస్తత్వంనుంచి దేశ ప్రజలకు విముక్తి లభిస్తోందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్‌సంగమమంతో లక్షలాది స్వాతంత్ర్య సమరయోధుల కలల సాకారం అవుతున్నాయని, ఏక్ భారత్ శ్రేష్టభారత్‌ఆవిర్భావానికి ప్రాణత్యాగాలుచేసిన మహనీయుల కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గుజరాత్, తమిళనాడులో అనేక అంశాల్లో సారూప్యత ఉందని అన్న మోడీ విదేశీయుల దండయాత్రలో సౌరాష్ట్రనుంచి తమిళనాడుకు వలస పోయిన చరిత్ర కొంతవరకే పరిమితమని అన్నారు. అంతకు ముందు నుంచి కూడా రెండురాష్ట్రాలమధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. పవిత్ర సోమ్ నాథ్‌పై విదేశీయుల దండయాత్ర జరిగినపుడు సౌరాష్ట్ర ప్రజలు తమిళనాడుకు పరారయ్యారని, వారి విశ్వాసాలు, గుర్తింపు పరిరక్షించుకున్నారన్నారు. తమిళనాడు ప్రజలు వారిని హృదయపూర్వకంగా ఆహ్వానించారని, అన్ని వసతులు కల్పించి కొత్త జీవితాలకు నాందిని పలి కారన్నారు. ఏక్‌భారత్‌శ్రేష్టభారత్‌కు అంతకంటే ఉదా హరణ ఏముంటుందన్నారు. తమిళ సాధుపుంగడువు తిరువల్లువార్‌ను ఉటంకిస్తూ సాంస్కృతిక విభేదాలకు తావులేకుండా సామరస్య వాతా వరణం పెంపొందించేందుకు పరస్పరం కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉంద న్నారు. మీరంతా తమిళసంస్కృతిని ఆమో దించారని అదేసమయంలో సౌరాష్ట్రప్రాంత అభి రుచులు, భాష, సాంప్రదాయాలను మరువరాదన్నారు.



# ప్రచారానికి చిన్నబ్రేక్ రెస్టారెంట్‌లో దోసెలు వేసిన ప్రియాంక

**మైసూరు, ఏప్రిల్ 26:** కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బిజీగా గడుపుతున్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తన ప్రచారానికి చిన్న బ్రేక్ ఇచ్చి రెస్టారెంట్‌లో దోశ తీసుకున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్‌ప్రతినిధులను అడిగి దోశ తయారీ వివరాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్, పార్టీప్రధాన కార్యదర్శి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సింగ్ సూర్జేవాలా మరికొందరుసీనియర్లతోకలిసి మైసూరులోని అత్యంత ప్రాచీన హోటల్ మైలారి హోటల్‌కు ఉపాహారం సేవించేందుకు వెళ్లారు. ఇడ్లీ, దోశ తిన్న తర్వాత ప్రియాంక దోశ తయారీ వివరాలు తెలుసుకునేందుకు ఆసక్తిచూపించారు. రెస్టారెంట్ యజమాని అందుకు వెంటనే అంగీకరించి కిచెన్‌లోకి ఆమెను తీసుకుని వెళ్లారు. దోసె బాణలిలో ఉన్న పిండిని ప్రియాంక పొయ్యిమీద ఉన్న తవ్వాపై వేసి దోసెలు తయారుచేసారు. అయితే నాలుగు దోసెలు వేస్తే వాటిలో రెండు మాడిపోయాయి. సకాలంలో తీయకపోవడం వల్లనే ఇలా జరిగిందని, రెండుదోసెలు ఎంతో మంచిగా వచ్చాయని రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు. ప్రియాంక ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని, ఆతని కుటుంబంతో సెల్ఫీ దిగారు. దోసె తయారీలో తనకు మెళకువలు నేర్పినందుకు ఆమె వారికి ధన్యవాదాలు తెలిపారు.


# ప్రధాని మోడీకి, రాహుల్‌కి పోలికా: యెడియూరప్ప



**బెంగళూరు, ఏప్రిల్ 26:** లింగాయత్ సిఎం అవినీతిపరుడు అని ఆరోపణలు చేసిన మాజీ సిఎం సిద్ధరామయ్య లింగాయత్ కులం మొత్తాన్ని అవమానించారని మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప మండిపడ్డారు. కర్ణాటక గురించి రాహుల గాంధీకి ఏమీ తెలుసు? ఎన్నికల సమ యంలో యువరాజు అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నాడని యడియూరప్ప ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి ఏమైనా పోలిక ఉందా, ఇద్దరి మధ్య నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, మోడీ ముందు రాహుల్ గాంధీ ఏమాత్రం పనికిరారని, ఈ విషయమ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సంచనల వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో ముస్లింల రిజర్వేషన్ల రద్దును మొదట తాను స్వాగతించానని, అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో కోర్టు ఎలాంటి తీర్పు ఇచ్చినా తాము గౌరవిస్తామని యడియూరప్ప అన్నారు. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 140 స్థానాల్లో విజయం సాధించి మరోసారి మేమే అధికారంలోకి వస్తామని మాజీ సిఎం యడియూరప్ప ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో మేమే అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, వారి కలలు నెలవేరయని మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప వ్యంగంగా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు వరకు తాను ఎన్నికల ప్రచారం చేస్తానని, 70 అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటానని యడియూరప్ప వివరించారు. కాంగ్రెస్‌లో వర్గ పోరు మొదలైయిందని, మాజీ సిఎం సిద్ధరామయ్య ఓ దిక్కు, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ మరో దిక్కు వెళుతున్నారని యడియూరప్ప ఆరోపించారు. 2013 నుంచి 2018 మధ్య కాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నీటి పారుదల శాఖలో భారీ అవినీతికి పాల్పడిందని, బిడిఎ స్కామ్, ఎస్పీ, ఎస్టీ విద్యార్థుల కోసం పరుపులు, దిండ్లు కొనుగోలు చేయడానికి భారీ మొత్తంలో లంచాలు తీసుకుందని, ఆ మధ్యకాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 100కు 100శాతం అవినీతికి పాల్పడిందని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప విరుచుకుపడ్డారు.

# సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలం

## ప్రపంచంలోనే రెండో అతిపెద్దది



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మెక్సికో సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బిలమని తెలిపారు. దీనిని మెక్సికోలోని యుకాటన్ ద్వీపకల్పం తీరంలో చేటుమల్ బేలో కనుగొన్నారు. ఇది సుమారు 900 అడుగుల లోతు 1,47,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని తెలిపారు. దీనికి టామ్ జా అని పేరు పెట్టారు. టామ్ జా అంటే మయన భాషలో లోతైన నీరు అని అర్థం. వాస్తవానికి ఈ భారీ బిలాన్ని 2021లో కనుగొన్నారు. ఈ విషయాన్ని ఫ్రాంటియర్ ఇన్ మెరైన్ సైన్స్ అనే సైంటిఫిక్ జర్నల్ ఇటీవలే ప్రచురించింది. దక్షిణ చైనా సముద్రంలో కనుగొన్న డ్రాగన్ బిలం ప్రపంచంలోనే అతి పెద్దది. దీని తర్వాతి స్థానం టామ్ జా ఆక్రమించింది. ఈ బిలాల్లో ఆక్సిజన్ శాతం చాలా తక్కువగా ఉంటుంది. సూర్య కిరణాలు ఉపరితలం వరకే ప్రసరిస్తాయి. దీని అడుగుభాగంలో సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. బిలాల్లోని ప్రత్యేక పరిస్థితులు శిలాజాలను సంరక్షించడానికి తగిన వాతావరణాన్ని సృష్టిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా అంతరించిపోయిన జాతులను గుర్తించడంలో ఇవి సహాయపడతాయి.

2012లో బహామాస్ దేశంలోని బిలాల్లో ఇతర జీవులు ఏవీ మనుగడ సాగించలేని చోట బ్యాక్టీరియాను కనుగొన్నారు. ఇతర గ్రహాలపైనా మనుగడ సాగించగల జీవరకాలపై కీలక సమాచారాన్ని అందించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9629, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,16,736

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9629 కేసులు నమోదయ్యాయి. మృతి 29 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 16, 736కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,23,045మంది కోలుకోగా 62,293మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,398 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,62,842కి చేరగా, 80,08,786మంది వరకు కోలుకున్నారు. 1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,88,580కి చేరింది. అందులో 68,01,635మంది కోలుకున్నారు. 71,766మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,259కి చేరింది. అందులో 40,43,020 మంది కోలుకున్నారు. 40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36 ,06,854కి చేరింది. అందులో 35,65,205 మంది కోలుకున్నారు. 38,064 మరణించారు.

# మహారాష్ట్రలో పూర్తికాలం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే

## డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ స్పష్టీకరణ



**విజయపుర, ఏప్రిల్ 26:** మహారాష్ట్రలో ముఖ్యమంత్రిపదవినుంచి ఏక్‌నాథ్‌షిండేను బిజెపి తప్పిస్తుందన్న వార్తలకు ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చెక్‌పెట్టారు. పూర్తికాలం పాటు మహారాష్ట్రముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే కొనసాగుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వం కాలపరిమితి పూర్తయ్యేంతవరకూ షిండే సిఎంగా కొనసాగుతారని తెలిపారు. వచ్చే అసెంబ్లీఎన్నికలవరకూ ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని, తర్వాత మేం ఎన్నికల్లో పోరాడి మహారాష్ట్రలోమరోసారి విజయం సాధిస్తామని ఫడ్నవిస్ తెలిపారు. బాబలేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి విజయపురలో ప్రచారంచేసేందుకువచ్చిన ఫ్నడిస్ మాట్లాడుతూ మహారాష్ట్రలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిరాధారమని అంతా మీడియా సృష్టేనని ప్రకటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తరచూ బెలగావి సరిహద్దుపరంగా వివాదాలు ఎదుర్కొంటున్నదన్న ప్రశ్నకు ఆయన జవాబివ్వలేదు. ఈ అంశంప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలోఉన్నందున వ్యాఖ్యానించలేనన్నారు. కర్ణాటకలో సరిహద్దుల్లో ఉన్న 865 సరిహద్దు గ్రామాలకు మహారాష్ట్రప్రభుత్వ ఆరోగ్యభద్రత పథకాన్ని అమలుచేస్తోంది, బిజెపి ప్రభుత్వం ఈస్కీంకోసం ఎలాంటి కొత్త ఉత్తర్వులు కూడా జారీచేయలేదన్నారు. గతకాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలుచేసారని, మా ప్రభుత్వం హయాంలో కాదని మేం ఇందుకు సంబంధించి సరైన ఆధారాలు కూడా చూపించామన్నారు. సరిహద్దుగ్రామాల్లోని కన్నడ ప్రజలపట్ల మహారాష్ట్రప్రభుత్వం వివక్ష చూపిస్తోందన్న ఆరోపణలపై ఫడ్నవిస్ స్పందించారు. ఇవన్నీ నిరాధారమని ఆప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులన్నింటినీ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం నాలుగుశాం రిజర్వేషన్ల నిలిపివేతను ఫడ్నవిస్ సమర్థించారు. మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించదని, బిజెపి ప్రభుత్వం ఈ పొరపాటును తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను సవరించిందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న ఈ వ్యవహారంపై ప్రభుత్వానికి సానుకూల తీర్పు వస్తుందని విశ్వసిస్తున్నట్లు డిప్యూటిసిఎం ఫడ్నవిస్ తెలిపారు.

# టార్గెట్ ముఖ్తార్ అన్సారీ - యోగి లిస్టులో మరో పేరు!



**లక్నో, ఏప్రిల్ 26:** ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ ఎపిసోడ్ తర్వాత ముఖ్తార్ అన్సారీ కుటుంబం తెరపైకి వచ్చింది. దీంతో ముఖ్తార్ అన్సారీ, అతని కుమారుడు అబ్బాస్ అన్సారీలకు కష్టాలు పెరుగుతున్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా జైల్లో ఉన్న తండ్రీకొడుకులను ఆదాయపు పన్ను శాఖ అధికారులు విచారించవచ్చని ప్రచారంజరుగుతోంది. రూ.125 కోట్ల వ్యవహారం కేసులో వీరిని విచారించే ఛాన్స్ ఉంది. మరోవైపు ముఖ్తార్ అన్సారీ భార్య అఫ్షాన్‌పై ఉత్తరప్రదేశ్ పోలీసులు 50 వేల రివార్డును పెంచారు. ముఖ్తార్ అన్సారీ 2021 నుంచి బందా జైలులో ఉన్నారు. యూపితో పాటు పంజాబ్‌లో కూడా ముఖ్తార్‌పై కేసులు నమోదయ్యాయి. 1987లో ఓ కాంట్రాక్టు విషయంలో ముఖ్తార్‌పై మొదటిసారి హత్య ఆరోపణలు వచ్చాయి. ముఖ్తార్ అన్సారీపై ఇప్పటివరకు 61 కేసులు నమోదయ్యాయి. ఇటీవల యూపి పోలీసుల నేరస్థుల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పోలీసులు రివార్డు ప్రకటించిన 12 మంది నేరస్తుల పేర్లు ఉన్నాయి. ఇందులో ముక్తార్ అన్సారీ భార్య అఫ్షాన్ అన్సారీపై 406, 420, 386, 506 సెక్షన్ల కింద కేసునమోదు చేశారు. ముక్తార్ అన్సారీ, అఫ్జల్ అన్సారీలకు సంబంధించి గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఘాజీపూర్ ఎంపి, ఎమ్మెల్యేల కోర్టులో ఏప్రిల్ 29న నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. 2005లో మౌ అల్లర్లకు సంబంధించి అన్సారీపై ఆరోపణలు వచ్చాయి.

**హీరో అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డిల క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైన సందర్భంగా నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడారు.**

## 'ఏజెంట్' తర్వాత అఖిల్ స్పాన్ మరోస్థాయిలో ఉంటుంది:

**ఈచిత్రం మీ బ్యానర్‌లో ప్రతిష్టాత్మక చిత్రం కదా...ఎక్సయిట్‌మెంట్ ఉందా? ఒత్తిడి ఫీలవుతున్నారా?**
రెండు రకాలుగా ఉంది. నిజాయితీగా చెప్పాలంటే కొంచెంత ఒత్తిడి అయితే ఉంది.. ఫలితం గురించి కాదు.. గత నెల రోజులుగా రాత్రి పగలు యూనిట్ అంతా పనిచేస్తోంది. చాలా పెద్ద సినిమా గంటన్నర సీజీవర్క్ . ప్రతి ఫ్రేం లో సీజీ ఉంటుంది. ఇదంతా ఒత్తిడితో కూడుకున్నదే.

**ఏజెంట్ ఏ విషయంలో బిగ్ మూవీ?**
ఏజెంట్ భారీ స్పాన్ ఉన్న సినిమా సై సినిమా అనగానే అవుట్ డోర్ ఉంటుంది.. అన్నీ ఫారిన్ లొకేషన్స్... యాక్షన్ సీనన్స, కొరియోగ్రఫీ చేసిన తర్వాత ఎడిటింగ్ చేసిన తర్వాత మార్పులు వస్తే కష్టం. మామూలు ఎంటర్‌టైనర్స , డ్రామా మూవీల్లో చిన్నచిన్న తప్పులు ఉంటే సర్దుకుపోవచ్చు. ఏజెంట్ లాంటి మూవీకి అది కుదరదు.. అందుకే చాలా సమయం తీసుకుంది.



**బడ్జెట్ కూడ మార్కెట్‌కు మించి ఉందని విన్నాం?**
ఇది వరకే చెప్పాను. మార్కెట్ అనేది ఇంకలేదు. కంటెంటే మార్కెట్.. కంటెంట్‌కు పెట్టాల్సిన ఖర్చు పెడితే దాన్ని వెనక్కి తీసుకురావచ్చు.

**మీరు స్టార్ట్ చేసినప్పటికీ ఇప్పటికీ మార్కెట్ బాగా పెరిగింది కదా.. ఇది మీకు అడ్వాంటేజ్ అయ్యిందా?**
కచ్చితంగా అడ్వాంటేజ్ . మార్కెట్ పెరుగుతుంది కాబట్టి ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ హిట్ కొడితే మనది మనకి వచ్చేస్తుం దనే నమ్మకం ఉంది..

**ఏజెంట్ పాన్‌ఇండియా సబ్జెక్టు కదా.. అటువైపు ఎందుకు ఆలోచించలేదు?**
ఏజెంట్ అందరికీ వచ్చే కంటెంట్ అయితే పాన్‌ఇండియా విడుదలకు కనీసం మూడు నెలలు సమయం ఉండాలి.. మొదట తెలుగుపై ఫోకస్ చేసి సెకండ్ వీక్ నుంచి అటువైపు ప్లాన్‌చేసే ఆలోచన ఉంది. ఇప్పటికే డబ్బింగ్ అంతా పూర్తయింది..

**బడ్జెట్ బిజినెస్ పరంగా ఇపుడు నిర్మాతలు కష్టాలు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయం ఉంది కదా?**
నా వరకూ నేను చాలా హ్యాపీ అండీ..సినిమా మొదలుపెట్టినపుడే మేం పెద్ద సవాల్‌ని తీసుకుంటున్నామనే క్లారిటీ ఉంది.. మేం ఒక లక్ష్యంతో వచ్చాం. జేంట్ విడుదలైన తర్వాత అఖిల్ స్పాన్ డిఫరెంట్‌గా ఉంటుంది..

**ఏజెంట్ ఎలా ఉండబోతుంది?**
ఈ సినిమా యాక్షన్ ఫిల్మ్ కథ.. భిన్నంగా ఉంటుంది. ముగ్గురు ఏజెంట్స్ మధ్య జరిగే కథ. ఎమోషన్స్ కూడ బలంగా ఉంటాయి. అఖిల్‌కు బిఫోర్ ఏజెంట్ ఆఫ్టర్ ఏజెంట్‌లా ఉంటుంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉంటాయి. ఆశ్చర్యపరుస్తాయి.. గొప్ప థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమిది.

**నిర్మాతగా ఏజెంట్ మీకు ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది?**
ఏజెంట్ డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ చాలా ఒత్తిడిలో విడుదల చేస్తున్న సినిమా ఇది. ఒక డేట్‌ను లాక్ చేసి ఎలాగైనా ఆ డేట్‌లో రావాలని అనుకున్నాం.. ఆ డేట్ కోసం గత నెలరోజులుగా డే అండ్ నైట్ కష్టపడ్డాం..

**భోళాశంకర్ అప్‌డేట్స్ గురించి?**
యాక్షన్ పార్ట్ జరుగుతోంది. ఆగస్టు 11న విడుదల చేస్తున్నాం.

# అందరికీ నచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

గోపీచంద్, డైరెక్టర్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. గోపీచంద్ మాట్లాడుతూ, ఎక్కడా రాజీపడకుండా సినిమాకు కావాల్సిన ప్రతిదీ



మేకర్స్ అందించి గ్రాండ్‌గా నిర్మించారని అన్నారు.. డింపుల్ హాయతి బాగా నటించిందన్నారు.. మిక్కీ జే మేయర్ సంగీతం బాగుందన్నారు.. ఇప్పటికే పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు. మే 5న ఈచిత్రం విడుదల అవుతుందని అన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, సినిమా అవుట్‌పుట్ చూశాక చాలా నమ్మకగా అన్పించిందన్నారు. ఈచిత్రాన్ని ఇంత గ్రాండ్ స్కిల్‌లో చేయటానికి పూర్తి సహకారం అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌గారికి, వివేక్ గారికి కృతజ్ఞతలు అన్నారు. ఎంటర్‌టైన్ మెంట్స్, ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన సినిమా అన్నారు.. కార్యక్రమంలో డింపుల్ హాయతి, వివేక్ కూచిభొట్ల, మధు తదితరులు మాట్లాడారు.

# హిలేరియస్‌గా 'సేవ్ ది టైగర్స్'



ప్రియదర్శి, అభినవ్ గోమటం, కృష్ణచైతన్య, పావని , జోర్దార్ సుజాత, దేవయాని ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ 'సేవ్ ది టైగర్స్'.. భార్య భర్త లమధ్య జరిగే భిన్నమైన కథల సమాహారంగా రూపొందిన ఈ సిరీస్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో ఈనెల 27 నుంచి స్ట్రీమిం గ్ కానుంది.. ఇప్పటికే ఈ సిరీస్ ఆడియెన్స్‌లో ఆసక్తిని పెంచింది. వారి అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు తేజ కాకుమాను మాట్లాడుతూ, తాను జీవి తాంతం ప్రదీప్‌గారికి థాంక్స్ అన్నారు. మంచి టీం దొరికిందని, అందరూ చాలా బాగా సహకరించారన్నారు.. అందరూ పూర్తిగాసహకరించటంతో ఈ ఏడాదిలోనే షూటింగ్ పార్ట్‌ను పూర్తిచేయ గలిగామన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ విశ్వేశ్వర్, సంగీత దర్శకుడు అజయ్, ఎడిటర్ శ్రవణ్, నటుడు చైతన్య కృష్ణ, హీరోయిన్ దేవయాని, రచయితలు విజయ్,కార్తీక్ , నటుడు అభినవ్ గోమటం, నటి పావని, నటి సుజాత,నటుడు ప్రియదర్శి మాట్లాడారు. ఈనెల 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది.




# 'చాంగురే బంగారు రాజా' టీజర్

రవితేజ, యువప్రతిభావంతమైన ఫిల్మ్‌మేకర్స్‌తో కంటెంట్ రిచ్ సినిమాలను తీయటానికి ఆర్ట్ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. ఆర్‌టీ టీమ్ వర్క్స్. తాజా ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా.. టీజర్‌ను ఫ్రేమ్‌బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్న రవితేజ లాంచ్ చేశారు.. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. శ్వేత కాకర్లపూడి , షాలిని నంబు ఈచిత్రానికి క్రియేటివ్




ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. కార్తీక్ రత్నం హీరోగా నటిస్తున్నారు. . ఈచిత్రంలో గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది. రవిబాబు, సత్య ఈచిత్రంలో ఇతర ప్రధాన తారాగణం.. రవితేజ లాంచ్ చేసిన ఈసినిమా టీజర్‌లో మూడు పాత్రల చుట్టూ కథ ఆసక్తికరంగా తిరుగుతుంది.. సునీల్ వాయిస్‌లో కుక్కను పరిచయం చేయటంతో టీజర్ ప్రారంభం అవుతుంది.. టీజర్ హిలేయస్ గ్రిప్పింగ్ కథనాలతో క్యూరియాసిటీని పెంచింది.. కృష్ణ సౌరభ్ సంగీతం అందించారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.

**అభిరుచిగల నిర్మాతగా బెక్కెం వేణుగోపాల్ పేరొందారు.. సక్సెస్‌ఫుల్ నిర్మాతగా పేరు తెచ్చుకున్న ఆయన ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కాగా ఏప్రిల్ 27 (నేడు) ఆయన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు..ఆయన మాటల్లోనే..**



## ఇపుడు నిర్మాతలు కథ కంటే కాంబినేషన్‌నే ఎక్కువ నమ్ముతున్నారు

నిర్మాతగా బిజీగా ఉన్నాను. 2006 అక్టోబర్ 12న నిర్మాతగా నా తొలి చిత్రం విడుదలైంది.. మొదటిచిత్రం టాటా బిర్లా మధ్యలో లైలా చిత్రంతోనే తొలి సక్సెస్ అందుకున్నాను.. అక్కడి నుంచి 16 సంవత్సరాలు గడిచిపోయింది.. సినిమా తప్ప వేరే వ్యాపకం లేదు.. బిజినెస్ నాకు లేదు.. సినిమా తర్వాత సినిమా చేస్తూ వచ్చాను. నిర్మాతగా 12 సినిమాలు వేరే బ్యానర్లతో కలిసి 4 సినిమాలు నిర్మించాను.. డబ్బుల గురించి చెప్పను కానీ, అంతకంటే విలువైన అనుభవం సంపాదించాను.. ఇర్మాతగా ప్రతి సినిమాను ఇష్టంగా నిర్మించాను.. అదే నాకు గొప్ప అనుభూతి.. నాకు ఎంతో ఇష్టమైన ఫీల్డ్‌లో ఉన్నాను. సూపర్‌స్టార్ కృష్ణగారి సినిమా చూద్దామని వచ్చిన నేను ఈరోజు నిర్మాతగా ఎదగటం, నాకు ఇష్టమైన సినిమాలోఉండటం ఎంతో ఆనందంగా ఉంది.. గొప్ప సినిమాలు చేయాలన్న తపన ఉంది... ఏది చేయాలన్న కథే కావాలి.. ఆ కథల గురించి అన్వేషణ గురించి నిత్యం అన్వేషిస్తుంటాను.. భారీ బడ్జెట్ చిత్రాలు చేయకపోవటానికి రీజన్ అంటూ ఏమీ లేదు. ఒక కథ తర్వాత ఒకటి చేస్తూ వచ్చాను.. కరోనా సమయంలో రెడీ చేసుకున్న రెండు బిగ్ బ్జెట్ సినిమా కథలు ఉన్నాయి.. వాటి విశేషాలు త్వరలోనే చెబుతాను.. అంతేకాకుండా జనాధరణ కథలతో సినిమాలు నిర్మించటమే నాకు ఇష్టం.. కథ బాగుంటే ఎన్నో అద్భుతాలు జరుగుతాయి.. నన్ను ఆడియెన్స్ ఎపుడూ మోసం చేయలేదు.. నేను ఒకటి రెండు సార్లు నమ్మకాన్ని నేను వమ్ము చేశాను.. భవిష్యత్‌లో మళ్లీ అలా జరగకుండా చూసుకుంటాను.. నిర్మాతగా ఎంతో సంతృప్తిగా ఉన్నాను. ఆడియెన్స్ మన జడ్జిమెంట్‌ను నమ్ముతున్నారు.. వాళ్ల నమ్మకాన్ని కాపాడుకోవాలి అనేది మాత్రమే నామైండ్‌లోఉంది.. దిల్ రాజుగారితో జర్నీ తప్పకుండా చేస్తాను.. మా జర్నీకి దిష్టి తగలకూడదని కోరుకుంటున్నాను. ఆయన సపోర్ట్ నాకు ఎపుడు ఉంటుంది.. ఆయన జడ్జిమెంట్‌పై నాకు నమ్మకం ఉంటుంది.. ప్రస్తుతం సినిమా పరిశ్రమ గురించి చెప్పాలంటే నిర్మాతది ఎపుడూ క్లిష్ట పరిస్థితి.. సినిమా మీద నాలెడ్జ్ ఉన్న వాళ్లు అనుభవం ఉన్న నిర్మాతలు తీసిన సినిమాల్లో సక్సెస్‌రేట్ ఎక్కువ... అనుభవంతో పాటుసినిమా మీద కథ కంటే కాంబినేషన్ నమ్ముకుని ఎక్కువ సినిమాలు చేస్తున్నారు నిర్మాతల.. దాని వల్ల సినిమా సూపర్ హిట్ అయినా లాభాలు రావటం లేదు.. కాంబినేషన్ నమ్ముకుని పారితోషికాలు పెంచేయటం వల్ల సినిమాల బడ్జెట్ కూడ ఊహించని స్థాయికి చేరుకుంటుంది.. చనిపోయేంత వరకు మంచి సినిమాలు తీస్తూనే ఉండాలనేది నా లక్ష్యం..

# కమర్షియల్ మూవీగా 'అరంగేట్రం'

రోషన్.ముస్తఫా అస్కరి, శ్రీనివాస్ , అనిరుధ్, పూజ, లయ, ఇందు, సాయిశ్రీ, శ్రీవల్లి, కీర్తన, సత్తిపండు , కోటేష్ మానవ తదితరులు నటిస్తున్న చిత్రం అరంగేట్రం... మహి మీడియా వర్క్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ ప్రభవ్ దర్శకత్వంలో మహేశ్వరి కె.ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 5న ఈచిత్రం రిలీజ్ కాబోతోంది. ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను బుధవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. దర్శకుడు శ్రీనివాస్ ప్రభవ్ మాట్లాడుతూ, మా ఈచిత్రం పక్కా కమర్షియల్ మూవీ అన్నారు. అయితే సైకో బేస్డ్ కాన్సెప్ట్‌తో సాగుతుందన్నారు. మంచి ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్, మంచి లవ్‌స్టోరీ ఉంటుందన్నారు.. వీటిని లింక్ చేసేలా క్రైమ్ ఎలిమెంట్ కూడ ఉంటుందన్నారు. పాటలు,ఫైట్స్, కామెడీ అన్నీ ఉంటాయన్నారు. ఆరుగురు అమ్మాయిలు, ముగ్గురు






అబ్బాయిల మధ్య ప్రధానంగా సాగేసినిమా అన్నారు. ఇందులో అనుకోకుండా నేను నటించాల్సి వచ్చిందన్నారు. నిర్మాత మహేశ్వరి కె మాట్లాడుతూ, మా చిత్రం చాలా బాగా వచ్చిందన్నారు. మే 5న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామ్నారు. తప్పకుండా అందరినీ నచ్చుతుందని అన్నారు. సంగీత దర్శకుడు గిడియన్ కట్టా, ముస్తఫా, అనిరుధ్,రోషన్ తదితరులు మాట్లాడారు.

# విశ్వక్ సేన్ హీరోగా విఎస్11

విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం విఎస్ 11( వర్కింగ్ టైటిల్) పూజా కార్యక్రామలతో బుధవారం ఉదయం ప్రారంభమైంది.. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి ప్రతిభావంతుడైన కృష్ణ చైతన్య రచన, దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు,



బోయనపల్లి వెంకట్, సుధాకర్ చెరుకూరి, రామ్ ఆచంట, గోపీ ఆచంట,సాహు గారపాటి, హరీష్ పెద్ది, దర్శకులు వంశీ అట్లూరి, మల్లిక్ రామ్, శ్రీకాంత్ ఎస్.రెడ్డి, కల్యాణ్ శంకర్ వంటి పలువురు సినీ ప్రముఖులు పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.. యువ సంచలనం విశ్వక్‌సేన్ తన అద్భుతమైన కథల ఎంపికతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఈసారి కూడ ఆయన మరో విభిన్న జానర్‌లో అద్భుతమైన కథతో వస్తున్నారు. ఈ కథ పట్ల, అందులోని ఆయన పాత్ర పట్ల విశ్వక్‌సేన్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. 90వ దశకంలో రాజమండ్రి పరిసరాల నేపథ్యంలోజరిగిన కథతో రూపొందుతున్న విఎస్11 కోసం చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఈచిత్రానికి యువన్‌శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. చిత్రం ప్రారంభం సందర్భంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి కెమెరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత దిల్ రాజు తొలిక్లాప్ ఇచ్చారు. మొదటి సన్నివేశానికి నిర్మాత వెంకట్ బోయన పల్లి దర్శకత్వం వహించారు. దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత రామ్ ఆచంట చేతులమీదుగా స్క్రిప్టును యూనిట్‌కు అందించారు. మే నుంచి ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు'

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో సుహాస్ హీరోగా తెరకెక్కుతున్న 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' ఆడియో రైట్స్‌ను సోనీ మ్యూజిక్ సొంతం చేసుకుంది.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు , దర్శకుడు వెంకటేష్ మహా ఈచిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు.. షార్ట్ ఫిల్మ్స్‌తో కెరీర్ మొదలు కలర్‌ఫొటో సినిమాతో సాలిడ్ హిట్ అందుకున్న సుహాస్.. కేవలం యూత్‌కు నచ్చే కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు మాత్రమే కాకుండా రీసెంట్‌గా రైటర్ పద్మభూషణ్ వంటి సినిమా చేసి ఫ్యామిలీ ఆడియెన్స్‌కూడ దగ్గరయ్యారు సుహాస్... ప్రస్తుతం సుహాస్




హీరోగా చేస్తున్న అంబాజీపేట... మూవీ ఇపుడు షూటింగ్ పనులను పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. జీఏ2 పిక్చర్స్, దీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్, వెంకటేష్ మహా నిర్మాణంలో దుష్యంత్ కటికనేనిని దర్శకుడిగా పరిచయం చేస్తూ ధీరజ్ మొగిలినేని ఈ సినిమాను నిర్మించారు.. ఈచిత్రంలో మ్యారేజ్ బ్యాండ్‌లో పనిచేసే మల్లి అనే కుర్రడిగా సుహాస్ ఈసినిమాలో నటిస్తున్నారు.. తాజాగా యూనిట్ ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'మదర్ థెరిసా అండ్ మీ'

మదర్ దెరిసా అండ్ మీ.. అనే శక్తివంతమైన ఈ కథ.. ఆశ, కరుణ, ప్రేమలతో సమ్మిళితమైన ముగ్గురు అసాధారణ మహిళల జీవితం మదర్ థెరిసా అండ్ మీ. సినిమా మంచి మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం పోస్టర్‌ను విడుదలైన అతి తక్కువ సమయంలో సోషల్‌మీడియాలో సంచలనంగా మారి, సినిమా ప్రేమికులను ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది.. ముఖ్యంగా ఈ చిత్రం భారత దేశంలో పేదలు, రోగులు అలాగే అనారోగ్యంతో మరణానికి దగ్గరైన వారికి మదర్‌థెరిసా 1940 కాలంలో అందించిన సేవల నేపథ్యంలో తెరకెక్కించబడింది..



ఆ సమయంలో మదర్‌థెరిసా ఏ విధంగా సాయపడింది... ఆ సమయంలో ఆమె ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంది.. వీటితోపాటు ఆమె గురించి కొన్ని ప్రధాన ప్రశ్నలను, అలాగే భారత సంతతికి తెలిసిన బ్రిటీషు మహిళ కవిత కథను కూడ ఈచిత్రంలో ఆవిష్కరించారు. ఈచిత్రం మొదట ఇంగ్లీషు, హిందీలో విడుదలై తర్వాత స్పానిష్‌లో డబ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దర్శకుడ ఉ కమల్ ముసలే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈసినిమాను తెరకెక్కించారు.. బనితా సంధు, ముఖ్య తారాగణంగా నటించింది. ఈమె పంజాబీ సంతతికి చెందిన బ్రిటీషు నటి, ఈ సందర్భంగా తన పాత్ర గురంచి మాట్లాడుతూ, నిజజీవితంలో కవిత పాత్రకు నాకు చాలా దగ్గర పోలికలు ఉన్నాయని, కవిత తనలో తాను వెతుక్కునే అమ్మాయి అన్నారు మేం రిహార్సల్స్‌లో కూడ చాలా కష్టపడ్డామని తెలిపారు. కాగా మదర్ థెరిసా పాత్రలో జీవించిన నటి జాక్వెలిన్ ఫిట్షి.. కోర్నాజ్‌కు నటనలో దాదాపు 30ఏళ్ల అనుభవం ఉంది.. ఈచిత్రం క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళల ద్వారా తెరకెక్కించటం జరిగిందని, విడుదల తర్వాత ఈచిత్రానికి వచ్చే లాభాలను అనాధాశ్రమాలకు, ఆరోగ్యం, విద్య వంటి సంక్షేమ శాఖలకు అందజేయనున్నట్టు తెలిపారు. సినీ పోలీస్, పెన్ మరుధర్ ఈచిత్రాన్ని దేశ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. మదర్ థెరిసా అండ్ మీ చిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## బోరుబావికి మరమ్మతులు



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి గ్రామం దళితవాడలో నీరందించని బోరుబావికి బుధవారం మరమ్మతులు చేశారు. దీంతో దళితవాడతో పాటు సచివాలయం 2 కూడా తాగునీటి సౌకర్యం కలిగింది. ఈ బోరు పదిరోజులు కిందట పాడై తాగునీరు అందించేందుకు మొరాయించింది. ఈ విషయం సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి దృష్టికి తేగా బోరు మరమ్మతులు చేసే వ్యక్తికి పిలిచి మరమ్మతులు జరిపించారు. బోరుబావి బాగవ్వడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## కిరణ్‌చంద్ కారణజన్ముడు

**కంచిలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

కిరణ్‌చంద్ అవయవ దానం చేసి కారణజన్ముడుగా నిలిచాడని పలువురు కొనియాడారు. బుధవారం కంచిలి రాధాకృష్ణ మందిరం నుంచి రైల్వేస్టేషన్ వరకు కొవ్వొత్తులతో భారీ ర్యాలీ ప్రారంభించి రైల్వేస్టేషన్ వద్ద మానవహారంగా ఏర్పడి కిరణ్‌చంద్ అమర్‌రహే అని నినాదాలు చేశారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో ఎస్సై చిరంజీవి పాల్గొని మాట్లాడారు. కిరణ్‌చంద్‌కు మరణం లేదని అతనికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మరణించడం తల్లిదండ్రులు స్పందించి అవయవ దానం చేసి ఐదుగురు ప్రాణాలు నిలబెట్టిన కిరణ్‌చంద్ దైవపుత్రుడు అని పేర్కొన్నారు. కుమారుడుని కోల్పోయినా తల్లిదండ్రులు చేసిన ఈ ఘనమైన కార్యక్రమం జీవితంలో నిలిచిపోతుందని చెప్పారు. కిరణ్‌చంద్ లేకపోయినప్పటికి ఐదుగురికి ప్రాణబిక్ష పెట్టి సజీవంగా అందరి మనస్సుల్లో నిలిచి ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కంచమ్మ తల్లి ఆటోయూనియన్, బిసి వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు, రాజకీయ నాయకులు,కంచిలి గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## అభివృద్ధే మా ధ్యేయం

**కంచిలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

అభివృద్ధే మా ధ్యేయంగా పని చేస్తామని బూరగాం సర్పంచ్ బొడ్డు రాజేశ్వరి అప్పారావు పేర్కొన్నారు. బుధవారం కంచిలి మండలం బూరగాం గ్రామంలోని దండాసివీధిలో డ్రైనేజీ పనులను గ్రామపెద్దదాట్ల జనార్ధన చేతుల మీదుగా డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రాజేశ్వరి అప్పారావును ప్రశంసించారు.

## పాత మేఘవరంలో గడపగడపకు మన దువ్వాడ

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం మేఘవరం సచివాలయం-1 పరిధిలోని పాత మేఘవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుకుంటూ కొన్నింటిని అక్కడికక్కడే స్పందిస్తూ పరిష్కరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఒక్కొక్క ఇంటికి ఎన్నెన్ని సంక్షేమపథకాలు అందాయో గుర్తు చేశారు. జగనన్నకి ప్రజలంతా ఆశీర్వదించి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ కిల్లి గోవింద్, వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, స్థానిక సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల అధ్యక్షులు శ్రీరంగం వీరస్వామి, ఎంపిడిఓ జి.ఉమాసుందరి, ఎంపీటీసీ సూరాడ రాజారావు, మరువాడ పంచాయతీ ఇన్‌చార్జ్ గంటా ఈశ్వరరావు, వైస్ సర్పంచ్‌మంకు సింహాచలం, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకరోజు సోషల్ ఆడిట్‌పై శిక్షణా కార్యక్రమం

**సోంపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ నెల 27న ఎపిఎంఎస్ సోంపేటలో సోషల్ ఆడిట్‌పై మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 4.30 వరకు శిక్షణ ఇవ్వబడునని సోంపేట మండల విద్యాశాఖాధికారి ఎస్.జోరాడు తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరు ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా అందరు ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని తదుపరి అందరు ప్రధానోపాధ్యాయులు మీ పాఠశాల పేరెంట్స్ కమిటీకి శిక్షణ ఇవ్వవల్సి ఉంటుందని అన్నారు.

## కణితి విశ్వనాథం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**పలాస, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లాలో ఎంపీ స్వర్గీయ కణితి విశ్వనాథం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కీర్తిశేషులు కణితి విశ్వనాథం కుటుంబాన్ని కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పరామర్శించారు. ఆయనతో వున్న పరిచయాన్ని నెమరువేసుకుంటూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. నిఖార్సైన రాజకీయవేత్తగా జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు

## మేడేను జయప్రదం చేయండి



**గార, 26 ప్రభాతవార్త**

మే 1వ తేదీన జరిగే మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లు మహల తెలిపారు. గారలో బుధవారం గార మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు భద్రత కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు సుజాత, ఆశా వర్కర్లు నాయకురాలు నీలవేణి, మిడ్‌డేమీల్ నాయకురాలు లక్ష్మి, బిల్డింగాన నాయకులు పాపారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు సంతోష్, ఆటో యూనియన్ పాల్గొన్నారు.

## గణిత మేధావికి ఘన నివాళులు

**కంచిలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళులు అర్పించారు. బుధవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 103వ వర్ధంతి సందర్భంగా కంచిలి మండలం చొట్రాయిపురం గ్రామంలో గల ఎంపియుపి పాఠశాలలో గణిత అవధాని తిరుపతిరావు చేతుల మీదుగా వర్ధంతి కార్యక్రమం జరిగింది. శ్రీనివాస రామానుజన్ లక్కి నెంబరు 1729 గురించి విద్యార్థులకు విశ్లేషించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి తనిఖీలు



**జలుమూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఎసీబీ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎసిబి సిఐ కె.భాస్కరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టోల్‌ఫ్రీ ద్వారా ఎక్కువ ఫిర్యాదు చేసిన తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సర్వీసులను ప్రజలకు ఏ విధంగా అందిస్తున్నారు అనే విషయాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిబి సిఐ సత్యారావు, స్థానిక తహశీల్దార్ బి.సత్యం తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శిథిలావస్థలో హుదూద్ గృహాలు-చోద్యం చూస్తున్న ప్రజాప్రతినిధుల

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



హుదూద్ తుపాన్ సమయంలో నష్టం వాటిల్లిన బాధిత కుటుంబాలకుసొంత గూడు అందించాలనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరలేదు. ప్రభుత్వం ఇళ్లు అయితే నిర్మించారు కానీ నేటికి లబ్ధిదారులు దరి చేరని దుస్థితి నెలకొంది. దీనితో కోట్లాది రూపాయలతో నిర్మించిన ఇళ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. టెక్కలి నియోజకవర్గం పరిధిలోని సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, టెక్కలిలో ఏడేళ్ల క్రితం నిర్మించిన హుదూద్ ఇళ్లు లబ్ధిదారులు దరి చేరకపోవడంతో శిథిలమవుతున్నాయి. మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీ లక్ష్మీపురంలో ఏడేళ్ల క్రితం నిర్మించిన హుదూద్ గృహాలు ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోకుండా శిథిలావస్థకు చేరుతున్నాయి. గత తెదేపా హయాంలో లక్ష్మీపురం గ్రామం దరి కొండ ప్రాంతంలో 192 గృహాలను రూ.764.15 లక్షల వ్యయంతో ఈ గృహాలను నిర్మించారు. గృహాలైతే నిర్మించారు కానీ లబ్ధిదారులకు మాత్రం గత ప్రభుత్వం అందివ్వలేకపోయింది. ఎన్నికల కోడ్ రాకముందు తెదేపా ప్రభుత్వం లబ్ధిదారులు జాబితా సిద్ధం చేసి అందించేందుకు హడావుడి చేసినప్పటికి కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో పెద్దగా శ్రద్ధ చూపలేదు. దీంతో లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరలేదు. ఇదిలా ఉండగా దాదాపు ఏడేళ్ల క్రితం నిర్మాణం జరిగిన ఇళ్లు లబ్ధిదారులు అందివ్వకపోవడంతో శిథిలమై నివాసానికి అనుకూలంగా లేకుండాపోయాయి. ప్రస్తుతం పిచ్చి మొక్కలతో దర్శనం ఇస్తున్న ఈ గృహ సముదాయం ప్రతి బ్లాక్‌కి 8 ఇళ్లు చొప్పున నిర్మించారు. అయితే వినియోగంలోకి రాకపోవడంతో తలుపులు, కిటికీలు ప్రధాన ద్వారాలు అద్దాలు, తలుపులు పగులగొట్టారు. మెట్లు, కొన్ని చోట్ల గోడల పగుళ్లతో శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రస్తుతం ఈ గృహాలు అసాంఘిక శక్తులకు అడ్డాగా మారుతున్నాయని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు చొరవ చూపి పేదోడి సొంతింటి కల తీర్చేందుకు లబ్ధిదారులకు ఈ హుదూద్ గృహాలను అందించాలని పలువురు కోరుతున్నారు.

## అవయవ దాతకు ఘన నివాళి



**మందస, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో బ్రెయిన్‌డెడ్ కారణంగా అకాల మరణం చెంది మరి కొంత మందికి తన అవయవాలు దానం చేసిన సోంపేటకు చెందిన 10వ తరగతి విద్యార్థి ఎం.కిరణ్‌చంద్‌కు పొత్తంగి సిరిపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది కొవ్వొత్తులతో నివాళులను అర్పించారు. తాను మన నుంచి భౌతికంగా దూరమైనా మరో ముగ్గురు రూపంలో అందరిలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాడని ప్రధానోపాధ్యాయులు సిహెచ్.విశ్వనాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ అబ్బాయి తల్లిదండ్రులు యొక్క త్యాగం మరువలేనిదని గుర్తు చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఉపాధ్యాయులు సోమనాథ్, సింహాచలపతి, కరుణాకర్, భీమారావు, సుశాంత్‌కుమార్ రౌలో, ఢిల్లీ, నారాయణరావు, కామేశ్వరరావు, రుద్రయ్య, శశి, తనుజ, బాబూరావు, హరిత రాణి, మోహనరావు, వేణుగోపాల్, లక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపిని సాగనంపండి



**పలాస, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ప్రజాధనంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగం అయిన ఎయిర్‌లైన్స్, రైల్వే, విద్య, వైద్యం లాంటి అతి కీలకమైన రంగాలను కార్పోరేట్‌లకు అప్పనంగా దోచిపెడుతున్నారని, సీపీఎం సీనియర్ నాయకులు బి.ఆనందరావు అన్నారు. నేడు ప్రచార జాత వజ్రపుకొత్తూరులో ప్రారంభించి చిన్న కొత్తూరు, కిడిసింగి, తడివాడ, డోకులపాడు, చినవంక, పల్లిసారధి వరకుసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 10లక్షల కోట్లు బ్యాంకులలో సొమ్మును గుజరాత్ మోడీ అనుయాయులకు దోచి పెట్టిందని బిజిపియే అని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. సీపిఎం మండల నాయకులు ఎన్.మోహనరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రీయ విద్యా విధానాలను అభివృద్ధి చేస్తుంటే, మన మోడీ సైన్సును రద్దు చేసి భాగస్వామ్య భావజాలన్ని ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. సైన్స్ అభివృద్ధి చెందడం వలనే ఈ సమాజం ముందుకు వెళుందని ఆయన అన్నారు. మిగతా దేశాలు కంటే మనం వెనుకబడి ఉండటానికి కారణం మూఢత్వమేనని ఆయన అన్నారు. ఇలాంటి అభివృద్ధి నిరోధక బిజెపిని సాగనంపడమే సరైన చర్య అని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు టి.భాస్కరరావు, బి.సుగుణావతి, డి.భానుమతి, బి.రామకృష్ణ, డి.భాసర్రావు, ఎన్.సింహాచలం, ఎన్.ఈశ్వరమ్మ, పి.అప్పారావు, కృష్ణవేణి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి పాలన

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని మండలంలోని దంత పంచాయతీ సర్పంచ్ గొండు చాందిని మురళి అన్నారు. బుధవారం గ్రామంలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ ప్రభుత్వంలో జరుగుతున్నాయని అన్నారు. అందుకు మనందరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులు బాడాన గోవిందరావు, వెలమల కుమార్, మాజీ ఎంపీటీసీ ప్రతినిధి చల్ల తిరుపతిరావు, గృహసారథి జి.వెంకటరావు, వాలంటీర్‌కిరణ్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## డిప్యూటీ తహశీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**కోటబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మండలంలోని జియ్యన్నపేట రెవెన్యూ గ్రామం పరిధిలో సర్వే నెంబరు 1-1-1-2లో 25 ఎకరాల 80 సెంట్లు భూమి వందేళ్లుగా 34 మంది రైతులు తమ తాత తండ్రుల నుంచి దస్తావేజుల మూలంగా హక్కులు కలిగి అనుభవిస్తున్నామని ఈ భూములు రెవెన్యూ సిబ్బంది మెట్ట పోరంబోకు భూములని ఈ భూములన్ని మీ పేర్లపైకి తీసుకు రావాలంటే రైతులంతా కలిసి కొంత మొత్తం చెల్లించుకోవాలని డిటి ఒత్తిడి చేస్తున్నట్లు రైతులంతా కలిసి సోమవారం శ్రీకాకుళం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, మండలంలోని పులిబంద, బమ్మిడిపేట, రామ్మూర్తిపేట, జియ్యన్నపేట, గంగుపేట గ్రామాలకు చెందిన రైతులు ఎస్.అప్పన్న, పి.చంద్రరావు, ఎస్.ఈశ్వరరావు, బమ్మిడి రామారావు, శ్రీరాములతో పాటు 29 మంది రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ భూములు మా తాత తండ్రుల నుంచి మా స్వాధీనంలో ఉన్నాయని మా భూములకు శిస్తులు కూడా కడుతున్నామని మా పేరున 1బితో పాటు అన్ని భూహక్కులు ఉన్నాయని, అంతే గాకుండా ఈ భూములపై ఆర్ఓఆర్ నమోదు చేసి ఈ భూముల్లో బోరుబావులు తవ్వి పంటలు పండించుకుని కుటుంబ సభ్యులం జీవిస్తున్నామని, అలాగే ఈ భూములపై ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులలో రుణాలు కూడా తీసుకున్నామని ఆ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. కాగా సర్వే నెంబరు 1-1-1లో గల 25.81 ఎకరాల మెట్టుభూములు ఎఫ్ఎంబి 6 రికార్డులలో సబ్ డివిజన్ చేసినప్పటికి సర్వే ల్యాండ్ రిజిష్టర్ నందు సబ్ డివిజన్ వారి విస్తీర్ణంలతో అసామి వారి పేర్లు గతంలో నమోదు చేయుట జరగలేదని మా రైతులందరూ నిరక్షరాస్యులము అందువలన మాకు పరిజ్ఞానం లేకపోయిందని అన్నారు. అయితే కోటబొమ్మాళి తహశీల్దార్ 18-10-2022 ఒక ఎండార్స్‌మెంట్ మాకిచ్చారని, ఈ భూముల్లో ఎఫ్ఎంబి ప్రకారం 31 సబ్‌డివిజన్‌లో ఉన్నప్పటికి ఎస్ఎల్ఆర్ రికార్డు నందు పోరంబోకు గెడ్డగా నమోదు జరిగినందున రైతులు తదితర వివరములు నమోదు చేయడం వీలు పడలేదని మాకు తెలిపారన్నారు. ఈ భూముల పక్కన కాలువలు, చెరువులు, గనులు గాని లేవని సదరు భూములు ప్రభుత్వ పోరంబోకు భూముల అన్ని నిర్ధారించిన యెడల మా కుటుంబాలు రోడ్డుపైన పడాల్సి వస్తుందన్నారు. ఈ భూములపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి మాకు న్యాయం చేయాలని రైతులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

## ఆమదాలవలసలో చెరువుల కబ్జాలు, మట్టి దందాలు!

**ఆమదాలవలస, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఆమదాలవలసలో భూబాగోతాలు, చెరువుల ఆక్రమణ, మట్టి దందాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే ఈ అక్రమాల పర్వం ఊపందుకుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో చెరువులన్ని అటు అక్రమాలు, ఇటు మట్టి దందాలు యధావిధిగా జరుగుతున్నాయి. ప్రభుత్వానికి విలువైన ఆస్తులు ఉన్నప్పటికి వాటిని పరిరక్షించే అధికారులు లేరు. పట్టణానికి ఆనుకుని ఉన్న పెద్దచెరువు, కనకాంద్రి చెరువు, పాలబంద, కిల్లివాని చెరువు, పొడుగు చెరువు ఇలా అన్ని చెరువులు అక్రమార్కుల బారిన పడ్డాయి. తిమ్మాపురంలో చెరువులు కృష్ణాపురంలో చిన్నోడు చెరువు, లక్ష్ముడుపేట పరిసర ప్రాంతాల్లో ఉన్న సూరయ్య చెరువు, మరో ఐదు చెరువులు ఇటీవల వైకాపా నేత మట్టి అక్రమంగా తరలించడం వల్ల అవి పూర్తిగా చెరువు రూపురేఖలు మారిపోయాయి. అధికారులపై రాజకీయ జోక్యం ఉండడంతో చెరువులన్ని అక్రమాల పర్వంలో చిక్కుకున్నాయి. దీంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఈ తతంగం అంతా వైకాపా చోటా నాయకులు కనుసన్నల్లోనే జరుగుతంది. ఈ చోటా నాయకులు ప్రజాప్రతినిధులు పేర్లు చెప్పుకుని అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ అక్రమ పర్వానికి తెర లేపుతున్నారు. ఆమదాలవలసలో మట్టి దందాలు, అక్రమంగా జరుగుతున్నా కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యారని పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఆమదాలవలస పట్టణంలో ప్రతిపక్షం ఉందా అని అంటున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు ఇక్కడ జరుగుతున్న చెరువు కబ్జాలపై మట్టి దందాలపై ఉక్కుపాం మోపాలని పలువురు చెరువులను పరిరక్షించాలని కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త 25

## నియోజకవర్గంలో జెట్టీలు, కోల్డ్‌స్టోరేజీల నిర్మాణం చేపట్టండి

**ఇచ్ఛాపురం,ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



నియోజకవర్గ పరిధి కవిటి, సోంపేట మండలాల్లో మినీ ట్యాంకరింగ్ జెట్టీలు మరియు కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణం చేపట్టాలని సీడ్‌ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఆయన ఎపి మారిటైం బోర్డు డిప్యూటీ సిఈఓ డిఎం రవీంద్రనాధ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అలాగే బారువ బీచ్‌ను వసతులు కల్పించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించి క్షేత్రస్థాయి పర్యటన చేసి ఆవశ్యకత, ప్రయోజనాలు, ఉపాధి అవకాశాలపై పరిశీలిస్తామని చెప్పారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం



**ఇచ్ఛాపురం,ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

మండలం సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన కొరియా షన్ముఖరావు అనారోగ్యంతో మృతి చెందారు. అతనితో 10వ తరగతి చదువుకున్న ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 48,300 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, గణేష్, వెంకటరమణ, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కండ్ర కులస్తులను బిసిఎ జాబితాలో చేర్చడం పట్ల హర్షం

**ఇచ్ఛాపురం,ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



జిల్లాలో ఉన్న కండ్రకులస్తులను బిసిడి జాబితా నుంచి బిసిఎ జాబితాలో చేర్చడం పట్ల ఉత్తరాంధ్ర మైనార్టీ సంఘం హర్షం వ్యక్తం చేసింది. 20 సంవత్సరాల పోరాటానికి గాను చేర్చడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లామంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధ్యక్షులు సత్యన్నారాయణపాడి, రఘునాధ్ గౌడో, శివప్రసాద్‌పండా, రాజేంద్రపండా, శ్రీనివాస్‌దాస్, రఘునాధ్ సస్మాల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వేచ్ఛావతి సంబరాల్లో వైద్యసేవలు



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల్లో వైద్యసేవలు అందిస్తున్నట్లు డిఎంఅండ్‌హెచ్ఓ బుద్దేపల్లి మీనాక్షి చెప్పారు. ఆమె ఆలయ దర్శనం చేసుకుని ఇచ్ఛాపురంలో పర్యటించారు. ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. ఐదు శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు, సిలైన్లు అందుబాటులో ఉంచి సేవలందిస్తున్నట్లు చెప్పారు. బెల్లుపడ అర్బన్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లీనిక్ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎ.వి.నారాయణరావు, వైద్యులు చలమాజీ, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ ప్రకాష్ నిరంకుశ వైఖరికి నిరసన




**పాతపట్నం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి పాతపట్నం ఆధ్వర్యంలో పాత తాలుకా కేంద్రంలో భారీ ఎత్తున ఉపాధ్యాయులు హాజరై పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ నిరంకుశ వైఖరికి నిరసనగా ధర్నాను నిర్వహించియున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ప్రకాష్ ఏకపక్ష వైఖరిని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సంఘం నాయకులు అమర జనార్ధనరావు, పి.మురళికృష్ణ, పద్ద మోహనరావు, శంకరరావు, దువ్వాడ చలపతి, వి.బి.లక్ష్మినారాయణ, భీమసేన్ పండా, గోవిందరావు, ఎం.వి.రమణ మాట్లాడారు. తర్వాత తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

27-04Pg10exHMNWJQER:Layout 1 4/27/23 12:15 AM Page 1



# అరంగేట్రంలోనే సిక్సర్ సాధించిన అర్జున్ టెండూల్కర్



**అహ్మదాబాద్:** ఐపిఎల్‌లోభాగంగా అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో గుజరాత్ ముంబయి జట్లమధ్య జరిగినపోటీలో దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడు అర్జున్‌టెండూల్కర్ ఒక రికార్డుసాధించాడు. ఈ సీజన్‌లోనే ఐపిఎల్‌లో అరంగేట్రం చేసిన జూనియర్ టెండూల్కర్ తొలిసిక్సర్ కటొట్టాడు. తొమ్మిదోనెంబరుగా బ్యాటింగ్‌కు వచ్చిన అర్జున్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. ఈ మ్యాచ్‌లో తొమ్మిది బంతులాడిన జూనియర్‌సచిన్ 13 పరుగులుచేసి మోహిత్ బౌలింగ్‌లోనే ఔట్ అయ్యాడు. బౌలర్‌గా ఆకట్టుకున అర్జున్ బ్యాటింగ్‌లోనూ ఆకట్టుకోవడంపై సచిన్‌ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేస్తున్నారు. మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ సిక్సరే హైలైట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

బ్యాటింగ్‌లోప్రమో షన్ ఇవ్వాలని చెపుతున్నారు. అర్జున్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకుపంపితే ముంబయి జట్టుకు మంచి మేలుజరు గుతుందని సిఫారసులు పోస్టులుపెడుతున్నారు. తండ్రిలాగే తనయుడు కూడా అంటూ ట్వీట్లు వైరల్ అవుతున్నాయి. సచిన్ టెండూల్కర్ తొలిసిక్స్, అర్జున్ టెండూల్కర్ తొలిసిక్స్ కొట్టిన ఫోటోలు షేర్‌చేస్తున్నారు. 2008 మే 14వ తేదీ సచిన్ తొలిసిక్స్ కొట్టాడని, అర్జున్‌టెండూల్కర్ 2023 ఏప్రిల్ 25న తొలిసిక్స్ కొట్టాడని సోషల్‌మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.

# డబ్ల్యుటిసి ఫైనల్ ప్రాక్టీస్ విస్మరించిన టీమిండియా!



**ముంబయి:** టీమిండియాకెప్టెన్ రోహిత్ శర్మ మాట తప్పాడని ప్రచారం. ఐపిఎల్ మోజులోపడి టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్స్ సన్నాహకాలను గాలికొదిలేసాడని విమర్శలుపెరిగాయి. ఐపిఎల్ 2023సీజన్‌ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ వేదికగా ఆసీస్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్ మ్యాచ్ ఆడాలి. జూన్ ఏడునుంచి 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్‌జరుగుతుంది. పదేళ్లుగా టీమిండియా ఒక్క ఐసిసి టైటిల్‌కూడా గెలవలేదు. 2013 ఛాంపియన్స్‌ట్రోఫీ విజయం తర్వాత 2015 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2021 టి20 ప్రపంచకప్ లీగ్‌దశలోనే తిరిగి వచ్చేసింది. 2021 వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌తోపాటు 2022 టి20 ప్రపంచకప్‌లోనూ సెమీస్‌లోనే ఓటమి పాలయింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని సాధించి డబ్ల్యుటిసి ఫైనల్ చేరిన టీమిండియా ఈమ్యాచ్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది. డబ్ల్యుటిసి టైటిల్ గెలిచి ఐసిసిట్రోఫీలలేమిని భర్తీచేస్తామని కెప్టెన్ రోహిత్ అన్నాడుకూడా. ఐపిఎల్ సీజన్ జరుగుతున్నా డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ కొనసాగుతాయని ఆటగాళ్ల వర్క్‌లోడ్‌ను బిసిసిఐ ప్రత్యేకంగాపర్యవేక్షిస్తుందనికూడా చెప్పాడు. పేసర్లు ఏజట్టులో ఉన్నా డ్యూక్‌బాల్స్‌తో నెట్‌ప్రాక్టీస్‌చేస్తారన్నాడు. ఐపిఎల్‌కారణంగా డబ్ల్యుటిసి ఫైనల్‌కుఎలాంటి లోటురాకుండాచూస్తామన్నాడు. కానీ ఐపిఎల్‌ప్రారంభం అయిన వెంటనే ఈ మాటలన్నీ రోహిత్ మరిచిపోయాడు. డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ మరిచిపోయాడన్న విమర్శలు వెల్లువెత్తారు. అలాగే బిసిసిఐకూడా పెద్దగా పట్టించుకున్నట్లు లేదు,. డబ్ల్యుటిసి ఫైనల్ జట్టును కూడా ముందురోజే ప్రకటించింది. నాకౌట్‌చేరిన జట్లలోని ఆటగాళ్లు ఇంగ్లండ్ బయలుదేరి టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొంటారని బోర్డు వర్గాలు తెలిపాయి. 23నుంచి ఈప్రాక్టీస్ క్యాంప్ మొదలవుతుందని కోచ్‌రాహుల్‌ద్రవిడ్ 20నే ఇంగ్లండ్ బయలుదేరుతారని సమాచారం. మరోవైపు ఆసీస్‌మాత్రం తమ ఆటగాళ్లను ఇంగ్లండ్ పంపించి కౌంటీక్రికెట్ ఆడిస్తోంది. ఐపిఎల్ ఆడుతున్న క్రికెటర్లను మే 20లోపు ఇంగ్లండ్‌చేరాలని ఆదేశించింది.



# విక్టరీ ట్రాక్‌పైకి సిద్ధమవుతున్న రాజస్థాన్

## నేడు సిఎస్కేతో రాజస్థాన్ రాయల్స్ ఢీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసగా రెండుమ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన రాజస్థాన్‌రాయల్స్ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అవుతోంది. సొంతగడ్డపై గురువారం చెన్నై సూపర్ కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతోంది. ఆర్సీబీతో గత మ్యాచ్‌లో తృటిలో విజయం చేజార్చుకున్న రాజస్థాన్ చెన్నైతోజరిగే మ్యాచ్‌లో గెలుపొంది మళ్లీ విజయాల ట్రాక్‌లోకి రావాలనిచూస్తోంది. మరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్ వరుసవిజయాలతోజోరుమీద ఉంది.

ఇరుజట్లమధ్య గురువారంనాటిపోరు ఉత్కంఠభరితంగా మారుతోంది. రాజస్థాన్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. ఆర్సీబీతో దేవదత్ పడిక్కల్ అర్ధసెంచరీతో చెలరేగడంతో రియాన్‌పరాగ్‌మరోసారి బెంచ్‌కే పరిమితం అవుతాడు. తొలి మ్యాచ్‌ల్లో వరుసగా అవకాశాలు అందుకున్న రియాన్‌పరాగ్ దారుణంగా విఫలం అవడంతో జట్టునుంచి తప్పించారు.

గత రెండుమ్యాచ్‌ల్లోరాజస్థాన్ ఓడినా ఆతడినిమళ్లీ జట్టులోకి తీసుకొచ్చే ప్రయత్నం రాజస్థాన్ టీమ్‌మేనేజ్‌మెంట్‌చేయకపోవచ్చు. ఓపెనర్లుగా జోస్ బట్లర్, యశస్విజైస్వాల్‌లు అదిరిపోయే ఆరంభాలు అందిస్తున్నారు. అయితే రెండు మ్యాచ్‌ల్లో జోస్‌బట్లర్ ఘోరంగా విఫలం అయ్యాడు. దీనితో జట్టు ఛాన్స్‌లు దెబ్బతీసింది. ఫస్ట్‌డౌన్‌లో సంజూశాంసన్ ఆడుతుండగా నాలుగోస్థానంలో దేవదత్‌పడి క్కల్ బరిలోకి వస్తున్నాడు. ఐదో స్థానంలో షిమ్రాన్ హెట్‌మెయిర్, ఆరోస్థానంలో ధృవ్ జురేల్ ఫినిషర్‌పాత్రలో ఉన్నారు.

విధ్వంసకర బ్యాటింగ్‌తో రాజస్థాన్‌కు విజయాలు తెచ్చిన హెట్మెయిర్‌ఖ గత మ్యాచ్‌లో నిరాశపరిచాడు. ఆతడు బ్యాట్ వదిలితే రాజస్థాన్‌కు తిరుగుండదు. స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ ఆడుతుంటే పేసర్లుగా ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, జాసన్ హోల్డర్‌లు బరిలోకి దిగనున్నారు.

సిఎస్కేతో రాజస్థాన్ తుదిజట్టు జోస్ బట్లర్, యశస్విజైస్వాల్, సంజూశాంసన్, దేవదత్‌పడిక్కల్, షిమ్రాన్ హెట్మెయిర్, ధృవ్‌జురేల్, రవి చంద్రన్ అశ్విన్, జాసన్ హోల్డర్, ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు.

# నాలక్ నా మేహా!

## బ్యాటింగ్‌లో నా క్రెడిట్ అంతా ఆమెదే: అక్షర్‌పటేల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్‌కు దక్కిన రెండు వరుసవిజయాలతో మంచి జోరుమీద ఉంది. సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అటు బ్యాట్‌తో పాటు బంతితోను మంచి ఆటను ప్రదర్శించిన అక్షర్‌పటేల్ విజయంలో కీలకపాత్రపోషించాడు. 34 పరుగులుచేసి జట్టు గౌరవప్రదమైన స్కోరుసాధించడంలో అక్షర్‌సపోర్టు ఎంతో ఉంది. ఆ తర్వాత రెండు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. విజయంపై జట్టుపేసర్‌ముఖేష్‌కుమార్‌తో



అక్షర్‌మాట్లాడుతూ ఈక్రెడిట్ అంతా తన భార్య మేహాకు దక్కుతుందన్నాడు. లేడీ లక్ అవును నా విజయాల వెనుక రహస్యం ఆమే. అలాగే ఆటతీరుపై నా కాన్ఫిడెన్స్. గత ఏడాదిగా నా బ్యాటింగ్ సామర్థ్యంపై నాకు విశ్వాసం పెరిగింది. దీన్ని ఇలాగే కొనసాగిస్తాను. నిలకడగా ఫామ్‌ను ముందుకు తీసుకువెళతా. ఇక నా లేడీ లక్.ఓ డైటీషియన్‌కూడా. అంటూ అక్షర్ వివరించాడు. ఇందుకు సంబంధించిన విడియోను ఐపిఎల్ ట్విట్టర్‌లో పంచుకుంది. ఈ ఏడాదిజనవరిలో అక్షర్ మేహా వివాహబంధంతో ఒక్కటి అయిన సంగతి తెలిసిందే. రెండు వికెట్లు పడగానే ఇక బ్యాటింగ్ వంతు వచ్చిందని, డగౌట్‌లో కాఫీ ఆర్డర్‌చేసానని, నా చేతిలో కాఫీ కప్పు ఉండగానే ఇద్దరుక్రికెటర్లు పరుగున వచ్చి భాయ్ నీవంతు వచ్చింది. బ్యాటింగ్‌కువెళ్లు అన్నారు. కాఫీకూడా చల్లారింది. నేను బ్యాటింగ్‌కువెళ్లానని ఆరోజు అనుభవాన్ని అక్షర్ గుర్తుచేసుకున్నాడు. ఇక ఢిల్లీ కేపిటల్స్ తర్వాత మరోసారి హైదరాబాద్‌జట్టుతోనే తలపడుతోంది. ఈమ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఆటతీరు ఎలా ఉంటుందన్నది వేచిచూడాల్సిందే.

# మేరా భాయ్, మేరాజాన్..

## సారా సపోర్టు ఎవరికి గిల్‌కా, అర్జున్‌కా?



**ముంబయి:** టీమిండియా ఆటగాడు గుజరాత్‌టైటాన్స్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్, సచిన్ ముద్దుల తనయ సారా టెండూల్కర్‌లమధ్య మంచి ఫ్రెండ్‌షిప్ ఉన్నమాట నిజమే సోషల్‌మీడియాలో వీరిద్దరికీ మంచి ఫాలోయింగ్ ఉంది. గిల్, సారాలు ప్రేమాయణం సాగిస్తున్నారని ఎప్పటినుంచోప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ ఎప్పుడూ స్పందించకపోయినా వీరిపై సోషల్‌మీడియాలో పోస్టులు తెగ వైరల్ అయ్యాయి. గిల్ మంచిఫామ్‌లో ఉన్నపుడల్లా సారాపేరు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గుజరాత్ ముంబయి మ్యాచ్ తర్వాత వీరిద్దరిపై మళ్లీట్రోలింగ్ మొదలయింది. సారా సోదరుడు అర్జున్ ఈసీజన్‌లోముంబయి తరపున అరంగేట్రంచేసాడు. గిల్ గుజరాత్ టైటాన్స్ తరపున ఓపెనర్‌గా ఉన్నాడు. ఈపోరులో గిల్, అర్జున్ టెండూల్కర్ ప్రత్యర్థులుగా బరిలోకి దిగారు. గుజరాత్ ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో అర్జున్ వేసిన బంతులను గిల్ ఎదుర్కొన్నాడు.ఆ తర్వాత మళ్లీ ఛాన్స్‌రాలేదు. ముంబయి మ్యాచ్‌లో సారా ఎవరికి సపోర్టుచేసిందంటూ నెటిజన్లు ట్విట్టర్‌లోమీమ్స్ వైరల్‌చేస్తున్నారు. సారా సపోర్టు సోదరుడికా లేదా బాయ్‌ఫ్రెండ్‌కా అంటూ కామెంట్లు పెట్టారు. ఎవరికి సపోర్టుచేయాలో తెలియక గందరగోళంలో ఉందంటూ నెటిజన్లు మీమ్స్‌పోస్టుచేస్తున్నారు. ఈమ్యాచ్‌లో గిల్ అర్ధసెంచరీచేయగా సారా సంతోషపడిందంటూ సినిమాల్లోని క్లిప్పింగ్‌లను ఎడిట్‌చేసి సందర్భానికి అనుగుణంగా మార్చి పోస్టులుపెట్టారు. ముంబయి, గుజరాత్ జట్లు రెండూ గెలవాలని సారా కోరుకుంటున్నట్లు మీమ్స్ సృష్టించి వదులుతుండటం విశేషం.

# లక్షల కోట్లతో బంగారం కొంటున్న ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 26:** కరోనా తర్వాత ఆర్థిక వ్యవస్థలో రిస్క్ అవర్షన్ ఏర్పడింది. దీని వల్ల ఆర్థికవ్యవస్థలు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ఇలాంటి అనిశ్చితులను ఎదుర్కోవడంలో బంగారం కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి ఆర్థిక పరిస్థితులను ఎదుర్కోనేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన వద్ద బంగారం నిల్వలను పెంచుకుంది. ఆర్‌బిఐ డేటాను పరిశీలిస్తే మార్చి 2020లో విదేశీ నిల్వల్లో కేవలం బంగారం వాటా 6 శాతంగా ఉంది. అయితే మార్చి 24, 2024న రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలు 7.85 శాతానికి పెరిగాయి. అంటే విలువ ప్రకారం రూ.2.09లక్షల కోట్లు విలువైన బంగారం 2020లోఉండగా, ప్రస్తుతం దాదాపు రూ.3.75లక్షల కోట్ల ఖరీదైన గోల్డ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు కొనసాగుతున్న తరుణంలో చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకునేందుకు చర్యలు చేపడుతున్నాయి. 2022లో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ నిల్వలకు దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైన 1,136 టన్నుల బంగారాన్ని జోడించాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. అనిశ్చితితో కూడిన ఆర్థిక పరిస్థితుల్లో బంగారం అత్యంత సురక్షితమైనది, క్రాస్ బోర్డర్ కరెన్సీ మాదిరిగా పనిచేస్తుంది కాబట్టి సెంట్రల్ బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకున్నాయి. విదేశీ



పెట్టుబడిదారులు తమడబ్బును వెనక్కి తీసుకోవడం, యుఎస్ ఫెడ్ దూకుడుగా రేట్ల పెంపు వంటి కారణాలతో రూపాయి విలువ 2022లో భారీగా పడిపోయింది. డాలర్‌తో మారకపు విలువ 83 మార్కును దాటడం ఆందోళనను కలిగించింది. అలాగే బంగారం నిల్వలు భారీగా పెరగడానికి కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ రష్యా యుద్ధం, అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు వంటి అనేక కారణాలుగా నిలిచాయి. ఈ తరుణంలో బంగారం నిల్వలు పెరిగే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని డీలర్లు అంచనా వేస్తున్నారు. చాలా సెంట్రల్ బ్యాంకులు కేవలం విదేశీ మారక నిల్వల్లో కరెన్సీలనే కాకుండా బంగారాన్ని కలిగిఉండేందుకు మొగ్గు చూపడమే కొనుగోళ్లకు అసలు కారణంగా నిలుస్తోంది.

అనేక కారణాలు

# వాణిజ్యం

# దేశంలో తగ్గిపోతున్న బ్లూ కాలర్ ఉద్యోగులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగాల ఖాళీలు ఈ యేడాది మార్చి నాటికి 57.1 లక్షలకు పెరిగాయని ఓ నివేదిక తెలిపింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఖాళీల సంఖ్య 53.3 లక్షలుగా ఉండేది. గత కొన్నేళ్లలో బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ గణనీయంగా పడిపోయిందని క్వెస్ కార్ప్ అనుబంధ సంస్థ బిలియన్ కెరీర్స్ డేటా వెల్లడించింది. దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగుల సంఖ్య 2021-22లో 33.4 లక్షల నుంచి గత ఆర్థిక సంవత్సరానికి 20.1 లక్షలకు తగ్గిందని డేటా తెలిపింది. ముఖ్యంగా డెలివరీ సేవలు, డ్రైవర్, బిపిఒ, కస్టమర్ కేర్, డేటా ఎంట్రీ వంటి ఉద్యోగాలకు గిరాకీ తగ్గింది. ఫీల్డ్ సేల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, హెచ్‌ఆర్, అడ్మిన్, సెక్యూరిటీ గార్డ్ వంటి విభాగాల్లో ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఈ యేడాది ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో ఈ ఉద్యోగాలు క్షీణించాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలకు అత్యధిక డిమాండ్ ఢిల్లీలో 54 శాతం పెరగ్గా, ఇ-కామర్స్, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్ల ఢిల్లీలో గిరాకీ పుంజుకుందని కూడా గణాంకాలు తెలిపాయి. బెంగళూరు, హైదరాబాద్, పుణె నగరాల్లో గిరాకీ క్షీణించిందని బిలియన్ కెరీర్స్ నివేదిక తెలిపింది. ఇక దేశంలోని మొత్తం బ్లూ కాలర్ ఉద్యోగుల్లో మహిళలు కేవలం 15.74శాతం మాత్రమే ఉన్నారని, 84.26శాతం మంది పురుషులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

# దాయాదికి ఆర్థికవేత్తల సలహా..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తోంది. మోయలేని అప్పుల భారానికి ద్రవ్యోల్బణం తోడై ఖర్చులు అమాంతం పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో తనను తాను కాపాడుకుందుకు పాక్ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫాలో అయిన మార్గాన్నే ఎంచుకోవాలని చూస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు చలామణిలో ఉన్న అత్యధిక విలువ కలిగిన 5వేల రూపాయల నోటును రద్దు చేయాలని పాకిస్థాన్‌కు చెందిన ఆర్థిక వేత్త ఒకరు సూచించారు. ఈ మార్గాన్ని అనుకరించిన భారతదేశంలో అద్భుత ఫలితాలు రావడంతో పాటు పన్ను వసూళ్లు కూడా పెరిగాయని వారు అన్నారు. విదేశీ మారక నిల్వల



క్షీణతను ఎదుర్కొంటున్న పాక్ ద్రవ్యోల్బణంతో పాటు పన్ను రాబడి తగ్గడాన్ని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ నుంచి నిధులు రాకపోతే శ్రీలంక మాదిరిగానే డిఫాల్ట్ అయ్యే ప్రమాదంలో పడనుందని ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. భౌతిక కరెన్సీ చెల్లింపుల వినియోగం వల్ల పన్నులు చెల్లించని అనధికారిక ఆదాయం పాక్ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువైందని ఆర్థిక వేత్త చెప్పారు. ఈ క్రమంలో అధిక విలువ కలిగిన కరెన్సీ నోట్లను చెలామణి నుంచి రద్దు చేయాలని వీటిని ఎక్కువగా కలిగి ఉండేది ధనవంతులేనని వారు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో ఎక్కువగా పన్ను చెల్లించని డబ్బురొటేట్ అవుతోందని ఆర్థికవేత్త అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లావాదేవీలకు పాకిస్థాన్ కరెన్సీ వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించాలని అన్నారు. దీనికి ముందు భారతప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 కరెన్సీనోట్లను రద్దు చేసింది. ఆర్థిక వ్యవస్థలోని నల్లధనాన్ని వెలికి తీయటమే లక్ష్యంగా మోడీప్రభుత్వం ఈ సాహసాన్ని చేసింది. ఆతర్వాత యుపిఐ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో డిజిటల్ చెల్లింపుల యుగం విజయవంతంగా కొనసాగుతోంది.

# కాగ్నిజెంట్ సిఇఒ తొలగింపు


**వాషింగ్టన్, ఏప్రిల్ 26:** బ్రియాన్ హంఫ్రీస్‌ను సిఇఒ పదవి నుంచి తొలగించినట్లు అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీ కాగ్నిజెంట్ ప్రకటించింది. స్టాక్ ఎక్ఛేంజీ ఫైల్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించిన కంపెనీ, హంఫ్రీస్ తొలగింపునకు గల స్పష్టమైన కారణాలు వెల్లడించలేదు. ఈ యేడాది కాగ్నిజెంట్ బోర్డ్ సభ్యులు సంస్థ వేగంగా పురోగమించడం, వ్యాపార కార్యకలాపాల్ని వేగవంతం చేయడం, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించింది. కాబట్టే సిఇఒ పదవీ బాధ్యతల్లో మార్పులు అవసరమని తాము విశ్వసిస్తున్నట్లు ఆ సంస్థ బోర్డ్ చైర్మన్ స్టీఫెన్ జె రోష్లాడర్ తెలిపారు. సిఇఒ పదవి నుంచి తొలగించడంతో జనవరి 12 నుంచి మార్చి 15 వరకు కాగ్నిజెంట్‌లో సలహాదారులుగా పనిచేశారు. హంఫ్రీస్ సిఇఒ పదవి నుంచి తొలగించడంతో ఆయన స్థానాన్ని భారత్‌కు చెందిన టెక్ జాయింట్ ఇన్ఫోసిస్‌కు ప్రెసిడెంట్‌గా పని చేసిన రవికుమార్ భర్తీ చేసిన విషయం విదితమే. హంఫ్రీస్‌ను ఫైర్ చేయడానికి



అనేక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆదాయం పడిపోవడం, వైస్ ప్రెసిడెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు సంస్థను విడిచిపెట్టడం, వార్షిక ప్రాతిపదికన అట్రిషన్ రేటు పెరిగిపోవడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. సిఇఒగా బాధ్యతలు నిర్వహించే సమయంలో హంఫ్రీస్‌కు చెల్లించే పరిహారం భారీగా తగ్గినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. 2021తో పోలిస్తే 2022లో హంఫ్రీస్ పరిహారం 9శాతం తగ్గిందని ప్రకటనలో తెలిపింది.

# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, ఏప్రిల్ 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం భయాలతో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడంతో ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, తర్వాత క్రమంగా కోలుకుని వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 170 పాయింట్లు పెరగ్గా, నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగింది. ఉదయం 60,087 పాయింట్ల వద్ద సెన్సెక్స్ స్వల్ప నష్టాలతో ప్రారంభమై చివరికి 60,300.58 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగి 17,813.60 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్అండ్‌టి, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు క్షీణించాయి. మంగళవారం ముగింపుతో పోలిస్తే బుధవారం డాలరుతో మారకంలో రూపాయి విలువ 15పైసలు పెరిగి 81.76 రూపాయల వద్ద నిలిచింది.




# రతన్ టాటా వద్దకు పైలట్ల పంచాయతీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మానవ వనరుల విభాగం ఏకపక్ష నిర్ణయాలతో తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎయిరిండియా పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది 1500 సంతకాలతో కూడిన పిటిషన్‌ను ఎయిరిండియా మాతృసంస్థ, టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటాకు పంపారు. ఈ యేడాది ఏప్రిల్ 17న పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బందికి చెల్లించేజీతాలు, కాంట్రాక్టులను ఎయిరిండియా సవరించింది. ఈనిర్ణయాన్ని పైలట్ల యూనియన్లు ఇండియన్ కమర్షియల్ పైలెట్ అసోసియేషన్, ఇండియన్ పైలట్స్ గిల్డ్‌లు వ్యతిరేకించాయి. తమని సంప్రదించకుండా హెచ్‌ఆర్ విభాగం కాంట్రాక్ట్ సవరణ, జీతభత్యాలపై నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ కొత్త చెల్లింపుల్ని అంగీకరించబోమని స్పష్టం చేశాయి. రతన్ టాటాకు పంపిన పిటిషన్‌లో ఎయిరిండియా హెచ్‌ఆర్ విభాగం తీరుపై పైలట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో తమకు విలువ లేదని, శ్రమకు తగ్గ గౌరవంలేదని వాపోయారు. ఆ కారణంతోనే విధులు నిర్వహించే సమయంలో శక్తి, సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని పిటిషన్‌లో వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానయాన సంస్థగాతీర్చిదిద్దుతున్న ఎయిరిండియా విజయంలో తాము భాగస్వాములమేనని, ప్రయాణికులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ అందించేలా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విమానయాన రంగం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్ని తాము అర్థం చేసుకున్నామని చెప్పారు. సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంస్థతో కలిసి పని చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.



# రెట్టింపవుతున్న టిసిఎస్ జీతాలు!

**ముంబై, ఏప్రిల్ 26:** అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో టెక్ కంపెనీలు ఎలాంటి సంచలన ప్రకటనలు చేస్తాయోనని ఉద్యోగులు కొంత కాలంగా భయపడుతున్నారు. ఇలాంటి తరుణంలో దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ గుడ్‌న్యూస్ అందించింది. ఇటీవల నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన అతిపెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తాజాగా ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడం, వారి వేతనాలను రెట్టింపు చేయాలని చూస్తోందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 6 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉన్న సంస్థ జీతాల విషయంలో ఉన్న అసమానతలను తగ్గించాలని కంపెనీ యోచిస్తోంది. కరోనా తర్వాత అట్రిషన్ భారీగా పెరిగిన తరుణంలో క్రొత్త నియామకాలకు ఎక్కువ వేతనాలు ఆఫర్ చేయడం కంటే ఉద్యోగులకు మంచి హైక్స్ ఇవ్వడం ఉత్తమంగా భావిస్తోంది. కరోనా వల్ల పెరిగిన ఐటి ఉద్యోగుల డిమాండ్ కారణంగా ఒక కంపెనీలో ఉద్యోగులు మరో కంపెనీలో ఎక్కువ శాతం జీతం ఆఫర్ చేస్తున్నారంటూ కంపెనీలు మారుతూ వచ్చారని టిసిఎస్ ముఖ్య మానవ వనరుల అధికార మిలింద్ లక్కడ్ అన్నారు. అయితే ప్రస్తుతం కంపెనీ అంతర్గతంగా ఉద్యోగుల్లో ఉన్న జీతాల అసమానతను తగ్గించేందుకు పరిహారాన్ని వివిధ కార్యక్రమాల ద్వారా అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని పొందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల అట్రిషన్ రేటు పెరుగుతున్న సమయంలో వారి జీతం రెండింతలు అయ్యేందుకు అవకాశం కల్పిస్తూ, కంపెనీలోని వివిధ ప్రోగ్రాముల్లో ఎక్కువ మందిని ప్రవేశపెడుతోంది. వీటిని క్లియర్ చేసి ఉద్యోగుల సంఖ్య దాదాపు యేడాదికి కేవలం 10శాతంగానే ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీలో 150 దేశాలకు చెందిన ఉద్యోగులు ఉండగా, వారిలో మహిళలసంఖ్య దాదాపు 35.7శాతమని కంపెనీ వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.